GREATER HYDERABAD

సాక్షి
సోమవారం 28-8-2017
24|7 హైదరాబాద్



ఖైరతాబాద్ మహాగణపతి దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. ఆదివారం ఉదయం ఐదు గంటల నుంచే రద్దీ ప్రారంభమైంది. ఈ ఒక్క రోజే లక్ష మందికి పైగా మహా గణపతిని దర్శించుకున్నట్లు అంచనా. సెలవుదినం కావడంతో నగరం నలుమూలల నుంచి జనం తరలివచ్చారు. దీంతో క్యూలైన్ రైల్వేగేటు వరకు వెళ్లింది. మరోపక్క విగ్రహాల నిమజ్జనోత్సవం మూడోరోజైన ఆదివారం మొదలైంది. దీంతో ట్యాంక్‌బండ్ పరిసరాలు జన సందడితో నిండిపోయాయి.

- సాక్షి, సిటీబ్యూరో



ట్యాంక్‌బండ్‌పై యువతుల ఉత్సాహం..

మహోత్సవం

- ఖైరతాబాద్ గణపతి వద్ద పోటెత్తిన జనం
- ఆదివారం లక్షమందికి పైగా దర్శనం
- మొదలైన నిమజ్జనోత్సవం
- కిక్కిరిసిన ట్యాంక్‌బండ్ పరిసరాలు
- భారీగా తరలి వచ్చిన విగ్రహాలు
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

- వివరాలు 6లో ►
- ఫొటోలు సెంటర్‌స్ప్రెడ్‌లో ►

దిగ్బంధం

నగరాన్ని వీడని వాన..

- వరద నీటిలోనే పలు అపార్ట్‌మెంట్లు
- తేరుకోని దీప్తిశ్రీనగర్, మదీనాగూడ
- నివాసితులకు తప్పని కష్టాలు
- ముంపు ప్రాంతాల్లో మేయర్ పర్యటన
- కుత్బుల్లాపూర్‌లోని పలు కాలనీలు మునక



నీటమునిగిన మదీనాగూడలోని యశోద పెరల్ అపార్ట్‌మెంట్

గ్రేటర్‌ను వాన వీడలేదు.. దీప్తిశ్రీనగర్, మదీనాగూడ తేరుకోలేదు.. సెల్లార్లలోకి నీరు చేరి పలు అపార్ట్‌మెంట్ల నివాసితులు బయటకు రాలేని పరిస్థితి. 38 గంటల నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో వీరికి బయటివారితో సంబంధాలు తెగిపోయాయి. ఆదివారం కురిసిన వర్షానికి కష్టాలు మరింత పెరిగాయి. కుత్బుల్లాపూర్‌లోని పలు ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. దత్తాత్రేయనగర్ పూర్తిగా జలమయమైంది. వర్షానికి రోడ్లు కొట్టుకుపోయాయి. ధరణినగర్‌లో రసాయనాల ఘాటు వాసన వస్తూనే ఉంది. ఇక్కడి ప్రజలు ఊపిరి కూడా తీసుకోలేని పరిస్థితి. - సాక్షి, సిటీబ్యూరో - వివరాలు 6లో ►

రైతు దంపతులకు సన్మానం



ఆగంరెడ్డి దంపతులను సన్మానిస్తున్న కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ

శామీర్‌పేట్ : కూరగాయలు పండించే బాబాగూడకు చెందిన ఉత్తమ రైతు ఆగం రెడ్డి దంపతులను కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ సన్మానించారు. ఆదివారం నగరంలోని నారాయణగూడ కేశవమెమోరియల్‌లో బలరాం జయంతి పురస్కరించుకుని రైతు దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. రైతులను ప్రొత్సహిస్తేనే దేశానికి మనుగడ ఉంటుందన్నారు. విద్యుత్ బోర్డు డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఐఆర్‌ఐకే రిటైర్డ్ ఎంప్లాయి శ్రీనివాస్, ఆర్‌ఎస్‌ఎస్ కార్యవహాక్ చంద్రశేఖర్, కిసాన్‌సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు అంజిరెడ్డి, పాల్గొన్నారు.

ఆమెకు 58.. అతడికి 24

గోల్కొండ: ఆమె వయస్సు 58, అతడి వయస్సు 24. ఇద్దరూ ప్రేమించుకున్నారు.. పెళ్లి చేసుకోవాలనుకున్నారు.. అయితే కుటుంబ సభ్యులు ఒప్పుకోకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. ఇన్‌స్పెక్టర్ సయ్యద్ ఫయాజ్ తెలిపిన మేరకు.. యూసఫ్‌గూడలో నివాసముండే అతియా బేగమ్(58) గతంలో గోల్కొండలోని దాన్ కోటలో ఉండేది. ఈమెకు నలుగురు సంతానం. భర్త మూడు నెలల క్రితం చనిపోయాడు. దాన్ కోటలో ఉన్నప్పుడు పక్కింట్లో ఉండే మహ్మద్ ముదస్సిర్ (24) పరిచయమయ్యాడు. ఇద్దరి పరిచయం కాస్త ప్రేమకు దారితీసింది. భర్త చనిపోయిన తరువాత ఆమె యూసుఫ్ గూడలోని కుమారుల వద్ద నివాసముంటోంది.అయితే ముదస్సిర్ ఆమె కోసం యూసఫ్‌గూడకు వెళ్లేవాడు. దీంతో కుటుంబ సభ్యులు ఎస్‌ఆర్ నగర్ పోలీసులను ఆశ్రయించారు. వారు కేసును గోల్కొండ పోలీసులకు అప్పగించారు. శనివారం అతియా బేగమ్, ముద స్సిర్‌లు గోల్కొండ ఇన్‌స్పెక్టర్ ఫయా జ్‌ను కలిసి తాము పెళ్లి చేసుకుంటామని చెప్పారు. ఇన్‌స్పెక్టర్ వారికి కౌన్సిలింగ్ నిర్వహించినా ససేమిరా అనడంతో ఆదివారం సైతం పోలీసులు మతపెద్దల దృష్టికి తీసుకెళ్లారు. ఇద్దత్ రోజులు పూర్తయిన తరువాత పెళ్లి చేసుకోవచ్చని వారు పేర్కొన్నారు. ఎన్ని కౌన్సెలింగ్‌లు నిర్వహించినా తాము పెళ్లి చేసుకునేది మాత్రం ఖాయమని వారు స్పష్టం చేశారు.

స్వర్గధామంలో భారీ శివుడి విగ్రహం

అల్వాల్:

అల్వాల్ మధురానగర్‌లోని స్వర్గధామంలో భారీ శివుడి విగ్రహం ఏర్పాటు చేశారు. 108 అడుగుల ఎత్తైన శివుడి విగ్రహాన్ని మల్కాజిగిరి ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే కనకారెడ్డి, కార్పొరేటర్లు ఆదివారం ప్రారంభించారు. రజ్వత్ సింగ్ గులాటీ స్వర్గధామంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఆకట్టుకునే శివుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పలువురు అభినందించారు.



అల్వాల్ స్వర్గధామంలో 108 అడుగుల శివుడి విగ్రహాన్ని ప్రారంభించిన ఎంపీ మల్లారెడి, ఎమ్మెల్యే కనకారెడ్డి తదితరులు



స్వర్గధామంలో నీటి ఫౌంటెన్

స్నేహితుని మృతి కలిచివేయడంతో..

స్వతహాగా ఇంజినీర్ అయిన రజ్వత్ సింగ్ గులాటీ సొంత డబ్బుతో ఒకటిన్నర ఎకరం విస్తీర్ణంలో స్వర్గధామం ఏర్పాటు చేశారు. తన స్నేహితుడు మనోహర్ థియేటర్ యజమాని మనోహర్ ప్రసాద్ మరణించినప్పుడు అంత్యక్రియలకు జరిగిన చేదు అనుభవాలు తనను కలచివేశాయని, దీంతో స్వర్గధామం ఏర్పాటు చేశానన్నారు. ఇక్కడ అంత్యక్రియలకు కావాల్సిన అన్ని వసతులతోపాటు విద్యుత్, సోలార్ దహన వాటికలు ఏర్పాటు చేశారు. ధనిక, పేద, కుల,మతాల తేడా లేకుండా ఇక్కడ అంత్యక్రియలు చేసుకునే అవకాశం నిర్వాహకులు కల్పించారు. హెలిపాడ్ దుర్ఘటనలో దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డితో పాటు మరణించిన పైలెట్ బాటియా అంత్యక్రియలు కూడా ఇక్కడే జరిగాయి.

ఉద్యోగాలు భర్తీ చేయాలి

చిక్కడపల్లి: వికలాంగుల నూతన చట్టం విధి విధానాల రూపకల్పనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి కేసీఆర్‌తో వికలాంగుల సంఘాలతో సమావేశం నిర్వహించాలని ఎన్‌పీఆర్‌డీ ఇండియా జాతీయ కన్వీనర్ టి.రాజేందర్, డీఎస్‌డీ రాష్ట్ర జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్ డిమాండ్ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాజేందర్, వల్లభనేని ప్రసాద్

ఆదివారం సాయంత్రం చిక్కడపల్లిలోని డీఎస్‌డీ , ఎన్‌పీఆర్‌డీ ఇండియా రాష్ట్ర కార్యాలయంలో వికలాంగుల నూతన చట్టం విధివిధానాలపై డీఎస్‌డీ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా టి.రాజేందర్, వల్లభనేని ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగుల నూతన చట్టం నిబంధనల రూపకల్పనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయడం హర్షనీయమన్నారు. అయితే ముఖ్యమంత్రి దృష్టిలో వికలాంగుల ఫించను తప్ప ఇతర అంశాలు చర్చకు రావడం లేదని అన్నారు. అందువల్లే వికలాంగుల ఉద్యోగాలు భర్తీ కావడం లేదన్నారు. వికలాంగుల కొత్త చట్టం ప్రకారం అన్ని ప్రభుత్వ సంస్థల్లో 4శాతం ఉద్యోగ రిజర్వేషన్లు, 5శాతం విద్య, స్వయం ఉపాది పథకాల్లో రిజర్వేషన్లు కల్పించాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ ఇండియా, డీఎస్‌డీ రాష్ట్ర నాయకులు డి.మురళి, ప్రదీప్‌రెడ్డి, సైదులు, మల్లేష్, ప్రవీణ్ రెడ్డి, రవికాంత్, శ్రీకర్, చంద్రకళ, నితిన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారంలో ఉపాధి కూడా ముఖ్యమే



ప్రసంగిస్తున్న రాంకీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, టెక్నో పెయింట్స్ అధినేత శ్రీనివాస్‌రెడ్డి

మాదాపూర్ : వ్యాపారంలో కేవలం లాభాపేక్ష మాత్రమే కాకుండా ఎంత మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామనేది చాలా కీలకమని రాంకీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత ఆళ్ల అయోధ్య రామిరెడ్డి పేర్కొన్నారు. మాదాపూర్‌లోని ఆవాస హోటల్‌లో టెక్నో పెయింట్స్ 15వ వార్షికోత్సవ సభకు ఆయన ముఖ్య అతిథిగా హజరై ప్రసంగించారు. వ్యాపారంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించినప్పుడే విలువ ఉంటుందన్నారు. పెయింట్స్ రంగంలో సాధారణ ఉద్యోగిగా ప్రవేశించి నేడు సుమారు 1500 మందికి ఉపాధి కల్పిస్తూ 50 కోట్ల రూపాయాల టర్నోవర్ స్థాయికి ఎదిగిన టెక్నో పెయింట్స్ అధినేత శ్రీనివాస్‌రెడ్డిని ఆయన అభినందించారు. రాబోయే రోజుల్లో టె క్నో పెయింట్స్ సేవలను దేశ వ్యాప్తంగా విస్తరించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో భవ్య సిమెంట్స్ అధినేత ఆనందప్రసాద్, మగర్ పట్టా టౌన్ షిప్ డైరెక్టర్ మంగేష్ టూపే, సైబర్ సిటీ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ వేణు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

మెహిదీపట్నం : టెన్త్, ఇంటర్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు మార్కండేయ నగర్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ సభ్యులు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న కాశీనాథ్

ఆదివారం గుడిమల్కాపూర్ మార్కండేయ నగర్‌లోని పద్మశ్రీ భవన్‌లో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ఈ కార్యక్రమం జరిగింది. అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహుమతుల ప్రదానోత్సవానికి రిటైర్డ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ జనరల్ కాశీనాథ్, స్థానిక కార్పొరేటర్ బంగారి ప్రకాష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం సంతోషకరమన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అసోసియేషన్ అధ్యక్షులు బాలస్వామి, ప్రధాన కార్యదర్శి శ్రీధర్, నర్సింహాచారి, జ్ఞానేశ్వర్, వి.లక్ష్మణ్, నామ యాదగిరినేత, బి.కృష్ణ ఎన్ శ్రీను, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సూప్..సలాడ్...స్టార్టర్ల తయారీలో శిక్షణ

- 31 నుంచి వచ్చే నెల ఐదో తేదీ వరకు సాక్షి మైత్రీ మహిళ ఆధ్వర్యంలో తరగతులు
- నేటి నుంచి బుధవారం వరకు రిజిస్ట్రేషన్లు

సాక్షి మైత్రి మహిళ

సాక్షి, సిటీబ్యూరో: వర్షాకాలంలో వేడివేడి పకోడీలు, మిర్చిబజ్జీలు తినడం షరామామూలే. అయితే చక్కని ఆరోగ్యానికి పోషకాలు అందించే సూప్స్, సలాడ్స్, స్టర్టర్స్‌లకు ప్రయత్నించడం సమ్‌థింగ్ స్పెషల్ కదూ. అందుకే సాక్షి మైత్రీ మహిళ ఆధ్వర్యంలో వాటి తయారీపై శిక్షణ తరగతులు జరుగనున్నాయి. టమాటో, రజ్మా సూప్, మిక్స్‌డ్ వెజిటేబుల్ సూప్, థాయ్ నోడిల్ సూప్, స్వీట్‌కార్న్ సూప్, మష్‌రూమ్ సూప్, క్రిమి స్వీట్ పొటాటొ సూప్, స్వీట్ అండ్ సూర్ చికెన్ సూప్, చెప్పడ్ మెక్సికన్ సలాడ్, మిక్స్‌డ్ వెజిటేబుల్ సలాడ్, గ్రీక్ సలాడ్, బ్రోకాయిల్ సలాడ్, స్ప్రవుట్ సలాడ్‌లతో పాటు పన్నీర్ టిక్కా, క్రిమీ మష్‌రూమ్ టిక్కా, కార్న్, స్పినచ్ టూ క్యాప్సికమ్ టిక్కా తయారీలో ఈ నెల 31 నుంచి వచ్చే నెల ఐదో తేదీ వరకు శిక్షణ ఇవ్వనుంది. ఇందులో పాల్గొనాలకునేవారు సోమవారం నుంచి బుధవారం వరకు బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 1లోని సాక్షి కార్యాలయంలో రూ.1,000ల ఫీజు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

వివరాలకు 9505555020 నంబర్‌లో సంప్రదించవచ్చు.

బంగారు తెలంగాణలో మాలలపై వివక్ష

మాల సంక్షేమ సంఘం ఆరోపణ



మాట్లాడుతున్న మాల సంక్షేమ సంఘం నేతలు

బంజారాహిల్స్: బంగారు తెలంగాణలో మాలలపై వివక్ష కొనసాగుతోందని మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కావలి అనంత రాములు, ప్రధాన కార్యదర్శి దండు లక్ష్మణ్ ఆరోపించారు. ఆదివారం ఫిలింనగర్‌లో వారు విలేకరులతో మాట్లాడుతూ... స్వారో గ్రూప్ ఆగడాలను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్టీఐ ద్వారా సేకరించిన సమాచారం మేరకు మాల విద్యార్థులకు, ఉద్యోగులకు స్వారో అనే సంస్థ ద్వారా తీరని అన్యాయం జరుగుతోందని తేలిందన్నారు. 80 శాతం ఉపాధి, ఆర్థిక లబ్ధి పొందిన వారు మాదిగలే ఉన్నారని. ఇందుకు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి కారణమన్నారు. అన్ని ప్రభుత్వ సంస్థల్లో స్వారో గ్రూప్ ప్రైవేట్ సంస్థ ద్వారా కాంట్రాక్ట్ ఉద్యోగులుగా మాదిగలనే నియమిస్తున్నారన్నారు. రాజకీయ, ఆర్థిక, ఉద్యోగపరంగా మాదిగలు పూర్తి ఆధిపత్యాన్ని చెలాయిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వం స్పందించి స్వారో గ్రూప్‌ను రద్దు చేసి మాలలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం ప్రతినిధులు డి.మన్యం, డి. నర్సింహ్మా, మునేందర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక



మాట్లాడుతున్న సిద్ధారామ శర్మ

గన్‌ఫౌండ్రీ: బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్‌లో ఆదివారం తెలంగాణ బ్రాహ్మణ సేవా సంస్థ 11వ వివాహ పరిచయ వేదిక ఉత్సాహంగా సాగింది. ముఖ్యఅతిథిగా బ్రహ్మశ్రీ వితల సిద్ధారామ శర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ బ్రాహ్మణ సేవా సంస్థ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. వివాహ పరిచయ వేదికలు పెళ్లి చేసుకోగోరు యువతీ యువకులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. తెలంగాణ బ్రాహ్మణ సేవా సంస్థ గౌరవ అధ్యక్షుడు కె.సురేష్ చంద్రరావు మాట్లాడుతూ... నిరుపేద బ్రాహ్మణ విద్యార్థులకు తమ సంస్థ ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్స్ అందిస్తున్నామన్నారు. అనంతరం బ్రాహ్మణ సేవా సంస్థ పుస్తకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎం.వెంకటేశ్వర శర్మ, తెలంగాణ బ్రాహ్మణ సేవా సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు పి.జగన్నాథ్‌రావు, ప్రధాన కార్యదర్శి కె.రాజన్న, సంయుక్త కార్యదర్శి రమణి అనిల్‌కుమార్, కోశాధికారి జి.రాంచందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

2, 3 తేదీల్లో 'ప్రజా ఉద్యమాల అణచివేత'పై అఖిల భారత సదస్సు

గన్‌ఫౌండ్రీ: ప్రజా ఉద్యమాలపై ప్రభుత్వ అణచివేతకు వ్యతిరేకంగా ప్రజాస్వామిక హక్కుల సమన్వయ సంస్థ, పౌరహక్కుల సంఘం సంయుక్తాధ్వర్యంలో సెప్టెంబర్ 2,3 తేదీల్లో సుందయ్య విజ్ఞాన కేంద్రంలో అఖిల భారత సదస్సు నిర్వహిస్తున్నట్లు పౌరహక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ జి.లక్ష్మణ్ తెలిపారు. ఆదివారం హైదర్‌గూడ ఎన్‌ఎస్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌరహక్కులను కాలరాస్తున్న తీరును ప్రజలకు తెలియజేయడమే తమ సదస్సు ముఖ్య ఉద్దేశమన్నారు. సదస్సులో మొదటి రోజు ఆదివాసీ మహిళలపై రాజ్యహింస, ప్రజా ఉద్యమాల అణచివేత వంటి అంశాలు, రెండవ రోజు పత్రిక స్వేచ్ఛ– రాజ్య నిర్బంధం, పౌర ప్రజాస్వామిక హక్కుల ఉద్యమాలు– కార్యాచరణ వంటి అంశాలపై వక్తలు ప్రసంగిస్తారన్నారు. సదస్సుకు ప్రొ. హరగోపాల్, మాలినీ సుబ్రహ్మణ్యం, సోనీసోరీ, గౌతమ్ నవలాఖ, బేలా బాటియా తదితరులు హాజరవుతారన్నారు. విలేకరుల సమావేశంలో ప్రజాస్వామిక హక్కుల సమన్వయ సంస్థ ఏపీ కన్వీనర్ క్రాంతి చైతన్య, పౌరహక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.నారాయణరావు, ఉపాధ్యక్షుడు వి.రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం కోసం పోరు

బీవీ రాఘవులు పిలుపు



మాట్లాడుతున్న బీవీ రాఘవులు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: సామాజిక న్యాయం కోసం పెద్ద ఎత్తున పోరాటం చేయాలని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు, దళిత్ సోషల్ ముక్తి మంచ్ జాతీయ నాయకుడు బీవీ రాఘవులు పిలుపునిచ్చారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో దళిత్ సోషల్ ముక్తి మంచ్ (డీఎస్ఎంఎం) ఆధ్వర్యంలో 'రాజ్యాంగం–సామాజిక న్యాయం–సవాళ్లు' అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ.. నీతి అయోగ్ సంస్థ ఏప్రిల్‌లో కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన యాక్షన్ ప్లాన్‌లో 3 రకాల ప్రణాళికలున్నాయని, అందులో మూడేళ్లకు చెందిన ప్రణాళికను చూస్తే గుండె గుభేల్ మంటోందన్నారు. దేశంలో అసమానతలు రూపమాపటానికి రిజర్వేషన్లు ఎంతో అవసరమని, ఐతే రిజర్వేషన్లు తీసివేసేందుకు కూడా కుట్రలు చేస్తున్నారని, ఇక సమాజిక న్యాయం ఎక్కడ జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కాకి మాధవరావు మాట్లాడుతూ.. దేశంలో ఉన్న అసమానతలు తగ్గించాలని రాజ్యాంగంలో రాసుకున్నామని, అది రాతలకే పరిమితమైందని ఆవేదన వ్యక్తం చేశారు. డీఎస్ఎంఎం జాతీయ కన్వీనర్, కేరళ మాజీ స్పీకర్ రాధాకృష్ణన్ మాట్లాడుతూ.. దేశంలో సమాజిక న్యాయం ఎక్కడా అమలు కావడం లేదన్నారు. బీజేపీ ప్రభుత్వం దళిత, మైనార్టీలపై దాడులు చేయిస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో డీఎస్ఎంఎం జాతీయ నాయకురాలు, మాజీ ఎంపీ సుభాషిణి, జాతీయ నాయకులు వి.శ్రీనివాసరావు, కేరళ ఎంపీ సోమ ప్రసాద్, మాజీ ఎంపీలు రామచంద్రడోమ్, అశీమ్ బాలా, పచ్చిమ బెంగాల్ మాజీ మంత్రి దేబేష్ దాసు, డీఎస్ఎంఎం హర్యానా రాష్ట్ర అధ్యక్షుడు రాంకుమార్, ఢిల్లీ అధ్యక్షుడు ప్రసాద్, కర్ణాటక అధ్యక్షుడు గోపాల కృష్ణ, కేవీపీఎస్ అధ్యక్షుడు కె.భాస్కర్, ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు, ఉపాధ్యక్షుడు నాగయ్య పాల్గొన్నారు.

తెలంగాణ వచ్చినా లాభం లేదాయె: తమ్మినేని



సభలో మాట్లాడుతున్న తమ్మినేని వీరభద్రం

చంచల్‌గూడ: ఎన్నో త్యాగాలకోర్చి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో బడుగుబలహీన వర్గాలకు ఒరిగిందేమీ లేదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి, టీ మాస్ ఫోరమ్ స్టీరింగ్ కమిటీ మెంబర్ తమ్మినేని వీరభద్రం అన్నారు. ఆదివారం కుర్మగూడ డివిజన్‌లోని పారమౌంట్ ఫంక్షన్ హాల్లో టీ మాస్ సౌత్‌జోన్ ఆవిర్భావ సభ జరిగింది. ఆయనతో పాటు పలువురు మేధావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో నాలుగు శాతం ఉన్న అగ్రవర్ణాలు.. 90 శాతం ఉన్న బడుగు బలహీన వర్గాలపై అధికారం చెలాయిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో అన్నీ పార్టీలు బడుగుబలహీన వర్గాల వారికి ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత సమస్యలు మరింత పెరిగాయన్నారు. విమలక్క మాట్లాడుతూ.. బడుగులను కేసీఆర్ ఓటు బ్యాంక్‌గానే పరిగణిస్తున్నాడని, తెలంగాణలో దొరలు రాజ్యమేలుతున్నారని మండిపడ్డారు.కార్యక్రమంలో ప్రొ.కంచ ఐలయ్య, వివిధ పార్టీ నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

'రూపన్‌వాలా నివేదికను తిరస్కరించాలి'



సమావేశంలో మాట్లాడుతున్న కాకి మాధవరావు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం:

సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి రోహిత్ వేముల ఆత్మహత్య విషయంలో రూపన్ వాలా కమిషన్ ఇచ్చిన నివేదికను తిరస్కరించాలని ఐఏఎస్ రిటైర్డ్ అధికారి, టీ మాస్ ఫోరం ప్రతినిధి కాకి మాధవరావు డిమాండ్ చేశారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రూపన్‌వాలా ఎలాంటి నైతిక విలువలు లేకుండా, చట్టానికి విరుద్ధంగా ఏకపక్షంగా నివేదికను రూపొందించారని విమర్శించారు. రోహిత్ వేముల తల్లికి కనీసం నోటీస్ ఇవ్వకుండా, ఎలాంటి విచారణ చేపట్టకుండా వ్యక్తిగత కారణాలతోనే చనిపోయాడని నివేదిక ఇవ్వటం బాధాకరమన్నారు. ఈ నివేదక సరైంది కాదని పార్లమెంట్‌కు తెలియజేయాలన్నారు. అరుణోదయ విమలక్క మాట్లాడుతూ.. రోహిత్ వేముల ఎందుకు చనిపోయాడో ప్రపంచ వ్యాప్తంగా తెలుసని, అసలు విషయాన్ని పక్కన పెట్టి ఏకపక్షంగా నివేదిక ఇచ్చారని విమర్శించారు. కార్యక్రమంలో టీ మాస్ ఫోరం నాయకుడు జాన్ వెస్లీ, ప్రతినిధులు ప్రొఫెసర్ విశ్వేశ్వర్ రావు, జి.రాములు, మన్నారం నాగరాజు, ఎంవీ రమణ, ఆర్.శ్రీరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బసవతారకంలో 'లైవ్ మైక్రోసర్జికల్' వర్క్‌షాప్



బంజారాహిల్స్:

దేశంలోనే ప్రముఖ క్యాన్సర్ చికిత్సా కేంద్రం బంజారాహిల్స్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్‌ఆస్పత్రిలో ఆదివారం ప్రత్యేక లైవ్ మైక్రోసర్జికల్ వర్క్‌షాప్ నిర్వహించారు. రొమ్ము క్యాన్సర్, నోటి, గొంతు క్యాన్సర్ వ్యాధుల కారణంగా కోల్పోయిన అవయవాల స్థానంలో మైక్రో, ప్లాస్టిక్, కాస్మొటిక్ సర్జరీల వంటి పద్ధతులను ఉపయోగించి వాటిని పునర్నిర్మాణం చేయడంపై ఇందులో ప్రధానంగా చర్చించారు. అలాగే అవయవ పునర్నిర్మాణ ఆపరేషన్లను బసవతారకం ఆస్పత్రి మెడికల్ డాక్టర్ టీఎస్ రావు నేతృత్వంలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి న ప్రముఖ సర్జన్లు డాక్టర్ బి.ముకుందరెడ్డి, ఎన్. రాంబాబు, రాజేష్ ఎల్లినేడితో పాటు ఆస్పత్రి సర్జన్లు నిర్వహించి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సీఈఓ డాక్టర్ ఆర్‌వీ ప్రభాకర్ రావు మాట్లాడుతూ.. క్యాన్సర్ చికిత్సలో భాగంగా వ్యాధిగ్రస్తమైన అవయవాన్ని తొలగించాల్సి వస్తే మైక్రో, ప్లాస్టిక్, కాస్మొటిక్ సర్జరీలుగా పిలవబడే ఈ సర్జికల్ విధానాల ద్వారా తొలగింపబడిన ఆయా అవయవాలను కొంత మేర, పూర్తిగా పునర్నిర్మాణం చేయడం వల్ల రోగులకు సాధారణ జీవనానికి వీలవుతుందన్నారు.



VEHICLE FOR SALE

■ **4 TATA ACE, 2 Dost and 3 407** Available for Sale. For Details Contact. Gujjari Gardens, Quthbullapur. 9334116963. [H-693628]



■ లెక్చరర్స్‌కు శిక్షణ: నీట్, జెఇఇ – మెయిన్స్ లెక్చరర్స్‌కు & ఐఐటి ఫౌండేషన్ టీచర్స్ & ప్రిన్స్‌పాల్స్‌కు శిక్షణ ఇవ్వబడును. బలరాం: 9885526890, facultypoint@gmail.com [H-691460]

■ **Medical courses for SSC or INTER** Pass/Fail join job guaranteed and recongnized by telangana governament: DMLT, Nursing, Optometry, Physiotheraphy, Operation theatre, Rediography Tech and SSC/ INTER One sitting, Degree (BA, B.Com General/Computers, BBA, B.Sc), VGR College. Ph: 9000191555, 64628555, 8712312337 [H-785089]

DISTANCE EDUCATION

■ **Inter/ Degree One Sitting Direct** 10th, B.A, B.Com, M.A, M.Com, B.Tech, M.Tech, MBA, MCA, B.Sc, M.Sc, BBA. Contact:9177282460, 9553374370. [H-693839]

SPOKEN ENGLISH

■ **30 Days Free Spoken English** Course by Faculty Factory Balaram Consultancy Services facultypoint@gmail.com. 9885526890. [HA-2333]

TUITIONS

■ **Maths 99 Academy Home** Tuitions 1-X/ Inter/ IIT/ Eamcet/ B.Tech/ Degree/ Diploma/ GRE/ GMAT/ Arithmetic: 8297797077 [H-693623]



■ అభివృద్ధి చెందుతున్న చోట పెట్టుబడి పెట్టండి అధిక రాబడి పొందండి. HYD- వరంగల్ హైవేలో ఆలేరు వద్ద ప్రగతి రిసార్ట్స్ వారి DTCP వెంచరులో ప్లాట్లు కలవు. Ph: 93917 72345 [G-617319]

BUILDING CONSTRUCTION

■ **HMDA/ GHMC/ DTCP... Building Plans** & Designs, Layout Permis sions, online Submissions/ Approvals, LRS Shortfalls. 9030745554. [H-693240]

FARM HOUSE FOR SALE

■ **Unique Concept 1/2 Acre Farm House.** 1000 Sft. Villa. 50 Farms on 32 Acre Club House Swimpool. 15000 Trees Planted 30 Mints from APPA Junction. Ph:9866669768. [H-693495]

FLAT FOR SALE

■ **"Smart city" ready to occupy** Opp: open house, chintalkunta, L.B.Nagar, 2&3 BHK DLX Flats for sale available "C" Block 503 5th floor 1330 sft, W/F, "D" Block 401, 4th floor 1600 sft, W/F, "D" Block 306, 3rd floor 1905 sft, E/F with all amenities. contact: 9912313030, 9100062766 [HA-5834]

HOUSE FOR SALE

■ హైదరాబాద్‌లో 12 లక్షలకే డూప్లెక్స్ ఇల్లు. సకల సౌకర్యాలు గల హౌసింగ్ సొసైటీలో ఇండ్లు, ప్లాట్లు కలవు. & 100 Ft. Govt. రోడ్డుకు కమర్షియల్ ప్లాట్లు కలవు. ప్లాట్లపై 50 వేలు డిస్కౌంట్ కొద్ది రో॥ మా॥. 8247779826. [H-693979]

■ గండిమైసమ్మ దగ్గర గాగిల్లాపూర్‌లో గేటెడ్ కమ్యూనిటీ నందు ఇండ్లను ఆనుకొని అన్ని డెవలప్‌మెంట్స్‌తో 150 చ॥గ॥ల ప్లాట్స్ & 2 BHK INDP. 70% బ్యాంక్ లోన్స్. ఫోన్: 9494100200. [HA-1804]

■ **Indp. 2 BHK 19,90,000/- Nr. Hayath nagar** Gated Comm. with all Developments Loans. HMDA LRS R.Laxma Reddy. 9290009902, 9441091936, 8019622225. [H-691027]

PLOT FOR SALE

■ అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న యాదగిరి గుట్టలో సకల సౌకర్యాలుగల హైవే ఫేసింగ్ లేఅవుట్స్ లో ప్లాట్లు EMI అవకాశం (మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను. జీతం+ కమీషన్). 9949230370. [H-693978]

■ మౌలాలి, ఇండస్ట్రియల్ ప్లాట్ 1023 Sq.Yds నార్త్/ వెస్ట్ కార్నర్ ప్లాట్ అమ్మకానికి కలదు. సంప్ర: 9849619544. [H-693685]

■ రాజేంద్రనగర్‌కు శంషాబాద్‌కు దగ్గరలో రంగారెడ్డి జిల్లానందు లోకల్ బస్సుల 100 గ॥ 1,50,000/– మాత్రమే EMI, ఫ్రీ రిజి॥ & సైట్ విజిట్ ఫ్రీ, @ Maathru Bhoomi Housing Pvt Ltd, # 73/A, 2nd ఫ్లోర్, మాస్టార్‌బ్లిస్ అపార్ట్‌మెంట్, శివబాగ్ కాలనీ, అమీర్‌పేట్. Ph: 9849973149, 23739969. [HA-6892]

■ **Adibatla HMDA** అప్రూవ్డ్ **All** డెవలప్డ్ ప్లాట్లు Near TCS, CTS, TATA ఏరోస్పేస్, BDL, Exit no-12, వండర్‌లా. 9618882020. [HA-1550]

■ షాద్‌నగర్ టౌన్‌లో 100 గ॥ 1,50,000/– EMI (నెలకు 5 వేలు మాత్రమే) ఫ్రీ రిజి॥, సైట్ విజిట్ ఫ్రీ, సంప్ర: Maathru Bhoomi Housing Pvt Ltd, # 73/A, 2nd ఫ్లోర్, మాస్టార్ బ్లిస్ అపార్ట్‌మెంట్, శివబాగ్ కాలనీ, అమీర్‌పేట్, Ph: 8185936389, 040-40246023. [HA-6893]

■ గండి మైసమ్మ 'X' రోడ్ వద్ద, **ORR** లోపల న్యూ HMDA అప్రూవ్డ్ వెంచర్‌లో ఇంటి స్థలాలు with LP No: 0046/HMDA/ 2017. చ॥గ॥ రూ. 13,700/– లకే. బ్యాంక్ లోన్స్ & స్పాట్ రిజి॥. 9951381533. [H-691358]

■ 150 గ॥ 15 వేలకే, రిజి॥ & మిగత 6500x16 నె॥ వాయిదాలు, Nr. ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్, Nr. సువర్ణ భూమి. 9505289998 [HA-5831]

■ ఇల్లు కట్టు కోవడానికి 100 గం॥ 95 వేలకే బుకింగ్ 9 వేలకే & 9000x10 నె॥ Nr. ఎయిర్ పోర్ట్ @ షాద్‌నగర్, నీయర్ సువర్ణ భూమి. ఫోన్: 9553877779 [HA-5832]

■ 99,000/–లకే 100 చ॥గ॥ల ఇంటి స్థలం శంషాబాద్‌కు అతి దగ్గరలో రంగారెడ్డి జిల్లా నందు డైరెక్ట్ కంపెనీ ఆఫర్. స్పాట్ రిజి॥ ఫ్రీ. సైట్ విజిట్. సంప్ర: 9949695027. [HA-6894]

■ నూతన రాజధాని అమరావతిలో తక్షణం ఇండ్లు నిర్మించుకొనుటకు తక్కువ ధరలో తాడికొండ గ్రామంలో CRDA Approved Plots కలవు. LP No. 09/GNT/2016. ఫోన్: 9652525050 [H-693841]

■ ఇల్లు కట్టుకోవడానికి 150 గ॥ 1.49 వేలకే. షాద్‌నగర్, సంగారెడ్డి, వికారాబాద్ 7వేలకే బుకింగ్ & మిగితా 7000x20 నెలల వాయిదాలు. 9553877779 [HA-5833]

■ నమ్మండి అందరిలా మేం కాదు 100 బెడ్స్ హాస్పిటల్ రిస్సార్ట్ 5 టెంపుల్స్ 40 to 120 రోడ్స్ కరెంట్ వాటర్‌తో రెడిగా ఉన్న మా టౌన్‌షిప్‌లో గ॥ 2600 మా॥. 9121793882/ 9951397563 [H-693982]

■ విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/–, 8200/– మీ సొంతం. ✆ 99897 89749 [B-430]

■ **N/E Corner Plot 1783 Sq.Yds.** with 3 Sided 40 Ft. Road for Sale at Gandi Maisamma Before ORR Suites for Apts. Cont. 9866568999. [H-691465]

■ **Rs. 120000/- per 100 Sq.Yds just** 12Km & Rs 7000/- per Sqyds Commercial Plot 4 Km from Shamshabad. Clear Title & Spot Registration. Cont: 9177288300. [H-691606]

TO-LET

■ **Tarnaka Street No:2, Vijaya** Residency 2nd Floor, 3 BHK Flat No: 202, 24 hrs. Water, Lift, Car Parking 100% Vastu. Contact: 9490134478. [H-693440]

■ **For Infosys/ Genpact Employees** at Pocharam 3 BHK Villas in 6 Acre Gated Community with Club House, Swimpool Generator Backup Must See. 9701087656. [H-693496]

■ **3 BHK, Flat No-3B, Srinidhi** Apartments, Road No.2, Street No.6, West Maredpally, Secunderabad-26, Cont: 9440334415. for Rent [H-691414]



FOR SALE

■ దిల్‌సుఖ్‌నగర్ మెయిన్ రోడ్‌లో మంచి రన్నింగ్‌లో ఉన్న బార్ & రెస్టారెంట్ A/C, నాన్ A/C లాడ్జి విత్ బ్యాన్‌క్వెట్ హాల్స్ సెంట్రల్ A/C లీజ్డ్ బిల్డింగ్ శివాని కాంప్లెక్స్. 9390032555, 9949922259. [HA-1927]

■ మయూర్ ఎలక్ట్రానిక్స్. **LED, LCD,** TV'S, Smart Phones, Laptops, AC, Fridge Brand New అమ్మబడును, కొనబడును. Ph: 9618879342, 8297979123. [H-691315]

■ శ్రీ సాయి ఎలక్ట్రానిక్స్ **LED T.V** లు మొబైల్ ఫోన్లు A/C, ఫ్రిజ్‌లు, i ఫోన్లు బ్రాండ్‌న్యూ కొనబడును. సంప్రదించండి. 9705490653, 7702779307. [HA-369]

ASTROLOGY



■ ఓం శక్తి జ్యోతిష్యం - సమ్మక్క పూజారి - ప్రేమ, పెళ్ళి, సంతానం, విద్య, ఉద్యోగం, వ్యాపారం, కుటుంబం, కోర్టు సమస్యలు, చెడు ప్రయోగాలు పరిష్కారం. ముఖం, చేయిచూసి జ్యోతిష్యం చెప్పును. టెంపుల్ బస్టాప్. KPHB. 9848163144. [HA-2125]

■ బాబా బషీర్ ఖాన్ వ్యాపారంలో నష్టం, ప్రేమ, వివాహం, విద్య, విదేశీయానం, సంతానం, ఆర్థిక సమస్యలు మొ॥ సమస్యలకై వెంటనే సంప్ర: 9989689194. [H-693865]

BUSINESS SERVICE



BUSINESS OFFER

GST సువిధ కేంద్రాలు

భారత ప్రభుత్వంచే నిర్వహించబడుచున్న GST సువిధ కేంద్రాలను ఏరియా, మండలాల వారిగా ఏర్పాటు చేయుటకు బిజినెస్ ప్రొవైడర్లు కావలెను. పూర్తి వివరాలకు సంప్రదించండి.

Ph:98666 66964

■ బ్యాంకులు/ సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ఫోన్: 9550961658. [H-693239]

■ బిజినెస్‌లో ఇన్‌వెస్ట్‌మెంట్ పెట్టాలని అనుకున్నవాళ్ళకు మంచి అవకాశం, ఖచ్చితమైన ఆదాయం, సురక్షితం సంప్రదించండి. 7799600099. [H-691073]

■ మీ బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి, విడిపించి కొనబడును. మరియు మీ బంగారం కొనబడు ను. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595429]

■ మీ ఇంట్లో ఉండి క్యాండిల్స్ తయారు చేస్తూ రోజుకి అధిక ఆదాయం పొందండి. మీరు తయారు చేసిన క్యాండిల్స్ మేమే తీసుకుంటాము. శిక్షణ ఫీజు : 500/–. 8179977186 [H-693344]

■ సువర్ణావకాశం తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధర చెల్లించబడును. సంప్రదించండి: DSNR: 9550075465. [H-691417]

■ (Govt. Regd) నెలకు అధిక సంపాదన. అగర్‌బత్తి పరిశ్రమను నెలకొల్పండి. ముడిసరుకు మేమే ఇస్తాం, తయారైనది మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. ఆర్థికంగా ఉన్నవారు Factory No. 7680885134 [H-693874]

■ ఆయిల్‌టిన్ కేప్స్ తయారు చేయు మిషన్లు అమ్మకం. అధిక ఆదాయం పొందండి. ముడి సరుకు ఇచ్చి తయారైనవి కొంటాం. అగ్రిమెంట్ కలదు. సంప్ర॥ RJ ఎం॥ ప్రై॥ 95818 75105 [R-213]

■ బ్యాంకులు/ సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ఫోన్: 9885888335. [H-693242]

■ మీ ఇంట్లో ఉండి క్యాండిల్స్ తయారు చేస్తూ రోజుకి అధిక ఆదాయం పొందండి. మీరు తయారు చేసిన క్యాండిల్స్ మేమే తీసుకుంటాం శిక్షణ ఫీజు 500/–. ఫోన్: 9618775639. [H-693986]

■ **Invest in our Business and** Earn upto 15% Benefit per Month (Running 2nd year). Contact: 9705671867. [H-693680]

■ **Self Employment Training for** UnEmployees & House Wives can Earn 10K to 20K per Month Balram Consultancy Services. 8977799840. [HA-2335]

■ **Unique life time Opportunity** "Save ur Health Increase ur Lifes Pam" with wonder full Health Care product. Ph: 7993868172, 7993605976 [HA-48441]

INSURANCE

■ 1 కోటి రూ.లు మెచ్యూరిటీ తీసుకోవడం లేదా 65,000/– ప్రతి నెల వడ్డీ & 1 కోటి రూ.1 లైఫ్ లాంగ్ ఇన్సూరెన్స కొరకు ప్రతి నెల 4,500/– LIC పెన్షన్ ప్లానింగ్ పాలసీకి కట్టాలి & మనీ బ్యాక్ పాలసీలు కలవు. సాప్రమాట్: 9246351657. [HA-16424]

HEALTH CARE



■ మీ ఇంట్లో మందు త్రాగుటకు బానిసై ఉన్నారా? త్రాగుట మానండి, త్రాగే వారికి తెలియకుండా మాన్పించండి. హోమియో మందు (ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు) సంప్ర: 8099380993. [HA-5830]

MEDICAL

■ **Wanted Exp. B.Pharmacy, D. Pharmacy,** Pharmacist & Pharma Assistants (M/F) for, fast Growing Retail Pharmacy Chain & Wanted Delivery boy Vacancy at KPHB & Hitech City. Ph: 8142003928. [H-616927]

HOME NEEDS



PEST CONTROL

■ **Mana Pest Control** చెదలు/ ప్లైవుడ్ డోర్స్/ కబోర్డ్స్/ ఫర్నిచర్ నుండి పౌడర్ రాలుట/ లిజర్డ్స్/ బొద్దింకలు/ కిచెన్ స్ప్రేజెల్ నివారణకు. రూ.499/–. ఫోన్: 9100349467, 8790696435. [HA-7861]

PERSONAL CARE



OLD AGE HOME

■ కల్వరి హోంకేర్ & ఓల్డేజ్‌హోం వృద్ధులకు, పేషెంట్లకు సేవ చేయడానికి వంట చేయడానికి, పిల్లల్ని చూసుకోవడానికి పనివారిని పంపగలం. 7093153555, 7032769777. [H-693622]

TOURS & TRAVELS



■ 11/9/17న కావేరి పుష్కరాలు భోజన వసతితో 6 రో॥, 9 యా॥, రూ. 7,500/–, కావేరీ పుష్కరాలతో దక్షిణ దేశ యాత్ర 11 రో॥, 25 యా॥, రూ. 12,500/–. సంప్ర: భాస్కర్‌రావు, 9848486847, 9989649141 [H-693432]



■ రియల్ ఎస్టేట్ కంపెనీలో అనుభవం ఉన్న లేడీ టెలీకాలర్స్. మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, M/F కావలెను. Q: ఇంటర్ – డిగ్రీ, Sal: 8-20K, Cont: 9550621003, 9848882734. [H-693871]

■ మల్కాజ్‌గిరి ఆనంద్‌బాగ్‌లో గల JP Fasshions నందు Marketingగా పని చేయుటకు 16 మంది యువకులు కావలెను. జీతం: 7000 + 3000 +Insetives ద్విచక్ర వాహనం తప్పని సరిగా కలిగి యుండవలెను. అః10th–డిగ్రీ. Ph: 86398 44648. [G-597459]

■ ప్రముఖ కార్పొరేట్ సంస్థ **KMR** రియల్టర్స్ కంపెనీకి మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ టీమ్ లీడర్స్ కావలెను & MM, CMM, BDO కావలెను. ఫిక్స్‌డ్ జీతం+ కమీషన్. ఫోన్: 9963384139. [H-691654]

■ టైలరింగ్ 3 నెలలల్లో నేర్పించబడును. బాగా నేర్చుకున్న వారికి మా దగ్గరనే వర్క్ ఇవ్వబడును. (M/F టైలర్స్ కావలెను) J.N.T.U. ప్రగతి నగర్. కూకట్‌పల్లి. సంప్ర: 7995322963. [H-691702]

■ గ్రేటర్ హైద్రాబాద్‌లో ఉద్యోగ మేళా యువకులకు అద్భుత అవకాశం డైరెక్ట్ జాబ్ 10,000 to 12,000/- + Inc నో టార్గెట్ Q: 8th to Degree, Age: 18 to 27 Yrs. Ph: 9000295585, 7097759815 [HA-1007]

■ సూపర్‌వైజర్ కావలెను. హాస్పిటల్ ఫీల్డ్‌లో పనిచేసి 3 సం॥ Exp కలిగి ఉండాలి. పనిచేయు స్థలం సూరారం జీతం: 15,000/– సెక్యూరిటీ గార్డ్స్ జీతం: 11,000/– ఫోన్: 7799709746, 7799766169 [H-693439]

■ అర్జెంటుగా ప్రముఖ బ్యాంక్ ఏజెన్సీలకై M/F స్టాఫ్ కావలెను. జీతం 10 to 20 q: 10 to PG All ఏరియాస్ F/P టైం. ఫోన్: 9866515853, 9515675540 [HA-53]

■ అనుభవంగల సెక్యూరిటీ గార్డ్స్ మనికొండ, ఫిలిమ్‌నగర్, షేక్‌పేట్, జూబ్లిహిల్స్, ఏరియా లో కావలెను. చదువు SSC, జీతం: 11,000/–. ఫోన్:69996992, 7675980623, 7675980636 [HA-6101]

■ ప్రముఖ బ్యాంక్ DSAలో జాబ్ చేయుటకు Female Telecallers కావలెను. Q: ఇంటర్ & Above సాలరీ+ఇన్సెంటివ్స్. మల్లాపూర్, చిక్కడపల్లి (టుడే ఇంటర్వ్యూ) డైరెక్ట్ జాబ్ 9640656337, 8897460502 [H-691076]

■ దిల్‌సుఖ్‌నగర్‌లోని ప్రముఖ ఆఫీస్‌లో పని చేయడానికి అనుభవంగల లేడీ టెలీకాలర్స్ కావలెను. అకామిడేషన్ కూడా కల్పించబడును. ఫోన్:9063230058, 9063230059. [H-691562]

WANTED

■ అర్జంటుగా ప్రముఖ లిమిటెడ్ కం॥లకై డెలివరీ(బైకర్స్), కా॥సెం॥, HR, Admin, Acnts, కం॥ ఆపరేటర్. D/N. కా॥. Q: 10th-PG, B.Tech, MBA. జీ:Up to 20K. Ph:9666458157 [H-693873]

■ ఏబాధరబంది లేని ఆడ పనిమనిషి లేదా భార్య భర్తలు హాస్టల్‌లో ఉండి వంట చేయుటకు కావలెను. జీతం: 10,000/-, భోజనం+ వసతి కలదు. 9701872405, 8919737607 [H-691655]

■ బోడుప్పల్‌లలో ఆఫీస్‌లో పనిచేయటానికి ఆఫీస్ బాయ్స్ కావలెను. & హయత్‌నగర్, ఆటోనగర్‌లలో ప్రముఖ హాస్పిటల్‌లో పనిచేయటానికి సె॥గార్డ్స్ కావలెను. సం॥ప్ర॥ 9700833449, 9010000536 [H-693837]

■ నాగోల్ ఆఫీస్‌లో పనిచేయుటకు స్టాఫ్ అర్జెంటుగా కావలెను. ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్, రిసెప్షనిస్ట్, టెలికాలర్స్ జీతం: 6,000-8,000/- ఫోన్: 9133880923 [H-691563]

■ డెలివరీ బాయ్స్ కావలెను. అమీర్‌పేట్, షేక్‌పేట్, హఫీజ్‌పేట్, మాదాపూర్, సికింద్రాబాద్, కొత్తపేట ఏరియాలలో పనిచేయుటకు Part Time 4AM-8AM. 7997217773, 9666661872. [H-693790]

■ కొంపల్లి, సుచిత్రకి దగ్గరలో ఉండే సిటీలో అన్ని రూట్లు తెలిసిన బ్యాడ్జి నెంబరు గలవారు Uber (ఊబర్) క్యాబ్ నడుపుటకు డ్రైవర్స్ కావలెను. వీక్లీ పేమెంట్. Ph: 8008645555, 9963500660 [H-693533]

■ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. హయత్‌నగర్‌లో 7500 +భోజనం, DSNRలో 7500+భోజనం, అమీర్‌పేట్‌లో సె॥గార్డ్స్ 8500+2 మంత్లీఆఫ్స్, సె॥సూ॥వైజర్స్ 12వేలు. 9949830907, 8096779751. [H-693493]

■ ఇంట్లో ఉండి ఇంటి పని, వంట పని, వృద్ధులను చూసుకొనుటకు ఆడవాళ్ళు కావలెను. 4 hrs, 10 hrs, 24 hrs. హిందీ, తెలుగు వచ్చి ఉండాలి. జీ: 8,500/- 14,000/- ఫ్రీ వసతి+ భో॥. ఫోన్: 8712913051, 9849752330. [H-693437]

■ స్పాట్ జాయినింగ్ జీతం: 18,000/- తెలుగు కాల్‌సెంటర్ 350 ఖాళీ పోస్టులకు (only Female) స్టాఫ్ అర్జెంటుగా కావలెను. Q:10th-P.G., All ఏరియాస్. 9603525008, 8801828921. [H-691412]

■ వచ్చిన రోజున Joing NBFC Bank లో పని చేయుటకు Qly: Degree, MBA, M/F, Recp., Computer Operator, Office Boy, House Keeping కావలెను. 7386207179, 7794849837. [H-691461]

■ 100% కన్సల్టెన్సీకాదు! స్పాట్ జాయినింగ్. MNC కంపెనీ రిక్రూట్‌మెంట్ ఆఫీస్ మేనేజ్‌మెంట్ కై M/F, D/N, P/F, స్టాఫ్ కావలెను. Q:10th-PG,. Sal: 9K-20K. ఫోన్: 9704060937, 9704060867. [H-691030]

■ 5 & 3 స్టార్ హోటల్స్, ఫిలిం షూటింగ్ ఫంక్షన్స్, క్లబ్స్‌లో క్యాటరింగ్ బాయ్స్, డైలీ పే॥ 300-600 & కం॥లో హెల్పర్స్, హౌస్‌కీపింగ్, టె॥కా॥. జీ: 6- 15,000/-. రూం+ భోజనం ఫ్రీ. 9515158066, 9603149512. [H-691560]

■ 5 స్టార్ హోటల్స్‌లలో క్యాటరింగ్ బాయ్స్ P/F 350 F/T 700 గర్ల్స్ P/F 600 F/T 1200 రూం+ మీల్స్ ఫ్రీ సె॥గార్డ్స్, హౌస్ కీపింగ్, జీ॥ 6000- 12000/- రూం+ మీల్స్ ఫ్రీ. ఫోన్: 9666846298, 7330753758 [H-693935]

■ క్యాటరింగ్ బాయ్స్ అర్జెంటుగా కావలెను. ఫంక్షన్ హాల్స్ & స్టార్ హోటల్స్‌లో పనిచేయుటకు పార్ట్ టైం 270/-, ఫుల్ టైం: 550/- డైలీ స్పాట్ పేమెంట్స్ రూం+ ఫుడ్ ఫ్రీ. (కన్సల్టెన్సీ కాదు) 9154097615 [H-691078]

■ ప్రముఖ Delivery కంపెనీలకై (250) మంది కా॥సెంటర్, కం॥ ఆపరేటర్, డెలివరీ బాయ్ (Bike Must) Van డెలివరీ, ప్యాకింగ్, సె॥గార్డ్స్ కావలెను. జీ: 10 to 15+ పెట్రోల్ అన్ని ఏరియాలకు. 9290902902. [H-693877]

■ SODEXO (MNC) కంపెనీ హైటెక్‌సిటీలో పనిచేయుటకు హౌస్‌కీపింగ్‌బాయ్స్, ఎలక్ట్రీషియన్స్, HVAC కుక్స్ వెంటనే కావలెను. సంప్ర: 7993865616/ 7331139558 [H-691706]

■ మీరు నిరుద్యోగులా! ఐతే రండి మీ ఖాళీ సమయంలో మీకు నచ్చినట్టు పనిచేస్తూ డబ్బులు సంపాదించుకోవచ్చు. నిరుద్యోగులు, రిటైర్డ్, హౌస్ వైఫ్స్, స్టూడెంట్స్ నెలకి జీ॥ 15-20K. 7095518176 [H-691034]

■ బాయ్స్ హాస్టల్‌కు, వంట మాస్టర్, హెల్పర్స్, డ్రైవర్స్, ఆయాలు, 24Hrs, అన్వేషి న్యూస్ చానెల్‌కు AP, TS, HYD లో రిపోర్టర్లు, యాంకర్లు, ఆ॥ బాయ్స్, (చదువు లేకున్నా), జీ: 6-15 వేలు, ఫ్రీ హాస్టల్, వ: 18-65, 9505288777/9640814777 [H-693880]

■ LED సైన్ ఏజ్‌లో అనుభవం కలిగిన వర్కర్స్, హెల్పర్స్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను సం॥ క్యాపిటర్ సైన్స్, మూసాపేట్ మెయిన్ రోడ్, HYD సంప్రదించండి: 9848275488 [H-693534]

■ 24 గం॥ ఇంటి వద్దే ఉంటూ పిల్లల, రోసల, వృద్ధుల సేవ చే॥ ఆయాలు, నర్సులు, అటెండర్స్ కా॥ & ఇంటి, వంటపనికి M/F హాస్టల్స్‌లో వంటపనికి భార్య భర్తలు కా॥ 9542930622 [H-693499]

■ ప్రముఖ కంపెనీ సికింద్రాబాద్‌నందు పనిచేయుటకు టెలీకాలర్స్ Females కావలెను. సాలరీ +Incentives. Ph: 7799524946. [HA-1010]

■ మదీనాగూడ, పంజాగుట్ట, సికింద్రాబాద్, హయత్‌నగర్, సంతోష్‌నగర్, ఏరియాలలో సెక్యూరిటీ సిబ్బంది కావలెను. మంచి జీతం+ వసతి కలదు. 9246241031, 7673900200. [H-607879]

■ ఓల్డ్ అల్వాల్‌లో టిషర్ట్స్ కుట్టుటకు టైలర్స్ కావలెను. ఇండస్ట్రీయల్‌లో పనిచేసినవారై ఉండాలి. ఫోన్: 9000901651/ 9676751851 [H-693625]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి టెలికాలర్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సాలరీ మరియు ఇన్సెంటీవ్స్ (LIC ఏజెంట్స్, రిటైర్డ్) పార్ట్/ఫుల్ టైం. ఫోన్:8790877907. [H-691369]

■ స్పాట్ జాయినింగ్ జీతం: 18,000/- ప్రైవేట్ బ్యాంక్ ఏజెన్సీలకై 500 ఖాళీ పోస్టులకు M/F స్టాఫ్ కావలెను. Q:10th-P.G., All ఏరియాస్. ఫోన్: 8374091793, 9553374370. [H-693938]

■ స్పాట్ జాయినింగ్ All Pvt బ్యాంక్ ఏజెన్సీలలో 400 ఖాళీ పోస్టులకు M/F స్టాఫ్ కావలెను. జీతం: 19,000/-, Q: 10 to PG. అన్ని ఏరియాలకు. Ph: 9010129425, 8897051375. [H-693937]

■ డైరెక్టు గుర్తింపు పొందిన మా కం॥లో M/F అన్ని రకాల పోస్టులకై స్టాఫ్ కావలెను. Qlf: 10th/ any Degree జీతం: 12,000- 18,000 లపై రూం+ మీల్స్. సంప్ర॥ 8106413325/ 040-65176699 [H-693195]

■ ఫీజు లేదు. షాపింగ్ మాల్స్, మల్టీప్లెక్స్‌లో సేల్స్ బాయ్స్ & ప్రముఖ Ltd. కం॥లో హెల్పర్స్, సూ॥వైజర్స్, ప్యాకింగ్ బాయ్స్, సెక్యూరిటీ గార్డ్స్, హౌస్‌కీపింగ్ కా॥. జీ: 9-20వేలు, ఫ్రీ రూం, మీల్స్, ESI, P.F. ఫోన్: 7995921759. [HA-2127]

■ ప్రముఖ బ్యాంక్ (DSA) MNC కం॥లలో జాబ్స్ 10th (inter) B.Com/ M.Com/ B.Sc/ M.Sc, B.Tech, ITI, Diploma, All Jobs అన్ని ఏరియాలకు Fre/ Exp. జీ: 16వేలు పైన 9866687141/ 9676880208. [HA-368]

■ అర్జెంటుగా (తెలుగు) మాట్లాడే కాల్ సెంటర్లకు M/F స్టాఫ్ LB నగర్, DSNR, ఉప్పల్, ECIL, సి॥బాద్, అ॥పేట్, KPHB, మె॥పట్నం, బ॥హిల్స్, హై॥సిటీ. Q: 10th-PG జీ॥ 8-18K P/F డే/నైట్. ఫోన్:8801237500 [H-693976]

■ ప్రముఖ కాల్‌సెంటర్‌కై M/F స్టాఫ్ కావలెను. ఆల్ ఏరియాస్. జీ: 14-20K. Q:10th-P.G., D/N. సంప్ర: 7337243721. [H-691029]

■ డైరెక్ట్ జాబ్: S.R.నగర్ & సికింద్రాబాద్‌లోని కార్పొరేట్ హాస్పిటల్స్‌కై ఆయాలు, వార్డ్ బాయ్స్ కా॥. జీ: 8వేలు/ 8గం॥. 12వేలు/ 12గం॥. 26 రోజులు. సంప్ర: 9491282464, 9000743238. [HA-9264]

■ అర్జెంటుగా ప్రైవేట్ బ్యాంకులకై Female Q:- 10 to PG, జీ: 8K-16K, No Target Home Based works, Daily, weakly payments. జీ: 8K-30K. Ph: 9160864845 [H-691028]

■ చదువున్నా/ లేకున్నా ఉచిత నర్సింగ్ ట్రైనింగ్ ఇచ్చి జాబ్ చూపించబడును. నర్సింగ్ కేర్, పేషెంట్‌కేర్ కొరకు స్త్రీ/పు॥ కావలెను. జీ: 8000-16వేల వరకు. ఉచిత వ॥! భో॥. ఫోన్: 9010137634, 9966310431. [HA-7049]

■ ప్రముఖ కంపెనీకి మీ ఇంటి వద్దే ఉంటూ పార్ట్‌టైం పోస్టల్ కవర్స్ పై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పు కావలెను. weakly Payments. సెల్ : 70329 51147. [R-840241]

■ MNC బ్యాంక్స్ DSA & BPO లలో M/F స్టాఫ్ కావలెను. Q:10th to PG, జీ॥16K to 20K+ Inc. అన్ని ఏరియాలకు కావలెను. ఫోన్: 9000734626, 9951312464. [H-693238]

■ S.R. నగర్/ అమీర్‌పేట్ కాల్‌సెంటర్, టెలీకాలర్స్, కస్టమర్‌కేర్, కంప్యూటర్ ఆప॥, వ: 18-30, D/N షిఫ్ట్స్, M/F, మంచి జీతం, # 303, గ్రీన్ హౌస్, పాస్‌పోర్ట్ ఆఫీస్ ప్రక్కన, మైత్రి వనమ్. 9391339848. [HA-16514]

■ ప్రముఖ MNC పిలుపు నెలకి 20K. సంపాదనకు అవకాశం. Age: 30+, గ్రాడ్యుయేట్స్ Welcome VRS, టీచర్స్, హౌజ్‌వైఫ్, అడ్వకేట్స్, చిట్/ మ్యూచల్/ పోస్టల్/ రియల్ ఎస్టేట్. 8885748375. [H-691703]

■ 5 & 3 స్టార్ హోటల్స్‌లో క్యాటరింగ్ బాయ్స్/ గర్ల్స్ కావలెను. గర్ల్స్ 600-1200/- బాయ్స్ 400- 800/-, P/F టైం, రూం+ మీల్స్ స్పాట్ పేమెంట్స్. 7995280048, 8187872321. [H-693981]

■ Wanted - 1350 Data Entry Operators (Male) with/ without experience. Inter/ Any Graduate Pass/ Fail. Salary: 9,000 - 12,000 immediate joining. S-Cube. ✆ 92477 55671, 040-65581820 [V-77]

■ Wanted Office Assistant & Office Boy For Part Time Job: Q: 10th or Inter. Good Salary, SV. Gems & Jewellor-Hyd. Cont: 9100522814, 9966709787. [HA-111]

■ Swiggy is Hiring Part/ Full Time Delivery Executives in Hyd. Earn upto 20K PM, DL/ Bike/ RC/ PAN Card/ ID Proof Documents. Required. Walk-in Mon-Sat 10 AM to 6PM. Ph: 040-30911265 [HA-7296]

■ Required Media Promoter. No Sales, No Targer, No Consultancy Direct Joining. Salary: 7K to 9K, Balkampet Road. Call: 7730037956/040-31005509 [H-691316]

■ Wanted Lady Office Assistant with Good Communication Skills and Computer Knowledge to work at Dr. A.S. Rao Nagar. Sal: 8000/-. Ph: 9440438580, 8885538580. [H-693442]

■ Wanted Delivery Executives. Salary:13000/-+Incentives, Requirements: Bike, Driving Licence, Android Mobile. Ph: 8886699737 [H-693942]

■ Walk-In-Interview Data Entry Executives. ADONI BPO Solutions Pvt Ltd., 2nd Floor, Above Volkswagen Showroom, Opp. HP Petrol Bunk, Tirumalagiri 'x'Road, Sec-Bad. [H-693241]

■ Wanted ITI Electricians to Work in Software Company Electrical Maintenance. Min 1yr "Experienced. Call: 8639309595. [H-691651]

■ Urgently Required Telecallers (Telugu) & Field Excutives. Good Salary+Ince., Direct Joining. P.No.508, Topaz Building, Panjagutta. Ph: 9177138323, 9550108315 [H-693621]

■ Wanted Female front office Executive Req, for a company. Qly: Graduate with Computer Knowledge, Fluency in English & Hindi. Good Salary@ Ameerpet. Ph: 9985818333. [H-691704]

FACULTY TEACHERS

■ Lady Teachers with Good English Communication for Nursery to 7th Class at Science Park School. Upperpalley Near. Attapur. Ph: 9849453977, 9652192180. [HA-1797]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.





హార్టికల్చర్ షో అదుర్స్

ఆదివారం నెక్లెస్ రోడ్డు పీపుల్స్ ప్లాజాలో తెలంగాణ ప్రభుత్వం, ఉద్యాన శాఖ, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యాన ప్రదర్శన సందర్శకులను ఆకట్టుకుంది.. సేంద్రీయ ఎరువులతో పండించిన వివిధ రకాల కూరగాయల ఉత్పత్తులు, హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లల్లో ప్రదర్శనకు ఉంచారు. బతుకమ్మ, వివిధ రకాల పూల, కూరగాయల మొక్కలు ప్రదర్శనలో ఆకట్టుకున్నాయి.





మహాగణపతి సేవలో



సినీ హీరో ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.బి. గోవింద్ రావుతో పాటు సాయి, చక్రమ్, సాయి ప్రభాస్, అర్జున్, అఖిల్, టీఆర్ఎస్ నాయకులు సాయికుమార్, తదితరులు ఖైరతాబాద్ మహాగణపతికి పూజలు చేశారు. - అబిడ్స్



ఖైరతాబాద్ మహాగణపతిని ఆదివారం విదేశీయులు దర్శించుకున్నారు. - ఖైరతాబాద్



'నైజాం సర్కరోడ' సినిమా యూనిట్ సభ్యులను ఆదివారం ఘనంగా సన్మానించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఆఫ్‌లైన్‌లోనూ ట్రిప్ సేవలు...

సాక్షి, సిటీబ్యూరో: పర్యాటకులకు అవసరమైన ఆన్‌లైన్ సేవలు అందించే ట్రిప్ ఫ్యాక్టరీ.. ఆఫ్‌లైన్‌లోనూ సేవలను విస్తరిస్తూ నగరంలో తన తొలి శాఖను నెలకొల్పింది. సికింద్రాబాద్‌లోని ఎస్డీ రోడ్‌లో ఏర్పాటైన ఈ స్టోర్‌ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ సీఈఓ అమిత్ అగర్వాల్, వ్యవస్థాపకులు వినయ్ గుప్తా మాట్లాడుతూ దేశ విదేశీ టూర్లకు అవసరమైన సేవలను తమ సంస్థ అందిస్తోందన్నారు. టాలీవుడ్ నటీ నటులు పాల్గొన్నారు.

కుల వృత్తులకు అధిక ప్రాధాన్యత


మాసపత్రికను ఆవిష్కరిస్తున్న మంత్రి ఈటల, అల్లం నారాయణ తదితరులు

నాంపల్లి: రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నందమూరి తారక రామారావు కళా మందిరంలో డాక్టర్ వినోద్ కుమార్ సంపాదకత్వంలో రూపుదిద్దుకున్న 'ముదిరాజ్ టైమ్స్' మాస పత్రిక ఆవిష్కరణ సభ జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాస పత్రికను ఆవిష్కరించి ప్రసంగించారు. పత్రికలు సామాజిక స్పృహతో పనిచేయాలని కోరారు. ముదిరాజ్ టైమ్స్ పత్రిక ముదిరాజ్ కులస్తుల ఆత్మగౌరవ పత్రికగా కొనసాగాలని తెలంగాణ ప్రెస్ అకాడమీ అధ్యక్షుడు అల్లం నారాయణ అన్నారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు డాక్టర్ బండ ప్రకాశ్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన సదస్సులో ముదిరాజ్ అధ్యయన వేదిక చైర్మన్ డాక్టర్ నీలం రాములు ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి డాక్టర్ చొప్పరి శంకర్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. సంఘ సేవకుడు ఆటో నారాయణ ముదిరాజ్‌ను సత్కరించారు.

మొహర్రం ఏర్పాట్లు చేయండి

సాక్షి,సిటీబ్యూరో: పవిత్ర మొహర్రంను పురస్కరించుకొని ప్రభుత్వ పరంగా ఏర్పాట్ల కోసం ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేయాలని సీరత్–ఎ–జెహ్రా కమిటీ అధ్యక్షుడు అలీ రజా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ చొరవ తీసుకొని ఏర్పాట్లపై ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

జల దిగ్బంధం


కుత్బుల్లాపూర్ దత్తాత్రేయనగర్‌లో వరద పరిస్థితి..


ముంపు ప్రాంతాల్లో మేయర్ పరిశీలన


ప్రమాదకరంగా సత్యనారాయణ ఎన్‌క్లేవ్, ముందు వరద నీటితో నిండిన సెల్లార్ గుంత


దీప్తిశ్రీనగర్‌లో జలమయమైన కాలనీ రోడ్డు

సాక్షి సిటీబ్యూరో/మియాపూర్/చందానగర్: అల్పపీడనం, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో మూడు రోజులుగా నగరంలో వర్షం కురుస్తూనే ఉంది. ఆదివారం సాయంత్రం పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ప్రధాన రహదారులపై నడుములోతు వరద పోటెత్తింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రోడ్లు అధ్వానంగామారి వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. దీప్తిశ్రీనగర్, మదీనాగూడ పరిసరాలు, అపార్టుమెంట్లు జలదిగ్బంధంలోనే ఉన్నాయి.

దీప్తిశ్రీనగర్‌ను వీడని కష్టాలు

దీప్తీశ్రీనగర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో 38 గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. బోర్లు ఉన్నా నీటిని వినియోగించుకోలేని పరిస్థితి. నీరు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. మనీష్ అపార్ట్‌మెంట్, రితేష్ రెసిడెన్సీ, దుర్గా ఎస్టేట్, లత ఎన్‌క్లేవ్, లక్ష్మి నిలయంతో పాటు పలు అపార్ట్‌మెంట్‌లలో శుక్రవారం రాత్రి 12 గంటల నుంచి ఆదివారం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. దీంతో కాలనీల వాసులు నానా అవస్థలు పడుతున్నారు. ధరణినగర్‌లో రసాయనాల ఘాటైన వాసన ఇంకా వస్తూనే ఉంది. కూకట్‌పల్లి ప్రాంతంలో రోడ్లు కొట్టుకుపోయి అధ్వానంగా మారాయి.

ముంపు ప్రాంతాల్లో మేయర్ పర్యటన

ముంపునకు గురైన దీప్తీశ్రీనగర్‌లో మేయర్ బొంతు రామ్మోహన్ ఆదివారం పర్యటించారు. శ్రీ తిరుమల ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ 36 అడుగుల లోతు తీసిన సెల్లార్ గుంతలో ఉన్న నీటిని వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. సెల్లార్ గుంతలోని నీరు సత్యనారాయణ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్‌కు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సీబీఆర్ ఎస్టేట్ వద్ద కబ్జాకు గురైన నాలాపై సమగ్ర సర్వే చేసి విస్తరణ చర్యలు తీసుకోవాలన్నారు. ఆదర్శ్‌నగర్ నుంచి ఉషోదయ సిగ్నేచర్ సమీపంలో మరో నాలాను ఏర్పాటు చేసి వరద నీటిని మళ్లించాలని సూచించారు. మదీనాగూడ జాతీయ రహదారి పక్కన నాలా, భారీ వర్షానికి వరద ముంపునకు గురైన ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, వెస్ట్ జోనల్ కమిషనర్ హరిచందన, డీసీ వెంకన్న, జీహెచ్‌ఎంసీ సిబ్బంది ఉన్నారు.

సత్యనారాయణ ఎన్‌క్లేవ్ దుస్థితి ఇదీ..

రెండెకరాల విస్తీర్ణంలో ఏడు బ్లాక్‌లతో కొన్నేళ్ల క్రితం సత్యనారాయణ ఎన్‌క్లేవ్‌ను నిర్మించారు. ముందు భాగంలో వాణిజ్య సముదాయాలు ఉండడంతో నిర్మాణంలో ఉన్న సెల్లార్ పక్కనుంచి సత్యనారాయణ ఎన్‌క్లేవ్‌కు దారి ఏర్పాటు చేశారు. సెల్లార్ నిర్మాణంలో జాగ్రత్తలు పాటించకపోవడంతో అపార్ట్‌మెంట్‌కు వెళ్లే దారి, ఏ, బీ బ్లాక్‌ల అంచున మట్టి కూలడంతో ఆ దారి నుంచి రాకపోకలు సాగిస్తే ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని అధికారులు గ్రహించారు. ఏ, బీ బ్లాక్‌లలో 60 కుటుంబాలు నివాసముండగా మిగతా ఐదు బ్లాక్‌లలో 150 కుటుంబాలు నివసిస్తున్నాయి. ప్రస్తుతం ఆ మార్గాన్ని వాడరాదని జేఎన్‌టీయూ అధికారుల బృందం సూచించింది.

సెల్లార్‌తో ప్రమాదమని ఫిర్యాదు చేసినా..

సత్యనారాయణ ఎన్‌క్లేవ్ ఏ, బీ బ్లాక్‌లలో నివసించే 60 ప్లాట్లవారిని అధికారులు శనివారం రాత్రి ఖాళీ చేయించారు. అయితే, తమ కావాల్సిన సామగ్రి కోసం ఆదివారం ఉదయం వచ్చి తిరిగి వెళ్లిపోయారు. శ్రీ తిరుమల ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ తమ నిర్మాణం కోసం సెల్లార్ తవ్వే క్రమంలో తగిన జాగ్రత్తలు తీసుకుని ఉంటే తమకు ఈ పరిస్థితి వచ్చేది కాదని అపార్ట్‌మెంట్ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడం సెల్లార్‌తో తమ అపార్ట్‌మెంట్‌కు ప్రమాదముందని జీహెచ్‌ఎంసీ అధికారులకు అనేక సార్లు ఫిర్యాదు చేశామని, అయినా చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

కుత్బుల్లాపూర్‌లో..

కుత్బుల్లాపూర్‌లో ఆదివారం సాయంత్రం కురిసిన భారీ వర్షంతో దత్తాత్రేయనగర్, వెంకటేశ్వరనగర్, పేట్ బషీరాబాద్, శ్రీనివాస్‌నగర్, వాణినగర్, ఇంద్రసింగ్‌నగర్, మాణిక్యనగర్, గణేశ్‌నగర్ జలమయమయ్యాయి. ఇళ్లల్లోకి నీరు చేరి ప్రజలు ఇక్కట్ల పాలయ్యారు. షా థియేటర్ సమీపంలో ప్రధాన రోడ్డు చెరువును తలపించింది. గోదావరి పైపులైన్ వేసేందుకు రోడ్లు తవ్వగా రోడ్డు కుంగిపోయింది.

మహోత్సవం


ట్యాంక్‌బండ్‌పై గణేశ్ నిమజ్జన ఉత్సాహం



సాక్షి, సిటీబ్యూరో: ఖైరతాబాద్ మహాగణపతి దర్శనం కోసం ఆదివారం ఉదయం నుంచి భక్తులు పోటెత్తారు. సాయంత్రం మూడు తర్వాత సందర్శకులు పెద్ద సంఖ్యలో ఖైరతాబాద్‌కు చేరుకోవడంతో ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్, ఐమాక్ థియేటర్, మింట్ కాంపౌండ్, టెలిఫోన్ భవన్, రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, ఖైరతాబాద్ జంక్షన్ తదితర ప్రధాన రహదారులన్నీ ట్రాఫిక్‌తో స్తంభించిపోయాయి. దీనికి వర్షం తోడవడంతో సందర్శకులు ఇబ్బంది పడాల్సి వచ్చింది.

మొదలైన నిమజ్జనోత్సవం

వినాయకుడి విగ్రహాల నిజ్జన కార్యక్రమం మూడో రోజైన ఆదివారం ప్రారంభమైంది. ఉత్సవాల్లో భాగంగా వ్యక్తిగత నివాసాలు, దుఖాణ సముదాయాలు, అపార్ట్‌మెంట్లు, కాలనీ, యూత్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో ప్రతిష్టించిన విగ్రహాలను వ్యక్తిగత వాహనాల్లో తీసుకొచ్చి హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేశారు. పిల్లలు, మహిళలు ఎక్కువగా కన్పించారు. 'గణపతి బప్పా మోరియా ఆదా లడ్డూ చోరియా'.. ట్వింకిల్ ట్వింకిల్ లిటిల్ స్టార్.. హమారా గణేశ్ సూపర్‌స్టార్'.. జై బోలో గణేష్ మహరాజ్‌కి జై'.. వంటి నినాదాలతో ట్యాంక్‌బండ్ పరిసరాలు హోరెత్తాయి. నిమజ్జన సమయంలో వినాయకుని విగ్రహాలతో సెల్ఫీలు తీసుకునేందుకు ఆయా మండపాల నిర్వహకులు ఆసక్తి చూపారు.

విద్యుత్ దీపాల వెలుగులు

నిమజ్జనోత్సవానికి ఇప్పటికే అధికారులు ఏర్పాట్లు చేశారు. ఎన్టీఆర్ మార్గ్‌తో సహా ట్యాంక్‌బండ్ ప్రధానమార్గంలో భారీ క్రేన్లను అందుబాటులో ఉంచారు. ప్రధాన రహదారులకు ఇరువైపులా విద్యుత్ ద్దీపాలు వెలుగులు ట్యాంక్‌బండ్ పరిసరాలకు కొత్త కాంతులను తెచ్చాయి. లుంబినీ పార్కు, ఎన్టీఆర్ గార్డెన్‌ను ముస్తాబు చేశారు. హుస్సేన్‌సాగర్‌లోని పొంటెన్లు, లైట్లు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఆయా ప్రాంతాల్లో పోలీసు బందోబస్తును పెంచారు. ట్రాఫిక్ నిలిచిపోకుండా చర్యలు చేపట్టారు.

సాక్షి
హైదరాబాద్
సోమవారం | ఆగస్టు | 28 | 2017

మేడ్చల్



న్యూస్ బాక్స్

నేడు 104 వైద్య సేవలు

ఘట్‌కేసర్ టౌన్: ఘట్‌కేసర్ మండలంలోని అంకుషాపూర్, అవుషాపూర్‌లో సోమవారం 104 వైద్య సేవలు అందించనున్నట్లు జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి నారాయణ్‌రావ్ తెలిపారు. వైద్య పరీక్షలతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేస్తామన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

మేడ్చల్: మేడ్చల్ ఆర్టీసీ డిపో పరిధిలో ప్రయాణీకుల సలహాలు, సూచనలు తీసుకునేందుకు సోమవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తుననట్లు డీఎం ప్రకాష్‌రావు తెలిపారు. సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు 7382826152కు ఫోన్ చేసి సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు.

నేడు ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ధర్నా

మేడ్చల్: పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని సోమవారం ప్రజా దర్బార్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు తెలిపారు. ప్రజా దర్బార్‌ను ముట్టడించి నిర్వహించే ధర్నాలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

కంటి ఉచిత వైద్య శిబిరం



కంటి వైద్య శిబిరానికి హాజరైన స్థానికులు

కీసర: నాగారం గ్రామంలోని వెంకటాద్రినగర్ కాలనీలో ఆదివారం కాలనీ అసోషియేషన్ ఆధ్వర్యంలో కంటి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానికులకు నగరంలోని సోలీష్ ఐ కేర్ ఆసుపత్రి డాక్టర్లు కంటి పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులుగౌడ్, కాలనీ అసోషియేషన్ సభ్యులు తదితరలు పాల్గొన్నారు.

31న ప్రగతి భవన్‌కు పాదయాత్ర

మేడ్చల్: జిల్లా కార్యాలయాలన్ని మేడ్చల్‌లో ఏర్పాటు చేయాలని ఈనెల 31వ తేదిన నగరంలోని సీఎం కార్యాలయం ప్రగతి భవన్ వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు మేడ్చల్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి తెలిపారు. మండలానికి చెందిన ప్రజా సంఘాలు, నాయకులు పాదయాత్రలో పాల్గొంటారన్నారు. ఈ పాదయాత్ర పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు.

మరిన్ని జోన్ వార్తలు 13,14వ పేజీలో

వెనుకబడిన కులాల అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఘట్‌కేసర్: మండలంలోని ఇస్మాయిల్‌ఖాన్‌గూడలో ఆదివారం గొర్రెల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే 20 యూనిట్ల గొర్రెలను గొర్లకాపరులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అన్ని కులాలకు చెందిన ప్రజలు అభివృద్ధి చెందేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మత్సకారులకు, నేతన్నలకు, రజకులకు, నాయీ బ్రహ్మణులకు, ముదిరాజులకు పలు పథకాల ద్వారా వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. గొర్రెలు రెండేళ్లలో మూడు ఈతలు వేస్తుందని దానితో ప్రస్తుతం ఉన్న 20 గొర్రెల సంఖ్యల సుమారు 200 వరకు చేరుతుందన్నారు. దీంతో గొర్లకాపరులు లక్షాధికారులు అయ్యే అవకాశం ఉందన్నారు. గొర్రెలను అమ్ముకుంటే వారిపై క్రిమినల్ కేసులను నమోదు చేస్తారని ఆయన హెచ్చరించారు. రైతుల కోసం సంఘాలు త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. అందులో ప్రతి సంఘానికి ఒక సమన్వయ కర్తను ఉంటారన్నారు. ఈ సందర్భంగా మసీదుకు నిర్మాణానికి సహకరించాలని మైనారిటీలు ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండారి శ్రీనివాస్, జడ్పీటీసీ మందసంజీవరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ గొంగళ్ల స్వామి, సర్పంచ్ గొంగళ్ల మాధవీ, ఎంపీటీసీ నర్రిశ్రీశైలం, బాలేశ్‌కుర్మ, ప్రభాకర్, కొండల్, అంజిరెడ్డి, కృష్ణమూర్తి, అచ్చిన నర్సింహ, కృష్ణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



గొర్రెలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

విశ్వకర్మ సంఘం నూతన గ్రామ కమిటీ ఎన్నిక

శామీర్‌పేట్: మండలంలోని జగన్‌గూడలో ఆదివారం విశ్వకర్మ సంఘం సభ్యులు సమావేశమైన నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడు ఎం.నర్సింహచారి, ఉపాధ్యక్షుడు ప్రశాంత్‌చారి, జనరల్ సెక్రటరీ ఎం.సురేందర్‌చారి, సభ్యులు సంతోష్‌చారి, రాజు, శివకుమార్, బాను, అజయ్‌లను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వీరబ్రహ్మేంద్రచారి, బలరాం, విశు, నాగరాజు, నర్సింహ, శ్రీనివాస్, కె.కె.చారి పాల్గొన్నారు.



నర్సింహచారికి నియామక పత్రం అందజేస్తున్న మండల అధ్యక్షుడు

ఘట్‌కేసర్ కుమ్మరి సంఘం ఎన్నిక

ఘట్‌కేసర్‌టౌన్: ఘట్‌కేసర్ పట్టణంలోని కుమ్మరి సంఘం భవనంలో ఆ సంఘం మండల కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడిగా రాధారం శ్రీశైలం, గౌరవ అధ్యక్షుడిగా మడిపడిగే నర్సింహ, ప్రధాన కార్యదర్శిగా నాంపల్లి సంతోష్, ఉపాధ్యక్షులుగా రాజశేఖర్, రాములు, సత్యనారాయణ, ముఖ్య సలహాదారులుగా సదానంద్, హరిశంకర్, నర్సింగ్‌రావ్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కొటమర్తి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులుగా ముత్యం, నర్సింహ, రాజ్‌కుమార్, ప్రచార కార్యదర్శులుగా సాయికిరణ్, రాజేశ్, చైతన్యకుమార్, కోశాధికారిగా వీరేశం, సలహాదారులుగా భిక్షపతి, సురేశ్, ఆంజనేయలులు, కార్యవర్గ సభ్యులుగా కృష్ణ, యాదగిరి, రాజు, నరహరిని ఎన్నుకున్నారు.



మండల నూతన కుమ్మరి సంఘం కమిటీ సభ్యులు

సన్మానం

కీసర: జిల్లా ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికై నందుకు నాగారం గ్రామ సర్పంచ్ కౌకుట్ల చంద్రారెడ్డి, గ్రామకార్యదర్శి వెంకట్ రెడ్డి, బిల్‌కలెక్టర్ భిక్షపతిని ఆదివారం గ్రామంలోని రాజ్‌సుక్‌నగర్ కాలనీ అసోషియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భగా సర్పంచ్ మాట్లాడుతూ... అందరి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రం యాదవ్, సంజీవ, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్‌చారి, నాయక్ తదితరలు పాల్గొన్నారు.



సర్పంచ్ చంద్రారెడ్డిని సన్మానిస్తున్న రాజ్‌సుక్‌నగర్ కాలనీవాసులు

పండగను శాంతియుతంగా జరుపుకోవాలి

శామీర్‌పేట్: గణేశ్ నవరాత్రులను శాంతియుతంగా నిర్వహించేలా యూత్ సభ్యులు సహాయ సహకారాలు అందించాలని శామీర్‌పేట్ సీఐ భాస్కర్‌రెడ్డి అన్నారు. శామీర్‌పేట్ మండలం అలియాబాద్‌లోని వినాయక మండపాల నిర్వహకులతో ఆదివారం గ్రామ పంచాయతీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీజే, బ్యాండు మేళాలు, అల్లర్లు చేయకుండా ఉత్సవాలను పూర్తి అయ్యే వరకు శాంతియుతంగా నిర్వహించాలన్నారు. నిమజ్జనం వరకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాదేగౌరికుమారి, ఎస్సై గజేంద్ర పాల్గొన్నారు.

హైదరాబాద్ | సోమవారం | ఆగస్టు | 28 | 2017 సాక్షి

సిటీలో పటిష్ట భద్రత





- పర్యవేక్షణ బాధ్యతలు ఉన్నతాధికారులకు..
- గురువారం నుంచే విధుల్లో బలగాలు

సాక్షి, సిటీబ్యూరో: వినాయక చవితి ఉత్సవాల్లో భాగమైన తొమ్మిదో రోజు నిమజ్జనం, బక్రీద్ పండుగ ఒకే రోజు రావడంతో నగర పోలీసులు అత్యంత అప్రమత్తమయ్యారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా గతానికి భిన్నంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు. బందోబస్తు, భద్రతా విధుల కోసం నగర పోలీసు విభాగానికి తోడు ఆర్మ్‌డ్ రిజర్వ్(ఏఆర్), తెలంగాణ స్పెషల్ పోలీస్ (ఏపీఎస్పీ), ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్ఏఎఫ్)లను రంగంలోకి దింపారు. గురువారం రాత్రి నుంచే ఈ బలగాలు విధుల్లోకి వచ్చాయి. ఇప్పటికే 15 వేల మంది బందోబస్తు విధుల్లో పాల్గొంటున్నారు. సున్నిత ప్రాంతాల్లో ఉన్నో గణేష్ మండపాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఎలాంటి స్పర్థలు, ఘర్షణలకు తావు లేకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేశారు. సున్నిత, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక ప్రాంతాలు ఎక్కువగా ఉన్న దక్షిణ మండలంతో పాటు పశ్చిమ, తూర్పు మండలాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. మండపాల వాలంటీర్లు, పీస్ కమిటీ సభ్యులు, మత పెద్దలు స్థానిక పోలీసులు సమన్వయంతో పనిచేస్తున్నారు. కమిషనరేట్ పరిధిలోని పోలీసుస్టేషన్ల వారీగా సున్నిత, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక పికెట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే పోలీసుల వద్ద రిజిస్టర్ చేయించుకున్న 10,642 మండపాలకు క్యూఆర్ కోడ్ కేటాయించారు. వీటి వద్ద సాంకేతిక పర్యవేక్షణ, మిగిలిన వాటి వద్ద మాన్యువల్ పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. ఏమాత్రం ఏమరుపాటుకు తావులేకుండా తక్షణ స్పందన ఉండేలా ఎక్కడికక్కడ రిజర్వ్ బలగాలను ఉంచి చర్యలు తీసుకున్నారు. గస్తీ వాహనాలతో పాటు ఇన్‌స్పెక్టర్, ఎస్సైలు క్రమం తప్పకుండా పెట్రోలింగ్ నిర్వహించే ఏర్పాట్లు చేశారు. ప్రతి ఏరియాలోనూ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పర్యవేక్షణ నిర్వహిస్తారు. కమ్యూనికేషన్‌కు ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా ఏర్పాట్లు చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో భాగంగా రౌడీషీటర్ల బైండోవర్, నిఘా, తనిఖీలు, సోదాలు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేశారు. సిటీ సెక్యూరిటీ వింగ్ (సీఎస్ డబ్ల్యూ) అధికారులు ప్రతి రోజూ మండపాలను తనిఖీ చేస్తున్నారు. వచ్చే నెల 5న జరిగే ప్రధాన నిమజ్జనానికి ప్రణాళికాబద్ధ చర్యలు తీసుకుంటున్నారు. ప్రధాన నిమజ్జనం నాటికి సెంట్రల్ రిజర్వ్ పోలీసు ఫోర్స్ (సీఆర్పీఎఫ్)నూ రంగంలోకి దింపనున్నారు. అనుమానిత వ్యక్తులపై కన్నేయడానికి, నగర వ్యాప్తంగా నిఘా ఉంచడానికి నగర వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో మఫ్టీ పోలీసులకు రంగంలోకి దింపారు. ఎక్కడిక్కడ పర్యవేక్షణ బాధ్యతల్ని ఉన్నతాధికారులకు అప్పగించారు. నిమజ్జనం ఊరేగింపు మార్గాల్లో సీసీ కెమెరాలు లేని చోట తాత్కాలిక ప్రాతిపదికన ఏర్పాటు చేస్తూ ప్రతి అడుగూ నిఘా నీడలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు.

రోజూ 18 టన్నుల వ్యర్థాలు



చెత్తను తరలిస్తున్న శానిటరీ సిబ్బంది

ఖైరతాబాద్: వినాయ చవితి సందర్భంగా ఖైరతాబాద్ మహా గణపతితో పాటు ఖైరతాబాద్ రైల్వే గేటు, మార్కెట్ తదితర చౌరస్తాల్లో వెలువడుతున్న వ్యర్థాలను ఎప్పటికప్పుడు శానిటరీ సిబ్బంది శుభ్రం చేస్తున్నారు. ప్రతి రోజు 18 టన్నుల వ్యర్థాలను ప్రత్యేక వాహనాల్లో తరలిస్తున్నారు. జీహెచ్ఎంసీ సర్కిల్–10ఎ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస రావు, ఏఎంహెచ్ఓ భార్గవ్‌ల ఆదేశాల మేరకు ఖైరతాబాద్ మహాగణపతి ప్రాంగణం నుంచి చెత్తను ఎప్పటికప్పుడు తరలిస్తున్నట్లు ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు తెలిపారు.

అమ్మాయి ఆచూకీ తెలిస్తే చెప్పండి



పంజగుట్ట: రోడ్డుపై ఒంటరిగా కూర్చున్న మూగ, చెవిటి అమ్మాయిని పంజగుట్ట పోలీసులు అక్కున చేర్చుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఆదివారం సాయంత్రం నాగార్జున సర్కిల్ మార్గంలో ఉన్న హిమాలయా బుక్ హౌస్ వద్ద సుమారు 15 ఏళ్ల బాలిక ఒంటరిగా కూర్చుని ఉంది. అటువైపుగా వెళ్తున్న పెట్రోలింగ్ పోలీసులు గమనించి ఆమె వివరాలు ఆరా తీసేందుకు ప్రయత్నించగా బాలికకు మూగ, చెవుడు ఉన్నట్లు నిర్ధారించారు. పోలీస్‌స్టేషన్‌కు తీసుకువెళ్లి అడిగినా ఫలితం లేకపోవడంతో నింబోలి అడ్డలోని కస్తూర్బా అనాథ శరణాలయానికి తరలించారు. బాలిక ఆచూకీ తెలిసిన వారు ఫోన్: 9490616610, 7382296629 నెంబర్ లో సంప్రదించాలని పంజగుట్ట అడ్మిన్ ఎస్సై బ్రహ్మ మురారి తెలిపారు.

మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యేపై కేసు



శ్రీరాంభద్రయ్య

చైతన్యపురి: ఇంటి పక్కన ఉన్న ఖాళీ స్థలాన్ని చూడటానికి వచ్చిన వ్యక్తిని గన్ వెనుకభాగంతో కొట్టి గాయపరిచిన మాజీ ఎమ్మెల్యేపై చైతన్యపురి పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ గురురాఘవేంద్ర వివరాల ప్రకారం... ఆదివారం సాయంత్రం కొత్తపేట మారుతీనగర్‌కు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి జే.వెంకటేష్‌గుప్త అతడి స్నేహితుడు శ్రీనివాస్‌తో కలిసి మోహన్‌నగర్ ఆర్‌బీఐ కాలనీలోని ఓ ఖాళీ స్థలాన్ని చూడటానికి వెళ్లారు. అదే స్థలం పక్కన వరంగల్ జిల్లా మహబూబాబాద్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శ్రీరాంభద్రయ్య నివసిస్తుంటాడు. వెంకటేష్ స్థలాన్ని చూస్తుండగా బయటకు వచ్చిన శ్రీరాంభద్రయ్య ఇక్కడేం చేస్తున్నారని వారిని ప్రశ్నించాడు. స్థలం చూడటానికి వచ్చామని బదులివ్వగా ఈ స్థలం వివాదంలో ఉంది వెళ్లిపోండి అని చెప్పాడు. దీంతో ఇద్దరి మధ్య మాటామాటా పెరిగింది. ఆవేశానికి గురైన శ్రీరాంభద్రయ్య తన డబుల్ బ్యారల్ గన్ వెనుక భాగంతో వెంకటేష్ చేతిపై కొట్టాడంతో స్వల్ప గాయం అయింది. దీంతో వెంకటేశ్‌గుప్త చైతన్యపురి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. శ్రీరాంభద్రయ్యకు కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో గన్‌లైసెన్స్ ఉన్నట్లు సమాచారం. 324 సెక్షన్ కింద కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

డంపింగ్ యార్డుతో పర్యావరణానికి ప్రమాదం

పర్యావరణవేత్త పురుషోత్తంరెడ్డి



పర్యావరణవేత్త కె.పురుషోత్తం రెడ్డితో నల్లగండ్ల హుడా నైబర్ హుడ్ సొసైటీ ప్రతినిధులు

శేరిలింగంపల్లి: డంపింగ్ యార్డుతో ఎన్విరాన్‌మెంట్ దెబ్బ తింటుందని పర్యావరణవేత్త కె.పురుషోత్తం రెడ్డి తెలిపారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల డంపింగ్ యార్డును నల్లగండ్ల నైబర్‌హుడ్ సొసైటీ సభ్యులతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ డంపింగ్ యార్డు వల్ల నల్లగండ్ల పరిసర ప్రాంతాల పరిసరాలు నాశనం కావడంతో పాటు గ్రౌండ్ వాటర్ కూడా కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. డంపింగ్ కేంద్రంతో స్కూల్ పిల్లలు అనారోగ్యాల బారిన పడుతారని, వెంటనే ఇక్కడి నుంచి కేంద్రాన్ని తరలించాలని ప్రభుత్వాన్ని కోరారు. హుడాలో ఉన్న పార్కు స్థలంలో గ్రీనరీ అభివృద్ధి చేసిన కాలనీ వాసులకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాలన్నారు. అలా కాకుండా చెత్తతో ఇబ్బందుల పాలవుతున్నారన్నారు. ఈ కేంద్రం వల్ల పరిసర ప్రాంతాలకు హాని కల్గడంతో పాటు సమీపంలోని చెరువులు కూడా కలుషితం అయ్యే ప్రమాదం లేకపోలేదన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణాన్ని దెబ్బతీసే అధికారం ఎవరికీ లేదన్నారు. ప్రాపర్టీ ట్యాక్స్‌ను లక్షల్లో చెల్లిస్తున్నా గ్రేటర్ ఆ స్థాయిలో వసతులు కల్పించక పోగా సమస్యలతో ఇబ్బందులకు గురిచేయడం అన్యాయం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, గ్రేటర్ డంపింగ్ యార్డును వెంటనే షిఫ్ట్ చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే నెల 2వ తేదీన నల్లగండ్ల నైబర్‌హుడ్ సొసైటీ సమావేశం ఏర్పాటు చేసి డంపింగ్ యార్డు తరలింపునకు కార్యాచరణ రూపొందించుకోనున్నట్లు సొసైటీ ప్రతినిధి మంత్రి ప్రగడ సత్యనారాయణరావు తెలిపారు. కార్యక్రమంలో నల్లగండ్ల హుడా కాలనీ అసోసియేషన్, రాంకీ, అపర్ణ సరోవర్, అపర్ణ సైబర్ కమ్యూన్, అపర్ణ సైబర్ జోన్, హిమసాయి లేక్, రాఘవేంద్ర అపార్ట్‌మెంట్ అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

సంపులో పడి బాలుడి మృతి



అనిరుద్(ఫైల్)

మీర్‌పేట్: ఆడుకునేందు బయటకు వెళ్లిన నాలుగేళ్ల బాలుడు నీటి సంపులో పడి మృతిచెందిన ఘటన మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని జిల్లెలగూడ లోగల అంబేడ్కర్ నగర్‌లో చోటుచేసుకుంది. ఎస్సై రాఘవేందర్ కథనం ప్రకారం... స్థానికంగా నివాసం ఉంటున్న నందం, జ్యోతిల కుమారుడు అనురుద్(04) కర్మన్‌ఘాట్‌లోని రవీంద్రభారతి ఉన్నత పాఠశాలలో ఎల్‌కేజీ చదువుతున్నాడు. శనివారం సాయంత్రం బ్రెడ్ ప్యాకెట్ కోసం బయటకి వెళ్లాడు. ఇదే సమయంలో ఆడుకుంటూ.. ఇంటి సమీపంలో ఉండే ఇంట్లోకి ప్రవేశించాడు. అక్కడ మూతలేని నీటి సంపులో ప్రమాదవశాత్తు పడిపోయాడు. పలుచోట్ల వెతికిన చిన్నారి తల్లిదండ్రులు శనివారం సాయంత్రం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆదివారం ఉయదం అనిరుధ్ సంపులో పడిపోయి మృతి చెందిన విషయం తెలుసుకొని కుప్పకూలిపోయారు. కేసు దర్యాప్తులో ఉందని ఎస్సై రాఘవేందర్ తెలిపారు.

ఇంట్లోకి చొరబడేందుకు యత్నం



- చితకబాది పోలీసులకు అప్పగించిన స్థానికులు
- మతిస్థిమితం లేకపోవడంతో ఆస్పత్రికి తరలింపు

జీడిమెట్ల: ఇంటిగేటు తీసుకుని లోపలికి వచ్చి తలుపులు తట్టిన ఓ వ్యక్తిని స్థానికులు పట్టుకుని చితకబాది పోలీసులకు అప్పగించిన ఘటన జీడిమెట్ల పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం.. సుభాష్‌నగర్ డివిజన్ ఎస్ఆర్ నాయక్‌నగర్‌లో లక్ష్మినారాయణ అనే వ్యక్తి అతడి కుటుంబంతో కలిసి ఉంటున్నాడు. ఆదివారం తెల్లవారు జామున 4గంటల ప్రాంతంలో తలుపుల గ్రిల్స్‌ను కొడుతున్నట్లుగా శబ్దం రావడంతో లక్ష్మినారాయణ ఇంటి తలుపులు తీయగా ఓ వ్యక్తి ఇంట్లోకి చొరబడేందుకు యత్నించాడు. లక్ష్మినారాయణ ఆ వ్యక్తిని బయటకు తోసేసి తలుపులు వేసి చుట్టు పక్కల వారికి ఫోన్ చేశాడు. వెంటనే అందరూ బయటకు వచ్చి పారిపోయేందుకు యత్నిస్తున్న అతడ్ని పట్టుకున్నారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించగా వారు అతడ్ని స్టేషన్‌కు తీసుకెళ్లి మతిస్థిమితం లేని వ్యక్తిగా గుర్తించారు. ఆస్పత్రిలో చికిత్స చేయించి మానసిక ఆస్పత్రికి తరలించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

వంట చేయలేదని వదినను హత్య చేసిన మరిది

చాంద్రాయణగుట్ట: వంట చేయలేదన్న ఆగ్రహంతో వదిన తలపై ఫ్యాన్‌తో దాడి చేసి హత్య చేసిన ఘటన ఫలక్‌నుమా పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం జరిగింది. ఎస్సై నరేందర్ తెలిపిన వివరాల ప్రకారం... ఫలక్‌నుమా సంజయ్‌గాంధీనగర్‌కు చెందిన రహీమున్నీసా(33), ఇసాముద్దీన్‌లు దంపతులు. వీరికి నలుగురు పిల్లలు సంతానం. కాగా ఐదారు నెలల క్రితం భర్తను వదిలేసిన రహీమున్నీసా తన మరిది ఖయాముద్దీన్(30)తో కలిసి సహజీవనం చేస్తోంది. చికెన్ దుకాణంలో పనిచేసే ఖయాముద్దీన్ శనివారం అర్ధరాత్రి ఇంటికి వచ్చి వంట చేయలేదంటూ రహీమున్నీసాతో గొడవకు దిగాడు. ఈ క్రమంలోనే వారి మధ్య వాగ్వాదం పెరగడంతో ఆగ్రహానికి గురైన ఖయూముద్దీన్ అక్కడే రిపేరింగ్‌కు ఉన్న ఫ్యాన్ గడ్డతో వదిన తలపై బాదాడు. తీవ్ర గాయాలతో అపస్మారక స్థితికి చేరుకున్న ఆమెను వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందింది. మృతురాలి సోదరుడు మహ్మద్ రఫీక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఖయాముద్దీన్‌పై హత్య కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

విద్యుదాఘాతంతో విద్యార్థి మృతి



చైతన్యపురి: చెట్టుకొమ్మపై చిక్కుకున్న ఇయర్ ఫోన్లను తీస్తుండగా విద్యుత్ షాక్ గురై ఓ విద్యార్థి మృతిచెందిన ఘటన సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ జయరాం తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మంకు చెందిన గంగా శ్రీనివాసరాం కుమారుడు రవీందర్(30) కొన్నాళ్ల క్రితం నలుగురు స్నేహితులతో నగరానికి వచ్చాడు. ఎంబీఏ పూర్తి చేసి పోటీ పరీక్షలకు కోచింగ్ తీసుకుంటూ దిల్‌సుఖ్‌నగర్ గౌతంనగర్‌లోని ఓ ఇంట్లో రెండో అంతస్తులో స్నేహితులతో కలిసి ఉంటున్నాడు. ఆదివారం మధ్యాహ్నం తన ఇయర్ ఫోన్లు చెట్టుమీద పడ్డాయి. బాల్కనీ నుంచి ఇనుప రాడ్‌తో తీయటానికి ప్రయత్నించగా విద్యుత్ వైర్లకు తగిలింది. దీంతో రవీందర్ అక్కడికక్కడే మృతి చెందగా బాల్కనిలో నిలబడి ఉన్న అతని స్నేహితులు మురళి, మన్మదరావులు కూడా షాక్‌కు గురై గాయపడ్డారు. మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించి, గాయపడ్డ ఇద్దరిని ఆసుపత్రికి తరలించారు. మురళి పరిస్థితి విషమంగా ఉందని, మన్మదరావుకు ప్రమాదం లేదని డాక్టర్లు చెప్పినట్లు ఎస్ఐ తెలిపారు.

అత్తింటి వేధింపులు తాళలేక గృహిణి ఆత్మహత్య



కుషాయిగూడ: అత్తింటి వేధింపులు తాళలేక ఓ గృహిణి ఆత్మహత్యకు పాల్పడి మృతిచెందిన ఘటన ఆదివారం కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. యాదాద్రి జిల్లా బొమ్మలరామారం మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన గడ్డం అనురాధకు కాప్రా గాంధీనగర్‌కు చెందిన కృష్ణతో 2010లో వివాహం జరిగింది. కొంత కాలం పాటు వారి జీవితం ఆనందంగా సాగింది. పెళ్లి జరిగి ఏడు సంవత్సరాలైనా వారికి సంతానం కలగలేదు. ఈ క్రమంలో భర్త, అత్తమామల వేధింపులు మొదలయ్యాయి. వేధింపులు తాళలేక ఇంట్లో చీరతో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలిసిన పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఆధారాలు, కుటుంబ సభ్యుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించిన పోలీసులు మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

టీపీసీసీ అధికార ప్రతినిధిగా దోడ శ్రీనివాస్‌రెడ్డి



సాక్షి, సిటీబ్యూరో: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధిగా యాదాద్రి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండలం గుజ్జ గ్రామానికి చెందిన దోడ శ్రీనివాస్‌రెడ్డి నియామకంపై ఆయన అనుచరులు సంబురాలు చేసుకున్నారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణతో పనిచేసి పార్టీని తెలంగాణాలో అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషిచేస్తానన్నారు.

భావితరాలకు దిక్సూచి 'మర్లబడ్డ మొగిలిచర్ల'



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రాష్ట్ర మంత్రి టీ. హరీశ్‌రావు, సాక్షి ఈడీ రామచంద్రమూర్తి, ఘంటా చక్రపాణి, అల్లం నారాయణ, పొత్తూరి, మల్లేపల్లి, గోరటి వెంకన్న, పుస్తక రచయిత జకీర్ తదితరులు

జూబ్లీహిల్స్: వామపక్ష తీవ్రవాదం నుంచి మలిదశ తెలంగాణా ఉద్యమం చివరి దశ, పార్లమెంట్‌లో బిల్లు పెట్టే వరకు పత్యక్షసాక్షిగా ఉన్న సీనియర్ పాత్రికేయులు ఎస్‌కే జకీర్ తన సుదీర్ఘ పాత్రికేయ అనుభవాలను పుస్తకం రూపంలో తీసుకు రావడం అభినందనీయమని, ఆయన రాసిన పుస్తకం భావి తరాలకు ఒక చరిత్రగా ఉపయోగపడుతుందని రాష్ట్ర భారీ నీటిపారుదలశాఖ మంత్రి టీ.హరీశ్ రావు అన్నారు. బేగంపేటలోని పర్యాటక భవన్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో జకీర్ రచించిన ' మర్లబడ్డ మొగిలిచర్ల' పుస్తకాన్ని మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీతి నిజాయితీలకు నిలువుటద్దంగా ఉన్న జకీర్ చక్కటి పుస్తకం తెచ్చారని ప్రశంసించారు. సాక్షి ఎడిటోరియల్ డైరెక్టర్ కే.రామచంద్రమూర్తి మాట్లాడుతూ.. 1970–80 దశకాల్లో నక్సల్ ఉద్యమం, నిర్బంధం, తీవ్ర అణచివేత, సంక్లిష్ట పరిస్థితుల్లో కూడా స్వేచ్ఛగా వృత్తి జీవితం నిర్వహించే అవకాశం ఉండేదని, అది పాత్రికేయులకు ఒక స్వర్ణయుగమన్నారు. తన అనుభవాలను సూటిగా, నిర్భీతిగా పుస్తకంలో రాశారని ప్రశంసించారు. సీనియర్ పాత్రికేయుడు పొత్తూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జకీర్ దేశమంతా తిరుగుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హెలికాప్టర్ ప్రమాదం సహా పలు సంచలన సంఘటనలను అద్భుతంగా రిపోర్ట్ చేశారని ప్రశంసించారు. టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ వాస్తవిక సంఘటనలను చాలా ధైర్యంతో పుస్తకంలో పొందుపరచారన్నారు. ప్రెస్ అకాడమి చైర్మన్ అల్లం నారాయణ మాట్లాడుతూ తెలంగాణ సాధనకు కేసీఆర్ రాజకీయ పార్టీ పెట్టబోతున్న విషయం అందరికంటే ముందుగా పసిగట్టి వార్త రాసిన జకీర్ ఉద్యమంలో కూడా భాగస్వామిగా మారారన్నారు. పాత్రికేయులు దేవులపల్లి అమర్ మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా పాత్రికేయ వృత్తి ఎన్ని మార్పులకు గురైందో , వామపక్ష ఉద్యమ కాలంలో ఎంత నిర్బంధం, వేధింపుల మధ్య పనిచేసే పరిస్థితులు ఉండేవో వివరించారు. రచయిత జకీర్ మాట్లాడుతూ తనకు పుస్తకరచనకు ప్రేరణగా నిలిచిన మంత్రి హరీశ్ రావు, కుటుంబసభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కవి గోరటి వెంకన్న , మల్లేపల్లి లక్ష్మయ్య, సీనియర్ ఫోటోగ్రాఫర్ రవీందర్‌రెడ్డితో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఘనంగా మదర్ థెరిసా జయంతి

కొణిజేటి రోశయ్య



మదర్ థెరిసా పురస్కార గ్రహీతలతో కొణిజేటి రోశయ్య

నాంపల్లి: మదర్ థెరిసా 107వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకలను హెల్త్‌కేర్ ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నాంపల్లి పబ్లిక్ గార్డెన్‌లోని నందమూరి తారక రామారావు కళామందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తమిళనాడు రాష్ట్ర మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో నిష్ణాతులైన పలువురికి సత్కారం చేశారు. అనంతరం మదర్ థెరిసా చేసిన సేవలను కొణిజేటి రోశయ్య విశ్లేషించారు. థెరిసాను స్ఫూర్తిగా తీసుకొని సమాజసేవకు పునరంకింతం కావాలని పిలుపునిచ్చారు. అవార్డులు తీసుకున్నవారు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని, దేశానికి, తల్లిదండ్రులకు ఖ్యాతిని తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ చీఫ్ విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ... హెల్త్‌కేర్ ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సంస్థ ఏ కార్యక్రమం చేపట్టినా విలక్షణంగా చేస్తుందన్నారు. మదర్ థెరిసా జయంతిని పురస్కరించుకొని సమాజ సేవలో భాగమైన వారిని గుర్తించి పురస్కారాలను అందజేయడం ఎంతో సముచితంగా ఉందన్నారు. కార్యక్రమంలో పి.సురేష్, సినీ నటులు జెన్ని, ప్రముఖ సంఖ్యాశాస్త్ర ప్రావీణ్యులు దైవజ్ఞశర్మ, నిర్వాహకులు చంద్రశేఖర్, హరినాథ్, మోహనకృష్ణ, కృష్ణవేణి, పాయల్‌శర్మ తదితరులు పాల్గొన్నారు. సభా ప్రారంభంలో డాక్టర్ నిర్మల విశ్వేశ్వరరావు బృందం ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యాలు అలరింపజేశాయి.

నిమ్స్‌లో మాక్ డ్రిల్





పంజగుట్ట: విపత్తులు సంభవించినప్పుడు, ప్రమాదాలు జరిగినప్పుడు, అత్యవసర సమయాల్లో ప్రజలు, అత్యవసర సేవలు అందించే వైద్యులు ఎలా స్పందించాలి..? అనే అంశాలపై ఆదివారం నిమ్స్ ఆసుపత్రి అత్యవసర విభాగం వద్ద మాక్ డ్రిల్ నిర్వహించారు. ఎన్‌డీఆర్‌ఎఫ్, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎమర్జెన్సీ మెడికల్ సైన్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బాబు దాడి జరిగిన సమయంలో క్షతగాత్రులు ప్రాణపాయ స్థితిలో ఉన్న క్రమంలో ఎన్‌డీఆర్‌ఎఫ్ టీమ్ ఘటనా స్థలానికి చేరుకుని బాధితులను రక్షించడం, పేలుళ్లు జరిగిన ప్రాంతాల్లో కెమికల్ రేడియేషన్ పరికరాలను పరీక్షించడం, గాయపడ్డ వారిని స్ట్రచర్లలో తరలించి అత్యవసర వైద్యసేవలు అందించడం వంటి ప్రదర్శన నిర్వహించారు. ఎన్‌డీఆర్‌ఎఫ్ క్యాప్టెన్ ఆర్‌బీ చౌదరీ నేతృత్వంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. మాక్ డ్రిల్‌ను ఎమర్జెన్సీ హెచ్‌ఓడీ డాక్టర్ ఆశీమా, డీన్ సుభాష్‌కౌల్ పర్యవేక్షించారు. ఐఐఈఎంఎస్ జీఎం డాక్టర్ గిరీశ్, బ్రాంచ్ మేనేజర్ బీఎన్‌ఆర్ మహావీర్, డాక్టర్ రాఘవేంద్ర, డాక్టర్ అవినాశ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు 2శాతం రిజర్వేషన్లు





మాట్లాడుతున్న రాష్ట్ర శాట్స్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, సదస్సులో ప్యానలిస్టులు

రాయదుర్గం: తెలంగాణ రాష్ట్రంలో క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ, క్రీడాకారులను ప్రోత్సహించడం, వారికి 2 శాతం రిజర్వేషన్లు కల్పించడం జరుగుతోందని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ఆగస్ట్ ఫెస్ట్‌లో భాగంగా ఆదివారం స్పోర్ట్స్ ఫెస్ట్ నిర్వహించారు. వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత క్రీడలకు బడ్జెట్‌లో రూ.150 కోట్లను కేటాయించడం జరిగిందన్నారు. త్వరలో హైదరాబాద్ నగరంలో నేషనల్ సైక్లింగ్ సీనియర్ పోటీలు, వాలీబాల్ నేషనల్స్ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పర్వతారోహకురాలు, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థిని పూర్ణామాలవత్ మాట్లాడుతూ 2018 జూన్ నాటికి ప్రపంచంలోని ఏడు ఖండాలలో అత్యంత ఎత్తయిన పర్వతాలను అధిరోహించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఫిజికల్ లిటరసీ డే నిర్వహకులు విశాలరెడ్డి, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ కన్సల్టెంట్ వ్యవస్థాపకులు జితేంద్ర జోషి, ఫెచ్ హైదరాబాద్, ఆదిదాస్ డైరెక్టర్ హృషికేష్, ఎఫ్‌సి పుణె కోచ్ ప్రద్యూమ్‌రెడ్డి, ఆంజిలియన్ మేనేజ్‌మెంట్ గ్రూప్ సీసీఓ నిఖిల్ శర్మ, ఆర్కిటెక్ట్ జయభారతి, మిస్టర్ ఇండియా అక్షయ్, కార్తీక్, పర్వతారోహకులు పూర్ణామాలవత్, శేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ తొలగింపు

బంజారాహిల్స్: మహిళా ఉద్యోగిని వేధింపుల కేసు ఎదుర్కోవడంతో పాటు సీఎం సహాయ నిధి దుర్వినియోగానికి పాల్పడ్డాడనే కారణంతో బంజారాహిల్స్‌లోని ప్రతిష్టాత్మక బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి అండ్ రీసర్చ్ ఇనిస్టిట్యూట్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సీహెచ్ సత్యనారాయణను పదవి నుంచి తొలగిస్తూ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఆయన స్థానంలో డాక్టర్ కల్పనా రఘునాథ్‌ను ఇన్‌చార్జ్ మెడికల్ సూపరింటెండెంట్‌గా నియమించారు. రెండు రోజులక్రితం సత్యనారాయణను పదవి నుంచి తొలగిస్తున్నట్లు నిర్ణయం తీసుకోవడం ఆస్పత్రి వర్గాల్లో సంచలనం సృష్టించింది. ఇక్కడ పనిచేస్తున్న మహిళా ఉద్యోగినిపై అనుచితంగా ప్రవర్తించారనే కారణంతో ఆమె న్యాయస్థానాన్ని ఆశ్రయించడం, కోర్టు సూచనల మేరకు బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో ఆయనపై కేసు నమోదు కావడం ఒక కారణంగా పేర్కొంటున్నారు. అంతేగాకుండా సీఎం సహాయనిధి కింద వచ్చిన నిధుల్లో కూడా రూ.1.28 కోట్లు దుర్వినియోగం అయినట్లు ఆరోపనలు రావడంతో బిల్లింగ్ సెక్షన్ నుంచి ఇద్దరు ఉద్యోగులను తొలగించి మెడికల్ సూపరింటెండెంట్‌పై విచారణ జరుపుతున్నట్లు కూడా రెండో కారణం. అంతేగాకుండా పలువురు ఎన్‌ఆర్‌ఐలు, సంపన్నులు, బడా పారిశ్రామికవేత్తలు ఈ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పేదరోగుల సహాయార్థం ఇస్తున్న విరాళాలు కూడా అర్హులకు కాకుండా అనర్హుల ఖాతాల్లోకి వెళ్లినట్లు కూడా ఇటీవల ఆరోపణలు వెల్లివెత్తాయి. దీంతో పాటు ఆరోగ్యశ్రీ రోగులు ఆ పథకం కింద ఇక్కడ చేరినట్లయితే వారికి రవాణా చార్జీలు ఖచ్చితంగా చెల్లించాల్సి ఉండగా చాలావరకు ఇవ్వడం లేదని తేలింది. అలాగే ఆరోగ్యశ్రీ కార్డు కింద రోగులు ఇక్కడ చేరకముందే పరీక్షలు చేయించుకుంటే పథకం వర్తించిన తర్వాత ఆ ఖర్చులన్నీ ఆరోగ్యశ్రీలోనే జమచేయాల్సి ఉండగా అంతకుముందు చేయించుకున్న పరీక్షలకు సంబంధించిన బిల్లులు వసూలు చేసినట్లు సమాచారం. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని ఏడాది కాలంగా జరుగుతున్న అవకతవకలపై వస్తున్న ఆరోపనలతో ఆయనను తొలగించినట్లు సమాచారం.







గణపతి నిమజ్జన సందడి మొదలైంది. ట్యాంక్‌బండ్ కొత్త కళను సంతరించుకుంది. నగరవాసులు వినాయకులను నిమజ్జనం చేసేందుకు ఆదివారం ట్యాంక్‌బండ్‌కు తరలివచ్చారు.



జనం.. ఘనం

మహాగణపతి దర్శనానికి తరలివచ్చిన భక్తులు • ఒక్కరోజే లక్ష మంది హాజరు



ఖైరతాబాద్ గణపతి సేవలో మంత్రి ఈటల రాజేందర్, నగర కమిషనర్ మహేందర్‌రెడ్డి, కుటుంబసభ్యులు








ఆదివారం రాత్రి 9:30 గంటల సమయంలో మహాగణపతి దర్శనానికి బారులుతీరిన భక్తజనం





బంజారాహిల్స్: చందనం అలంకరణలో శ్రీవిజయగణపతి



ఫిలింనగర్: కైలాస గణపతిగా సకలసిద్ధి విఘ్నేశ్వరస్వామి

అపురూపం
















కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



కనుక్కోండి

కింద ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



మీకు తెలుసా?



జింకలు పుట్టిన అరగంటకే నడుస్తాయి



డైనోసార్లు భూమ్మీద 150 మిలియన్ సంవత్సరాలు బతికాయి

నాన్నా చెప్పవా?

ఎక్స్‌రే టెలిస్కోపులు దేనికోసం ఉపయోగిస్తారు


కాంతితాలూకు విభిన్న రూపాలలో కేవలం మన కంటికి కనిపించే కాంతి మాత్రమేగాక రేడియో తరంగాలు, సూక్ష్మతరంగాలు, పరారుణ కాంతి, అతినీలలోహిత కాంతి, ఎక్స్-కిరణాల కాంతి, గామా కిరణాల కాంతి ఉన్నాయి. విశ్వంలోని వివిధ ఖగోళ పదార్థాల ధర్మాలను, వాటి ఉష్ణోగ్రతలనుబట్టి వేర్వేరు రకాలకు చెందిన కాంతి వాటి నుంచి ఉద్గారమవుతుంది. ఉదాహరణకు సున్నా డిగ్రీ సెల్సియస్ కన్నా కొన్ని వందల డిగ్రీలు తక్కువ ఉష్ణోగ్రతతో ఉండే వస్తువుల నుంచి చాలా తక్కువ శక్తితో కూడిన రేడియో, ఇంకా



మైక్రోవేవ్ కాంతి కణాలు విడుదలవుతుంటాయి. సున్నా డిగ్రీ కన్నా ఎగువన కొన్ని వందల డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే వస్తువులనుంచి ఎక్కువగా పరారుణ కాంతి విడుదలవుతుంటుంది. లక్షలాది డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే ఖగోళ రాశుల నుంచి వెలువడే శక్తి ప్రధానంగా ఎక్స్-రే కిరణాల వంటి వాటి రూపంలో ఉంటుంది. ఉదాహరణకు నక్షత్ర మండలాల్లో చోటుచేసుకునే భారీ విస్ఫోటనాలు, తీవ్రంగా ఉండే అయస్కాంత క్షేత్రాలు, అతి శక్తివంతమైన గురుత్వాకర్షణ క్షేత్రాలు, న్యూట్రాన్ తారలు, కృష్ణ బిలాలు (బ్లాక్ హోల్స్) ఎక్స్-రే కిరణాల వంటి శక్తినే ఎక్కువగా విడుదల చేస్తుంటాయి. అయితే ఈ తరహా కాంతిని మనం మామూలు టెలిస్కోపులతో గ్రహించి, విశ్లేషించడానికి వీలు కాదు. మనకంటికి కనపించే కాంతి దర్పణాలపై పడినప్పుడు పరావర్తనం చెందితే, ఎక్స్-రే కిరణాలు మాత్రం అందులోంచి చొచ్చుకుని ముందుకు సాగిపోతాయి. అందుకని విశ్వంలోని సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ఎక్స్ కిరణాలను సేకరించి, ఆయా ఖగోళ పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొనేందుకు మామూలు టెలిస్కోపులకు బదులుగా ప్రత్యేకంగా రూపొందించే ఎక్స్-రే టెలిస్కోపులను ఉపయోగిస్తారు.

దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



గుర్తించండి


కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

mango
onion
ladder
bamboo
peanut
lolipop
compost
apricot


e	u	t	u	n	a	e	p	l
e	e	f	e	z	i	t	r	o
t	j	p	s	j	u	o	e	l
s	r	o	t	s	g	c	d	i
o	k	n	s	j	w	i	d	p
p	a	i	z	o	e	r	a	o
m	w	o	b	f	s	p	l	p
o	e	n	o	g	n	a	m	v
c	c	b	a	m	b	o	o	o

నీడను గుర్తించండి

కింద ఇచ్చిన 5 నీడల్లో పైన ఉన్న డైనోసార్ అసలైన నీడ ఏదో గుర్తించండి



కింద ఇచ్చిన చేప బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి






రాంపల్లి గ్రామంలో...


నాగారం గ్రామంలో పూజలు చేస్తున్న సర్పంచ్ చంద్రారెడ్డి


రాంపల్లి గ్రామంలో అన్నదాన కార్యక్రమం

జై జై గణేశా


మేడ్చల్ జోన్ పరిధిలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ప్రజలు భక్తి శ్రద్ధలతో ప్రజలు గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గల్లీ గల్లీలో ఏర్పాటు చేసిన వినాయకులను చూసేందుకు వచ్చే ప్రజలతో సందడిగా మారాయి. విద్యుత్ దీపకాంతులతో మండప పరిసరాలు కళకళలాడుతున్నాయి. – మేడ్చల్ జోన్ బృందం


శామీర్‌పేట్ మండలంలో


అక్బర్జాపేట్‌లో గణపతి హోమం చేస్తున్న సర్పంచ్


ఘట్‌కేసర్‌లో జరిగిన అన్నదానంలో టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు


ఇస్మాయిల్‌ఖాన్‌గూడలో జరిగిన అన్నదానంలో మాజీ వైఎస్ఎంపీపీ అచ్చినినర్సింహ



గుండ్లపోచంపల్లిలో.. పూజలో ఎంపీ మల్లారెడ్డి


మాణిక్యనగర్‌లో పూజల్లో పాల్గొన్న భక్తులు


మల్లారెడ్డినగర్‌లో పూజల్లో పాల్గొన్న విదేశీయులు


ఘట్‌కేసర్‌టౌన్‌లో...






కొంపల్లిలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్, ఎంపీపీ కవిత


అలరించిన చిన్నారుల ప్రదర్శనలు


మార్కండేయనగర్‌లో పూజల్లో పాల్గొన్న అనిల్


మాజీ ఎమ్మెల్సీ జ్ఞానేశ్వర్‌ను సన్మానిస్తున్న స్థానికులు


నిజాంపేటలో నిర్వహించిన పూజలో కె. శ్రీనివాసరెడ్డి

నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన జేసీ


రాంపల్లి పాత చెరువు వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న జేసీ ధర్మారెడ్డి

కీసర: గణేశ్ ఉత్సవాల సందర్భంగా జిల్లా పరిధిలోని వివిధ చెరువుల వద్ద వినాయక విగ్రహాల నిమజ్జనానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేశామని జిల్లా జాయింట్ కలెక్టర్ ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రాంపల్లి పాతచెరువును తహసీల్దార్ వెంకట ఉపేందర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులతో కలిసి సందర్శించారు. ఈసీఐఎల్, చర్లపల్లి, నాచారం, కుషాయిగూడా, కీసర పలు ప్రాంతాల విగ్రహాలను ఇక్కడే నిమజ్జనం చేస్తారని వారు తెలిపారు. చెరువు వద్ద 10 రోజుల వరకు పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు. సోమవారం నుంచి చెరువు వద్ద క్రేన్‌ను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. జేసీ వెంట సీఐ సురేందర్‌గౌడ్, ఎస్సైలు రాములు, రవీందర్, సర్పంచ్ మునిగంటి జ్యోతిసురేశ్, ఉపసర్పంచ్ మహిపాల్‌రెడ్డి తదితరలు పాల్గొన్నారు.

హరితహారంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి


దమ్మాయిగూడా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ అనురాధ

కీసర: పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన హరితహారంలో భాగంగా మొక్కలను నాటేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని దమ్మాయిగూడా గ్రామ సర్పంచ్ పాండాల అనురాధగౌడ్ అన్నారు. ఆదివారం గ్రామంలో క్రాంతికిన్ స్కూల్, ఎల్ఎన్ఆర్ కాలనీ అసోషియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో క్రాంతి సంస్థ అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి, ప్రిన్సిపల్ కళ్యాణి, డైరెక్టర్స్ పీఎస్‌రెడ్డి, లావణ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలి

టీఆర్ఎస్ జవహర్‌నగర్ అధ్యక్షుడు రెడ్డిశెట్టి శ్రీనివాస్


పూజలో పాల్గొన్న ఉపసర్పంచ్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, వెంకటేశ్‌గౌడ్

జవహర్‌నగర్: మోహన్‌రావు కాలనీలోని వినాయక మండపంలో ఆదివారం టీఆర్ఎస్ జవహర్‌నగర్ అధ్యక్షుడు ఉప సర్పంచ్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని ప్రార్థినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కారింగుల వెంకటేశ్‌గౌడ్, మోహన్ రావు, కాలనీవాసులు వెంకటేశ్, పరశురాములు, బాబు, శ్రీనివాస్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ సంతకాల సేకరణ


ఎల్లంపేట్‌లో సంతకాలు సేకరిస్తున్న మహిళా కాంగ్రెస్ నాయకులు

మేడ్చల్‌రూరల్: చట్ట సభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ అమలు అయ్యేలా ఉభయ సభల్లో బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని ఎల్లంపేట్ గ్రామంలో మహిళా కాంగ్రెస్ నేతలు సంతకాల సేకరణ చేపట్టారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామంలో పర్యటించి మహిళల నుంచి సంతకాల సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కోటి సంతకాల సేకరణ పూర్తి చేసి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించి మహిళా బిల్లు అమలుపై ప్రభుత్వంపై ఒత్తిడి పెంచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నాగరాజుగౌడ్, నాయకులు బాలేశ్, శ్రీనివాస్‌గౌడ్, లత, పద్మ, అనిత, రోజారాణి, నాగలక్ష్మి, దీపిక, రజిత, కళావతి, తదితరులు పాల్గొన్నారు.

మండపాల సెట్టింగ్స్ అదుర్స్

వినాయక చవితి సందర్భంగా ఘట్‌కేసర్ పట్టణంలో పలు యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాలు ఆకుట్టుకుంటున్నాయి. రంగుల రంగుల విద్యుత్ దీపకాంతులతో వీధులన్నీ కళకళలాడుతున్నాయి. ఈ భారీ సెట్టింగ్‌లను చూసేందుకు పరిసర ప్రాంతాల ప్రజలు వస్తున్నారు.

–ఘట్‌కేసర్ టౌన్


ఆర్‌కే యూత్ వినాయక మండపం


స్వామి వివేకానంద యువజన సంఘం మండపం


ఘట్‌కేసర్‌టౌన్‌లో శివాస్ హాస్టల్ గణేశ్ మండపం

రాజకీయం వ్యాపారంగా తయారైంది


కరపత్రంతో ఏబీపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వేముల కృష్ణ, తదితరులు

ఘట్‌కేసర్: అంబేద్కర్ ఆశయ సాధనకు తమ పార్టీ అవిర్భావించిందని అభివృద్ధి భారత్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వేముల కృష్ణ అన్నారు. మండలంలోని ఏదులాబాద్‌లో ఆదివారం గన్నుమల్లు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రాజ్యాంగ మౌళిక సూత్రాలైన స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావం అనే నియమాలు దేశంలో ఇప్పటి వరకు అణగారిన వర్గాలకు అందడం లేదన్నారు. దేశ జనాభాలో అత్యధికులైన బీసీ, ఎంబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు అభివృద్ధి అందని ద్రాక్షగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలు వ్యాపార మార్గాలుగా మారాయన్నారు. అంబేద్కర్ కలలను అడ్డుకుంటున్న వారిని వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. సమావేశంలో ప్రధానకార్యదర్శి నర్సింగ్‌రావు మాట్లాడుతూ.. దళితులు ఐక్యమైతే అధికారం దగ్గరవుతుందన్నారు. ఈ సందర్భంగా పార్టీ కర పత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ ఒగ్గు నరసింగ్‌రావు, మహిళ అధ్యక్షురాలు గీత, ఉప్పల్ ప్రధాన కార్యదర్శి మల్లీశ్వర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గన్నుమల్లు శ్రీనివాస్, సామాలేటి సంతోష్, ఎడ్ల వెంకట్ పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనయే ధ్యేయం


శంకుస్థాపనలు చేస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే వివేకానంద్, ఎంపీపీ కవిత

దుండిగల్: గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడమే తమ ధ్యేయమని ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. ఆదివారం బౌరంపేట గ్రామంలో రూ. 40 లక్షలతో వైకుంఠ ధామం, డంపింగ్ యార్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సర్పంచ్ కొమ్ము మంగమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. జెడ్పీహెచ్ఎస్‌లో మానవ సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరంలో వీరు పాల్గొన్నారు. అదే విధంగా హరితహారం కార్యక్రమం నిర్వహించారు. డబుల్ బెడ్ రూం పనులను పరిశీలించారు. భూ నిర్వాసితులతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ సన్న కవిత, ఎంపీడీవో అరుణ, బౌరంపేట శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు. అదే విధంగా ఎమ్మెల్యే వివేకానంద్ కుత్బుల్లాపూర్ డివిజన్ గణేశ్‌నగర్ అమ్మ భగవాన్ ఆలయం వద్ద వర్షం దాటికి కూలిన గోడను పరిశీలించారు. డీసీ సుధాం శ్, ఈఈ రాజ్‌కుమార్, మాజీ కార్పొ రేటర్ గౌరీష్ తదితరులు ఉన్నారు.

నిమజ్జనోత్సవం

శామీర్‌పేట్: మండలం తూంకుంట గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన గణనాథుడిని ఆదివారం పెద్ద చెరువులో నిమజ్జన చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎద్దునాగేశ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. అనంతరం శామీర్‌పేట్ పెద్ద చెరువులో నిమజ్జనంచేశారు.

నూతన కమిటీ ఏర్పాటు

శామీర్‌పేట్: శామీర్‌పేట్ మండల కేంద్రం గీత పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షుడుగా సత్యనారాయణ, ఉపాధ్యక్షుడులు కృష్ణా, గణేశ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీరాములు, సహాయకార్యదర్శి పవన్, కోశాధికారి వెంకటేశ్, కార్యవర్గ సభ్యులు అనిల్, నరేంద్ర, శ్రీకాంత్, బాలకృష్ణ, నాగారాజులను ఎన్నుకున్నామని గీత సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిలు తెలిపారు.

కల్వర్టుకు మరమ్మతులు



ఘట్‌కేసర్ టౌన్: పట్టణంలోని మాధవరెడ్డి రైల్వే వంతెన సమీపంలోని కల్వర్టుకు మరమ్మతులు చేశారు. ఈడబ్ల్యూఎస్ కాలనీ, బాలాజీనగర్, గాంధీనగర్ తదితర కాలనీల వచ్చే మురుగు, వర్షంనీరు ఈ కల్వర్టు గుండానే వెళ్తాయి. కల్వర్టు పైపులు చిన్నవి కావడంతో తరచూ నీరు సాఫీగా వెళ్లడంలేదు. దీంతో ఆదివారం జేసీబీ సహాయంతో పెద్ద పైపులు వేసి కల్వర్టుకు మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ అబ్దసాని యాదగిరి, ఎంపీటీసీ బేతాల నర్సింగ్‌రావ్, పంచాయతీ సభ్యుడు దేవేందర్ ముదిరాజ్, సురేశ్, శ్రీనివాస్ పనులను పర్యవేక్షించారు.

వ్యవసాయాధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

ఘట్‌కేసర్: మండలంలోని రైతు సంఘాల ఏర్పాటు విషయంపై ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వ్యవసాయాధికారులతో ఆదివారం సమీక్ష నిర్వహించారు. మండలంలోని ప్రతాప్‌సింగారంలోని ఎమ్మెల్యే నివాసంలో నిర్వహించిన ఈ సమావేశంలో అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ప్రతి 15 మందికి రైతు సంఘాలను ఏర్పాటు చేయాలన్నారు. అందులో ఒకరు సంఘం సమన్వయకర్తగా ఉంటారన్నారు. వారంతా కలిసి మండల కమిటీని ఎన్నుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండారి శ్రీనివాస్, జడ్పీటీసీ మంద సంజీరెడ్డి, మేడ్చల్ ఏడీఓ శోభరాణి, మండల వ్యవసాయాధికారి శ్రీవాణి, శైలజ, కవిత, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొండల్‌రెడ్డి, బొక్క ప్రభాకర్‌రెడ్డి, రవికాంత్, విష్ణు, భాస్కర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
హైదరాబాద్ | సోమవారం | ఆగస్టు | 28 | 2017

Portal Updates:
www.sakshieducation.com
→ IBPS PO & RRBs Officers Material and Online Practice Tests
→ IB ACIO Success tips, Material, Solved Papers & Online Tests
→ UPSC: CDS Exam (II) 2016 Final Result Released

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

భూమధ్యరేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఇండియన్ జాగ్రఫీ
ప్రత్యేకం



మాదిరి ప్రశ్నలు

1. న్యూమూర్ దీవులు ఏ ప్రాంతంలో ఉన్నాయి?
   1) మన్నార్ సింధుశాఖ
   2) చిలకా సరస్సు
   3) గంగా-బ్రహ్మపుత్ర డెల్టా
   4) గోదావరి డెల్టా
2. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
   1) ఫిరం దీవులు – కథియవార్ తీరం
   2) నొరా దీవులు – కచ్ తీరం
   3) ఆలియా బెట్ దీవులు – నర్మద, తపతి ముఖద్వారం
   4) ఎలిఫెంటా – కొచ్చిన్ తీరం
3. 'బాలాసోర్' దీవి ఏ ప్రాంతంలో ఉంది?
   1) చిలక సరస్సు 2) కొల్లేరు సరస్సు
   3) పులికాట్ సరస్సు
   4) మన్నార్ సింధుశాఖ
4. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
   i) వైఫిన్ a) మన్నార్ సింధుశాఖ
   ii) సాగర్ b) కథియవార్ తీరం
   iii) పాంబన్ c) కొచ్చిన్ తీరం
   iv) బైసాలా d) గంగాడెల్టా
   1) i-b, ii-c, iii-d, iv-a
   2) i-c, ii-d, iii-a, iv-b
   3) i-b, ii-d, iii-a, iv-c
   4) i-c, ii-a, iii-d, iv-b
5. 'అబ్దుల్ కలాం దీవి' ఏ రాష్ట్రంలో ఉంది?
   1) తమిళనాడు 2) కేరళ
   3) గుజరాత్ 4) ఒడిశా
6. 'కరంజ' దీవి ఏ రాష్ట్రంలో ఉంది?
   1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
   3) మహారాష్ట్ర 4) కర్ణాటక
7. కింది వాటిలో సరికానిది ఏది?
   1) వైడా, డయ్యు దీవులు కచ్ తీరంలో ఉన్నాయి
   2) సాల్‌సెట్టి దీవులు కథియవార్ తీరంలో ఉన్నాయి
   3) సాగర్ దీవులు పశ్చిమ బెంగాల్‌లో ఉన్నాయి
   4) క్రొకడైల్ దీవులు మన్నార్ సింధు శాఖలో ఉన్నాయి
8. 8° చానల్ ఏ దీవి ద్వారా వెళుతోంది?
   1) మినికాయ్ దీవి 2) సుహేలి దీవి
   3) న్యూమూర్ దీవి 4) పాంబన్ దీవి
9. కింది వాటిలో సరికానిది ఏది?
   1) 'డంకన్ పాసేజ్' అనేది దక్షిణ అండమాన్, లిటిల్ అండమాన్ దీవుల మధ్య ఉంది
   2) సుహేలి దీవికి, మినికాయ్ దీవులకు మధ్య 9° చానల్ ఉంది
   3) కోకో దీవికి, అండమాన్ దీవులకు మధ్య 'కోకో చానల్' ఉంది
   4) అమీన్ దీవులు గుజరాత్ రాష్ట్రంలో ఉన్నాయి
10. 'మాజులీ' దీవి ఏ నది మూలంగా ఏర్పడింది?
    1) గంగా 2) కృష్ణా
    3) సింధూ 4) బ్రహ్మపుత్ర
11. 'గల్ఫ్ ఆఫ్ మన్నార్' ఎక్కడ ఉంది?
    1) గుజరాత్‌కు పశ్చిమం వైపు
    2) తమిళనాడుకు తూర్పు వైపు
    3) పశ్చిమబెంగాల్‌కు ఉత్తరం వైపు
    4) ముంబైకి దక్షిణం వైపు
12. మినికాయ్, మాల్దీవులను వేరు చేసే జల మార్గం ఏది?
    1) 9° జలమార్గం 2) 8° జలమార్గం
    3) కోకస్ జలమార్గం
    4) సెయింట్ జార్జెస్ జలమార్గం
13. మినికాయ్ దీవి ఏ ప్రాంతంలో ఉంది?
    1) అండమాన్ 2) నికోబార్
    3) లక్షదీవులు 4) మన్నార్ సింధుశాఖ
14. కింది వాటిలో భారత్, శ్రీలంక మధ్య ఉన్న ద్వీపాలు ఏవి?
    1) ఎలిఫెంటా 2) నికోబార్
    3) రామేశ్వరం 4) సాల్సెట్టి
15. కింది వాటిలో సరైంది ఏది?
    1) లక్షదీవులు 'ప్రవాళ భిత్తిక'లతో ఏర్పడ్డాయి
    2) లక్షదీవుల మొత్తం విస్తీర్ణం 32 చ.కి.మీ.
    3) లక్షదీవుల్లో అతి పెద్ద దీవి 'కచ్చల్' దీవి
    4) లక్షదీవుల్లో జనాభా లేని దీవి – పిట్లీ
16. పాంబన్ దీవి ఏ రెండు దేశాల మధ్య ఉంది?
    1) భారత్, పాకిస్తాన్
    2) భారత్, శ్రీలంక 3) భారత్, బంగ్లాదేశ్
    4) భారత్, మయన్మార్
17. 'కపిలధార' జలపాతం ఏ నదిపై ఉంది?
    1) నర్మద 2) తపతి
    3) కృష్ణా 4) ఇంద్రావతి
18. దేశంలోని జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిలో సరికానిది?
    1) పైకారా జలపాతం – కావేరి నది
    2) కుంతాల జలపాతం – కడెం నది
    3) డుడుమా జలపాతం – వంశధార నది
    4) చిత్రకూట్ జలపాతం – ఇంద్రావతి నది
19. ధువన్‌ధార జలపాతం ఏ నదిపై ఉంది?
    1) మహానది 2) కావేరి
    3) కృష్ణా 4) నర్మద
20. జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
    జలపాతం నదులు
    i) జోగ్ a) సువర్ణరేఖ
    ii) యెన్నా b) కావేరి
    iii) శివసముద్రం c) కృష్ణా
    iv) హుండ్రు d) శరావతి
    1) i-d, ii-a, iii-b, iv-c
    2) i-d, ii-c, iii-b, iv-a
    3) i-d, ii-b, iii-a, iv-c
    4) i-b, ii-a, iii-d, iv-c
21. హుండ్రు జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) మధ్యప్రదేశ్ 2) బిహార్
    3) జార్ఖండ్ 4) కర్ణాటక
22. జలపాతాలు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి సరికానిది ఏది?
    1) ధువన్‌ధార – మధ్యప్రదేశ్
    2) శివసముద్రం – పశ్చిమ బెంగాల్
    3) జొరసొప్పా – కర్ణాటక
    4) చిత్రకూట్ – చత్తీస్‌గఢ్
23. 'తలకోన' జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
    3) కర్ణాటక 4) మహారాష్ట్ర
24. కపిలధార జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) పశ్చిమ బెంగాల్
    2) హిమాచల్‌ప్రదేశ్ 3) మధ్యప్రదేశ్
    4) కర్ణాటక
25. 'గహిర్మాత' బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
    1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
    3) మహారాష్ట్ర 4) కేరళ
26. కింది వాటిలో సరికానిది ఏది?
    1) మెరీనా బీచ్ – తమిళనాడు
    2) మైపాడు బీచ్ – ఆంధ్రప్రదేశ్
    3) కోవలం బీచ్ – మహారాష్ట్ర
    4) గంగాసాగర్ బీచ్ – పశ్చిమ బెంగాల్
27. దేశంలోని బీచ్‌లు, అవి ఉన్న రాష్ట్రాలను జతపరచండి.
    i) అర్జున a) కేరళ
    ii) చెరాయ్ b) గోవా
    iii) శంకరపూర్ c) గుజరాత్
    iv) గోపినాథ్ d) పశ్చిమ బెంగాల్
    1) i-c, ii-d, iii-b, iv-a
    2) i-d, ii-a, iii-b, iv-c
    3) i-c, ii-a, iii-d, iv-b
    4) i-b, ii-a, iii-d, iv-c
28. దిగా బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
    1) తమిళనాడు 2) గోవా
    3) పశ్చిమ బెంగాల్ 4) కర్ణాటక
29. 'జహు' బీచ్ ఏ రాష్ట్రానికి చెందింది?
    1) మహారాష్ట్ర 2) గుజరాత్
    3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్
30. 'బారెన్' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
    1) అండమాన్ దీవులు
    2) నికోబార్ దీవులు
    3) లక్షదీవులు 4) మాల్దీవులు
31. 'రాస్' దీవి ఎక్కడ ఉంది?
    1) గంగా డెల్టా 2) లక్షదీవులు
    3) అండమాన్ దీవులు
    4) ముంబైకి దక్షిణంగా
32. 'వీలర్ ఐలాండ్' ఏ రాష్ట్రానికి చెందింది?
    1) తమిళనాడు 2) కేరళ
    3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్
33. కింది వాటిలో ఏ దీవులను మొదటిసారిగా సూర్యకిరణాలు తాకుతాయి?
    1) సుహేళి దీవులు 2) మినికాయ్ దీవి
    3) కమోటా దీవి 4) కచ్చల్ దీవులు
34. మహారాష్ట్రలోని తీర ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
    1) కొంకణ్‌తీరం 2) కెనరాతీరం
    3) మలబార్ తీరం
    4) కోరమాండల్ తీరం
35. కింది వాటిలో సరికాని జత ఏది?
    1) కెనరాతీరం – కర్ణాటక
    2) మలబార్ తీరం – కేరళ
    3) ఉత్కల్‌తీరం – పశ్చిమ బెంగాల్
    4) సర్కార్‌తీరం – ఆంధ్రప్రదేశ్
36. 'వంగ తీరం' అని ఏ రాష్ట్ర తీర ప్రాంతాన్ని పిలుస్తారు?
    1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
    3) గోవా 4) తమిళనాడు
37. తూర్పు తీరంలో ఆంధ్రప్రదేశ్ తర్వాత అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
    1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
    3) తమిళనాడు 4) పుదుచ్చేరి
38. కింది వాటిలో సరైన జత ఏది?
    1) కళింగ తీరం – ఒడిశా
    2) కోరమాండల్ తీరం – తమిళనాడు
    3) రాణా ఆఫ్ కచ్ తీరం – గుజరాత్
    4) పైవన్నీ సరైనవే
39. 'ఉత్కళ్' తీర మైదానం అని ఏ రాష్ట్ర తీరాన్ని పిలుస్తారు?
    1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
    3) ఆంధ్రప్రదేశ్ 4) తమిళనాడు
40. దేశంలో ఎన్ని రాష్ట్రాలు తీర ప్రాంతాన్ని కలిగి ఉన్నాయి?
    1) 8 2) 9 3) 10 4) 11
41. దేశంలో అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
    1) ఆంధ్రప్రదేశ్ 2) తమిళనాడు
    3) మహారాష్ట్ర 4) గుజరాత్
42. దేశంలో అతి తక్కువ తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
    1) కర్ణాటక 2) కేరళ
    3) గోవా 4) పశ్చిమ బెంగాల్
43. మనదేశంలో 'లాగూన్'లు అత్యధికంగా ఉన్న రాష్ట్రం ఏది?
    1) గుజరాత్ 2) మహారాష్ట్ర
    3) పశ్చిమ బెంగాల్ 4) కేరళ
44. 'ఆలివ్ రిడ్లే' తాబేళ్లకు ప్రసిద్ధి చెందిన చిలక సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
    1) ఒడిశా 2) తమిళనాడు
    3) కేరళ 4) గోవా
45. 'సరస్సుల నగరం' అని దేన్ని పిలుస్తారు?
    1) శ్రీనగర్ 2) ఉదయ్‌పూర్
    3) జైపూర్ 4) అజ్మీర్
46. భారతదేశంలో అతిపెద్ద మంచినీటి సరస్సు ఏది?
    1) సాంబర్ 2) దాల్
    3) లూనార్ 4) ఊలార్
47. భారత్‌లో అతి పొడవైన ఉప్పునీటి సరస్సు ఏది?
    1) సాంబార్ 2) చిలకా
    3) పులికాట్ 4) పుష్కర్
48. లక్షదీవుల్లో దక్షిణంగా ఉన్న దీవి?
    1) రాస్ 2) సుహేళి
    3) పిట్లీ 4) మినికాయ్
49. న్యూమూర్ దీవులు ఏ రెండు దేశాల మధ్య వివాదస్పదమైనవి?
    1) భారత్, మయన్మార్
    2) భారత్, మాల్దీవులు
    3) భారత్, బంగ్లాదేశ్
    4) భారత్, శ్రీలంక
50. భారతదేశ ప్రాదేశిక జలాల పరిధి ఎంత?
    1) 12 నాటికల్ మైళ్లు
    2) 120 నాటికల్ మైళ్లు
    3) 200 నాటికల్ మైళ్లు 4) 12 కి.మీ.
51. భారతదేశ దక్షిణాగ్ర ప్రాంతమైన 'పిగ్మోలియన్ పాయింట్' లేదా 'ఇందిరా పాయింట్' ఎక్కడ ఉంది?
    1) ఉత్తర అండమాన్ దీవులు
    2) లిటిల్ అండమాన్ దీవులు
    3) గ్రేట్ నికోబార్ దీవులు
    4) లక్షదీవులు
52. అండమాన్ నికోబార్ దీవుల రాజధాని 'పోర్టు బ్లెయిర్' ఏ ప్రాంతంలో ఉంది?
    1) ఉత్తర అండమాన్
    2) మధ్య అండమాన్
    3) దక్షిణ అండమాన్
    4) కార్ నికోబార్
53. భూమధ్య రేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి ఏది?
    1) గ్రేట్ నికోబార్ 2) కార్ నికోబార్
    3) దక్షిణ అండమాన్
    4) మధ్య అండమాన్
54. 'నార్కొండం' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
    1) మినికాయ్ దీవులు 2) లక్షదీవులు
    3) ఉత్తర అండమాన్ 4) గ్రేట్ నికోబార్

సమాధానాలు

1) 3	2) 4	3) 1	4) 2	5) 4
6) 3	7) 2	8) 1	9) 4	10) 4
11) 2	12) 2	13) 3	14) 3	15) 3
16) 2	17) 1	18) 3	19) 4	20) 2
21) 3	22) 2	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 3	29) 1	30) 1
31) 3	32) 3	33) 4	34) 1	35) 3
36) 2	37) 3	38) 4	39) 1	40) 2
41) 4	42) 3	43) 4	44) 1	45) 2
46) 4	47) 2	48) 4	49) 3	50) 1
51) 3	52) 3	53) 1	54) 3	

What price should the dealer..



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

Model Questions

Directions (Q.No.1-5): Data related to the number of visitors in two museums (A&B) during 4 day's.

Days	Museum A		Museum B	
	Number of visitors (male+female)	% of male visitors out of the number of visitors	Number of visitors (male+ female)	% of male visitors out of the number of visitors
Monday	190	30%	480	40%
Tuesday	280	40%	188	50%
Wednesday	350	60%	200	60%
Thursday	400	35%	120	75%

1. In Museum A, on Wednesday 30% of male visitors and 70% of female visitors were from school X. What was the number of visitors (male + female) in Museum A from school X on Wednesday?
a) 161 b) 183 c) 181
d) 153 e) 157

2. The number of visitors (male + female) in Museum A and B increased by 50% and 15% respectively from Thursday to Saturday. If the total number of female visitors in Museum A and B together was equal on Thursday and Saturday, what was the total number of male visitors in Museum A and B together on Saturday?
a) 458 b) 438 c) 442
d) 448 e) 452

3. In Museum B, the ratio of female visitors on Tuesday to Friday was 2:3. If female visitors constituted 50% of the number of visitors (male+female) on Friday, what was the number of visitors (male + female) to Museum B on Friday?
a) 288 b) 296 c) 294
d) 282 e) 276

4. In Museum A, what is the difference between the total number of male visitors on Monday and Tuesday together and that on Wednesday and Thursday together?
a) 183
b) 177
c) 185
d) 187
e) 181

5. What is the average number of male visitors in Museum B on Monday, Wednesday and Thursday?
a) 134 b) 188 c) 185
d) 175 e) 184

Directions (Q.No. 6-10): In each of the following questions two equations I and II are given. You have to solve both the equations and Give answer.

a) If $x > y$ b) If $x \le y$
c) If $x < y$ d) If $x \ge y$
e) $x = y$ or relationship between x and y cannot be established

6. I. $14x^2 + 29x - 18 = 0$
II. $8y^2 - 25y - 28 = 0$

7. I. $6x^2 + 23x - 35 = 0$
II. $7y^2 - 9y - 46 = 0$

8. I. $x^2 = 6889$
$y = \sqrt{7142 - 253}$


IBPS
RRB
Special
Quantitative Aptitude

9. I. $6x - 11y = 132$
II. $8x + 9y = 34$


10. I. $6x^2 - 21x + 18 = 0$
II. $7y^2 - 46y - 21 = 0$

Directions (Q.No. 11 - 15): Study the following pie-charts carefully to answer the questions.

The following pie-charts show the regional distribution of aid from DAC member.



Year 2011



Year 2016

11. If the total aid received by all the countries in 2011 and 2016 was Rs. 740 billion and Rs. 1150 billion respectively, then which group of region show the maximum difference between 2016 and 2011?
a) South and Central Asia
b) Unspecified c) Europe
d) South of Sahara
e) Latin America and Caribbean

12. The aids received by South and Central Asia in 2011 and by South of Sahara in 2016 are Rs. 192.4 billion and Rs. 552 billion respectively. What is the difference between the total aid received by them in 2016 and that in 2011? (in Rs. billion)
a) 780 b) 820
c) 815 d) 860
e) 845

13. If Europe gets Rs. 74 billion aid in 2011, then the amount of aid received by South and Central Asia and East Asia and Pacific together is how much percentage less than that by South of Sahara and Middle East and North Africa together in the same year?
a) 31.12% b) 39.82%
c) 24.28% d) 34.28%
e) 36.78%

14. If the ratio of aids received by Unspecified region in 2011 to that in 2016 is 22 : 23 and the Unspecified regions get Rs. 264.5 billion in 2016 then what is the ratio of the aids received by Latin America and Caribbean in 2011 to that in 2016?
a) 1687 : 4025 b) 1683 : 4031
c) 4031 : 1683 d) 4025 : 1686
e) None of these

15. If Middle East and North Africa get Rs. 148 billion in 2011, then the aids received by Unspecified regions is what percent more than that received by South of Sahara?
a) 33.33% b) 23.33%
c) 16.66% d) 24.68%
e) None of these

Directions (Q.No.16-20): What value should come in place of question mark (?) in the following questions?

16. $8.6 \times 4.5 \times 30.2 = ?$
a) 1168.74 b) 1248.24
c) 1186.74 d) 1824.14
e) None of these

17. $\frac{17}{9}$ of 1638 of $\frac{19}{7}$ of $\frac{27}{13} = ?$
a) 12442 b) 18462
c) 19628 d) 17442
e) None of these

18. 25897 − 2434 + 3246 − 2642 = 7456 + ?
a) 26421 b) 15211
c) 16611 d) 14211
e) None of these

19. $23^{2.3} \times 23^{2.6} \times 23^{475.2} = 23^{345 + ?}$
a) 126.1 b) 135.1
c) 145.1 d) 129.1
e) None of these

20. $7\frac{2}{3} + 8\frac{7}{9} + 2\frac{8}{9} + 4\frac{7}{12} = ?$
a) $39\frac{5}{12}$ b) $26\frac{7}{12}$ c) $23\frac{11}{12}$
d) $40\frac{7}{12}$ e) None of these

Key & Solutions

1. Number of (male + female) visitors in Museum A from School X on Wednesday
$= 350 \times \frac{60}{100} \times \frac{30}{100} + 350 \times \frac{40}{100} \times \frac{70}{100}$
= 63 + 98 = 161 ***Ans: a***

2. Total number of visitors in Museum A on Saturday
$= 400 \times \frac{150}{100} = 600$
Total number of visitors in Museum B on Saturday
$= 120 \times \frac{115}{100} = 138$
Now, total number of female visitors in Museum A and B together on Thursday
$= \left(400 \times \frac{65}{100} + 120 \times \frac{25}{100}\right) = 290$
∴Total number of male visitors in Museum A and B together on Saturday = (600 + 138) − 290
= 738 − 290 = 448 ***Ans: d***

3. Number of female visitors on Friday in Museum B = 50% of
$188 \times \frac{3}{2} = \frac{1}{2} \times 188 \times \frac{3}{2} = 47 \times 3 = 141$
Number of (male + female) visitors in Museum B on Friday
∴50% ⟹ 141
∴100% ⟹141×2=282 ***Ans: d***

4. Required difference = (60% of 350 + 35% of 400) − (30% of 190 + 40% of 280) = (210 + 140) − (57 + 112) = 181 ***Ans: e***

5. Required average
$= \frac{40\% \text{ of } 480 + 60\% \text{ of } 200 + 75\% \text{ of } 120}{3}$
$= \frac{192 + 120 + 90}{3} = \frac{402}{3} = 134$
Ans: a

6. $14x^2 - 7x + 36x - 18 = 0$
$(2x - 1)(7x + 18) = 0$
$x = \frac{1}{2}, \frac{-18}{7}$
$8y^2 + 32y - 7y - 28 = 0$
$(y + 4)(8y - 7) = 0$
$y = -4, \frac{7}{8}$
Hence relation cannot be established ***Ans: e***

7. $6x^2 + 30x - 7x - 35 = 0$
$(x + 5)(6x - 7) = 0$
$x = -5, \frac{7}{6}$
$7y^2 + 14y - 23y - 46 = 0$
$(y + 2)(7y - 23) = 0$
$y = -2, \frac{23}{7}$
Hence, relation cannot be established ***Ans: e***

8. I. $x^2 = 6889$
∴ $x = \sqrt{6889} = \pm 83$
II. $y = \sqrt{7142 - 253} = \sqrt{6889} = 83$
Hence $x \le y$ ***Ans: b***

9. I. $6x - 11y = 132$ ——— (i)
II. $8x + 9y = 34$ ——— (ii)
Equation (i) × 4 − (ii) × 3 gives
$24x - 44y = 528$
$24x + 27y = 102$
$-71y = 426$ ∴ $y = -6$
Putting the value of y in equation (i), we get $x = 11$
Hence, $x > y$. ***Ans: a***

10. I. $2x^2 - 4x - 3x + 6 = 0$
$(x - 2)(2x - 3) = 0$
$x = 2, \frac{3}{2}$
$7y^2 - 49y + 3y - 21 = 0$
$(y - 7)(7y + 3) = 0$
$y = 7, \frac{-3}{7}$
Hence, relation can't be established ***Ans: e***

11.

Country	2016	2011	Difference
Latin America & caribbean	11.50× 14 = 161	7.4× 8 = 59.2	101.8
Middle East & North Africa	11.50 × 8 = 92	7.4×10 =74	18
Europe	11.50 × 10 = 115	7.4 × 4 =29.6	85.4
Unspecified	11.50 × 23 =264.5	7.4 × 30 =222	42.5
South of Sahara	11.50 × 24 = 276	7.4 × 25 =185	91
South and Central Asia	11.50 × 15 = 172.5	7.4 × 13 96.2	76.3

Hence the maximum difference is Rs. 101.8 billion ***Ans: e***

12. Required difference
$= \frac{552}{24} \times 100 - \frac{192.4}{13} \times 100 = \text{Rs. } 820$
Ans: b

13. Required % =
$= \frac{(25 + 10) - (13 + 10)}{(25 + 10)} \times 100$
$= \frac{35 - 23}{35} \times 100 = 34.28\%$
Ans: d

14. The aids received by Unspecified region in 2011 = Rs. 253 billion
Required Ratio
$= \frac{\frac{253}{30} \times 8}{\frac{264.5}{23} \times 14} \Rightarrow \frac{67.47}{161}$
$\Rightarrow \frac{1686.75}{4025} \Rightarrow \frac{1687}{4025}$ ***Ans: a***

15. $\text{Req.}\% = \frac{30 - 25}{25} \times 100 = 20\%$ ***Ans: e***

16. 8.6 × 4.5 × 30.2 = 1168.74
Ans: a

17. $\frac{17}{9} \times 1638 \times \frac{19}{7} \times \frac{27}{13} = 17442$ ***Ans: d***

18. 25897 − 2434 + 3246 − 2642 = 7456 + ? Or, ? = 24067 − 7456 = 16611 ***Ans: c***

19. 345 + ? = 2.3 + 2.6 + 475.2
? = 135.1 ***Ans: b***

20. $? = (7 + 8 + 2 + 4)\left(\frac{2}{3} + \frac{7}{9} + \frac{8}{9} + \frac{7}{12}\right)$
$= 21 + \left(\frac{24 + 28 + 32 + 21}{36}\right) = 23\frac{11}{12}$
Ans: c

బుల్లితెర www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.07.30 నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.30 నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.30 నంద్యాల జడ్జిమెంట్
మ.12.00 నంద్యాల జడ్జిమెంట్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.30 పండగ వేళ
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ

GEMINI

07.00 సకల సిద్ధి
07.30 అనుగ్రహం
08.00 శ్రీ ఆంజనేయం
08.30 నాటు వైద్యం
09.00 **జానకి వెడ్స్ శ్రీరామ్ (సినిమా)**
12.00 నువ్వు నాకు నచ్చావ్
12.30 చక్రవాకం
13.00 నందిని
13.30 మొగలిరేకులు
14.00 అమ్మ నేను ఓ అమ్మాయి
14.30 నాగిని 2
15.00 **జేమ్స్‌బాండ్ (సినిమా)**
18.00 ప్రతిఘటన
18.30 శ్రీ ఆంజనేయం
19.00 నాతిచరామి
19.30 నాగిని 2
20.00 నువ్వు నాకు నచ్చావ్
20.30 శనీశ్వరుని దివ్యచరిత్ర
21.00 నందిని
21.30 **నువ్వొస్తానంటే నేనొద్దంటానా (సినిమా)**

maa

07.00 మహాభారతం
08.00 రాశిఫలాలు దినఫలం
08.30 శ్రీ వినాయక చరితం
09.00 **ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు (సినిమా)**
12.00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా
12.30 చిన్నారి పెళ్లికూతురు
13.00 కుంకుమ పువ్వు
13.30 బిగ్ బాస్
17.30 ఓకే జాను
18.00 ఉయ్యాలా జంపాలా
18.30 చిన్నారి పెళ్లికూతురు
19.00 లక్ష్మీ కళ్యాణం
19.30 అష్టా చమ్మా
20.00 కోయిలమ్మ
20.30 కుంకుమ పువ్వు
21.00 మల్లీశ్వరి
21.30 బిగ్ బాస్

Z తెలుగు

07.30 ఓంకారం
08.00 **బుజ్జిగాడు (సినిమా)**
11.00 కామెడీ ఖిలాడీలు
12.00 గోల్డ్ రష్
13.00 బతుకు జట్కాబండి
14.00 గృహప్రవేశం
14.30 నా కోడలు బంగారం
15.00 సూర్యవంశం
15.30 వారెవ్వా
16.00 కామెడీ ఖిలాడీలు
17.00 జయ కృష్ణా ముకుంద మురారి
17.30 కుంకుమ భాగ్య
18.00 పక్కింటి అమ్మాయి
18.30 రామా... సీత...
19.00 అమెరికా అమ్మాయి
19.30 ముద్దమందారం
20.00 దటీజ్ మహాలక్ష్మి
20.30 పున్నాగ
21.00 కళ్యాణవైభోగం
21.30 ముత్యాల ముగ్గు
22.00 సూర్యవంశం
22.30 ఇన్‌స్పెక్టర్ కిరణ్

STAR SPORTS 1

10.30 వెస్టిండీస్ టూర్ ఆఫ్ ఇంగ్లండ్ 2017 హైలైట్స్: 2వ టెస్ట్ డే 3
11.00 క్రికెట్ కౌంట్‌డౌన్
11.30 హీరో ఐఎస్ఎల్ డ్రాఫ్ట్ స్పెషల్
12.00 ప్రో కబడ్డీ లీగ్ 2017 హైలైట్స్
13.00 ఐసీసీ క్రికెట్ 360
14.30 ఆస్ట్రేలియా టూరాఫ్ ఇండియా 2013 హైలైట్స్: 7వ వన్డే
15.00 క్రికెట్ కౌంట్‌డౌన్
15.30 హీరో ఐఎస్ఎల్ డ్రాఫ్ట్ స్పెషల్
17.00 ఇండియా టూరాఫ్ ఆస్ట్రేలియా 2016 హైలైట్స్: 5వ వన్డే
19.00 ఆస్ట్రేలియా టూరాఫ్ ఇండియా 2013 హైలైట్స్: 6వ వన్డే
20.00 ప్రో కబడ్డీ లీగ్ 2017 హైలైట్స్

TEN 1

12.30 సిరీ ఏ–టిమ్ 2017/18: లైవ్ నపోలీ వర్సెస్ అట్లాంటా లైవ్
06.00 ఎక్స్ గేమ్స్ 2017
08.00 డబ్ల్యూడబ్ల్యూఈ: స్మాక్‌డౌన్
11.00 సూపర్‌కార్స్ ఛాంపియన్‌షిప్ 2017
14.00 పీఎస్ఏ వరల్డ్ టూర్ 2016 హైలైట్స్
15.00 రెడ్ బుల్ ఎయిర్ రేస్ 2017 హైలైట్స్
16.00 ఏటీపీ 1000 మాస్టర్స్ 2017
19.30 మోటార్‌స్పోర్ట్ ముండైల్
20.00 ఏటీపీ వరల్డ్ టూర్ 500 2017
21.00 మోటోజీపీ 2017 హైలైట్స్
22.00 డబ్ల్యూడబ్ల్యూఈ స్మాక్‌డౌన్

SONY SIX

03.00 కరీబియన్ ప్రీమియర్ లీగ్2017 హైలైట్స్: జమైకా తల్లావాస్ × సెయింట్ లూసియా స్టార్స్
12.00 ఇండియా టూర్ ఆఫ్ శ్రీలంక 2017 హైలైట్స్
17.00 కరీబియన్ ప్రీమియర్ లీగ్ 2017 హైలైట్స్




టెన్-1
ఉ.12.30: సిరీ ఏ–టిమ్ 2017/18: లైవ్ నపోలీ వర్సెస్ అట్లాంటా లైవ్



సోనీ సిక్స్
మ.03.00: ఇండియా టూర్ ఆఫ్ శ్రీలంక 2017 హైలైట్స్


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 ప్రేమకు స్వాగతం
ఉ.09.30 శివశంకర్
మ.12.00 కార్తికేయ
సా.06.00 లడ్డూబాబు
రా.09.00 పంజా



మూవీస్ నౌ
ఉ.10.00 ఏలియన్స్ ఇన్ ద ఎటిక్
ఉ.11.50 రష్ అవర్ 3
సా.04.45 డాన్ ఆఫ్ ద డెడ్
సా.06.45 థోర్
రా.09.00 ద కంజ్యూరింగ్



హెచ్‌బీవో
ఉ.06.00 జోనా హెక్స్
ఉ.10.52 ద డార్క్ నైట్
మ.01.23 ఐపీ మ్యాన్ 3
సా.05.00 ద అకౌంటెంట్
రా.10.49 ద హ్యాంగోవర్-2



స్టార్ మూవీస్
ఉ.06.56 టర్బో
ఉ.08.47 ఇండిపెండెన్స్ డే
మ.01.22 చైనీస్ జోడియాక్
మ.03.46 ద అవెంజర్స్
సా.06.42 గూస్‌బమ్స్



మా మూవీస్
ఉ.07.00 ఆడవాళ్లే అలిగితే
ఉ.09.00 సోగ్గాడు
మ.12.00 షాపింగ్ మాల్
సా.05.00 నమో వెంకటేశ
రా.09.00 దేవరకొండ వీరయ్య



జీ క్లాసిక్
ఉ.06.17 కాళీచరణ్
ఉ.09.21 జిగ్రీ దోస్త్
మ.12.36 హైసీయత్
రా.07.00 కుందన్
రా.09.00 శేష్‌నాగ్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



అడ్డగుట్ట: డివిజన్ వ్యాప్తంగా నెలకొని ఉన్న సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని కార్పొరేటర్ విజయకుమారి తెలిపారు. ఆదివారం ఆమె తుకారాంగేట్‌లోని ఇంద్రలక్ష్మినగర్ బస్తీలో పర్యటించి అక్కడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు పలు సమస్యలు వివరించారు. కాలనీలో తాగునీరు, డ్రైనేజీ సమస్యలు అధికంగా ఉన్నాయని తెలిపారు.

శంకరమఠంలో ఘనంగా గణపతి హోమం

యాప్రాల్: సైనిక్‌పురి శంకరమఠం విజయగణపతి దేవాలయంలో నవ రాత్రి మహోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన గణనాథుడు మూడో రోజు రక్త వర్ణపు అ లంకరణలో భక్తులకు దర్శనమిచ్చాడు. ఉదయం నుంచే భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యస్వామి వారికి సర్ప సూక్త మూల మంత్ర పషుపతాభిషేకం, కాబడి సేవా, సంతాన గోపాల నవ నాగ హోమం, గణపతి హోమం, సుబ్రమన్య హోమం, సాయంత్రం వల్లీ దేవా సేనా సుబ్రణ్య కళ్యాణం , వివిధ పూజలు హోమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. రోజుకో అలంకరణలో గన నాథుడు భక్తులకు దర్శనమిమవ్వనున్నాడని, గణపతి హోమాలు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మాధికారి పేర్కొన్నారు.


రక్త వర్ణపు అలంకరణలో గన నాథుడు


సుబ్రమణ్య స్వామికి అభిసేకం నిర్వహిస్తున్న దృశ్యం

వర్షపు ప్రాంతాల్లో డీసీ విస్తృత పర్యటన

అడ్డగుట్ట: భారీ వర్షం నేపథ్యంలో ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ఉండే విధంగా అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని జీహెచ్‌ఎంసీ నార్త్ జోన్ డీసీ రవికుమార్ తెలిపారు. ఆదివారం ఆయన అడ్డగుట్ట, తుకారాంగేట్ లలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా రోడ్డు, డ్రైనేజీ సమస్యలను పరిశీలించారు. తుకారాంగేట్‌లోని రియో పాయింట్ హోటల్ వద్ద నిత్యం డ్రైనేజీ రోడ్డుపై పరుగులు తీస్తోందని స్థానికులు డీసీకి వివరించారు. డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. అనంతరం అడ్డగుట్ట ఏ, బీ సెక్షన్‌లలో పర్యటించి ఓటర్ల జాబితాను పరిశీలించారు. పర్యటనలో వార్డు సభ్యులు సత్తయ్యగౌడ్, అమర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

లీగల్ కన్సల్టెన్సీలు సేవా దృక్పథంతో పనిచేయాలి

తార్నాక: లీగల్ కన్సల్టెన్సీలు సేవా దృక్పథంతో పేద ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ కార్యదర్శి సుబ్బారావు పేర్కొన్నారు. తార్నాకలో ఏర్పాటు చేసిన 138–లీగల్ కన్సల్టెన్సీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కార్యాలయాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లీగల్ కన్సల్టెన్సీలు ప్రజా సమస్యలపై స్పందించి వాటి పరిష్కారానికి తమవంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. కార్యక్రమంలో లిడ్ క్యాప్ ఎండీ శ్రీనివాస్ నాయక్, బీసీ కమిషన్ సభ్యులు డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్‌రావు, టీఆర్‌ఎస్ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు గోపాల్, ఫుడ్ కమిషన్ సభ్యులు కొముతం గోవర్ధన్‌రెడ్డి, హరినాథరావు, సంస్థ ఎండీ రాములాలా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.


లీగల్ కన్సల్టెన్సీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ కార్యదర్శి సుబ్బారావు

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

చిలకలగూడ : డివిజన్‌లో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషిచేస్తానని సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామల హేమ అన్నారు. వార్డు కమిటీ సభ్యులు, టీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఆదివారం డివిజన్‌లోని భవానీనగర్, మైలార్‌గడ్డ, ఏక్‌నంబర్‌గల్లీ, నామాలగుండు తదితర ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించారు.

సాక్షి మేడ్చల్
హైదరాబాద్
సోమవారం | ఆగస్టు | 28 | 2017



న్యూస్ బాక్స్

నేడు 104 వైద్య సేవలు

ఘట్‌కేసర్ టౌన్: ఘట్‌కేసర్ మండలంలోని అంకుషాపూర్, అవుషాపూర్‌లో సోమవారం 104 వైద్య సేవలు అందించనున్నట్లు జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి నారాయణ్‌రావ్ తెలిపారు. వైద్య పరీక్షలతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేస్తామన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

మేడ్చల్: మేడ్చల్ ఆర్టీసీ డిపో పరిధిలో ప్రయాణికుల సలహాలు, సూచనలు తీసుకునేందుకు సోమవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డీఎం ప్రకాష్‌రావు తెలిపారు. సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు 7382826152కు ఫోన్ చేసి సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు.

నేడు ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ధర్నా

మేడ్చల్: పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని సోమవారం ప్రజా దర్బార్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు తెలిపారు. ప్రజా దర్బార్‌ను ముట్టడించి నిర్వహించే ధర్నాలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

కంటి ఉచిత వైద్య శిబిరం



కంటి వైద్య శిబిరానికి హాజరైన స్థానికులు

కీసర: నాగారం గ్రామంలోని వెంకటాద్రినగర్ కాలనీలో ఆదివారం కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కంటి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానికులకు నగరంలోని సోలిష్ ఐ కేర్ ఆసుపత్రి డాక్టర్లు కంటి పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులుగౌడ్, కాలనీ అసోషియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

31న ప్రగతి భవన్‌కు పాదయాత్ర

మేడ్చల్: జిల్లా కార్యాలయాలన్ని మేడ్చల్‌లో ఏర్పాటు చేయాలని ఈనెల 31వ తేదిన నగరంలోని సీఎం కార్యాలయం ప్రగతి భవన్ వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు మేడ్చల్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి తెలిపారు. మండలానికి చెందిన ప్రజా సంఘాలు, నాయకులు పాదయాత్రలో పాల్గొంటారన్నారు. ఈ పాదయాత్ర పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు.

మరిన్ని జోన్ వార్తలు 13,14వ పేజీలో

వెనుకబడిన కులాల అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఘట్‌కేసర్: మండలంలోని ఇస్మాయిల్‌ఖాన్‌గూడలో ఆదివారం గొర్రెల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే 20 యూనిట్ల గొర్రెలను గొర్లకాపరులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అన్ని కులాలకు చెందిన ప్రజలు అభివృద్ధి చెందేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మత్స్యకారులకు, నేతన్నలకు, రజకులకు, నాయీ బ్రాహ్మణులకు, ముదిరాజులకు పలు పథకాల ద్వారా వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. గొర్రెలు రెండేళ్లలో మూడు ఈతలు వేస్తుందని దానితో ప్రస్తుతం ఉన్న 20 గొర్రెల సంఖ్యల సుమారు 200 వరకు చేరుతుందన్నారు. దీంతో గొర్లకాపరులు లక్షాధికారులు అయ్యే అవకాశం ఉందన్నారు. గొర్రెలను అమ్ముకుంటే వారిపై క్రిమినల్ కేసులను నమోదు చేస్తారని ఆయన హెచ్చరించారు. రైతుల కోసం సంఘాలు త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. అందులో ప్రతి సంఘానికి ఒక సమన్వయ కర్తను ఉంటారన్నారు. ఈ సందర్భంగా మసీదుకు నిర్మాణానికి సహకరించాలని మైనారిటీలు ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండారి శ్రీనివాస్, జడ్పీటీసీ మందసంజీవరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ గొంగళ్ల స్వామి, సర్పంచ్ గొంగళ్ల మాధవి, ఎంపీటీసీ నర్రిశ్రీశైలం, బాలేశ్‌కుర్మ, ప్రభాకర్, కొండల్, అంజిరెడ్డి, కృష్ణమూర్తి, అచ్చిన నర్సింహ, కృష్ణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



గొర్రెలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

విశ్వకర్మ సంఘం నూతన గ్రామ కమిటీ ఎన్నిక



నర్సింహచారికి నియామక పత్రం అందజేస్తున్న మండల అధ్యక్షుడు

శామీర్‌పేట్: మండలంలోని జగన్‌గూడలో ఆదివారం విశ్వకర్మ సంఘం సభ్యులు సమావేశమైన నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడు ఎం.నర్సింహచారి, ఉపాధ్యక్షుడు ప్రశాంత్‌చారి, జనరల్ సెక్రటరీ ఎం.సురేందర్‌చారి, సభ్యులు సంతోష్‌చారి, రాజు, శివకుమార్, బాను, అజయ్‌లను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వీరబ్రహ్మేంద్రచారి, బలరాం, విశు, నాగరాజు, నర్సింహ, శ్రీనివాస్, కె.కె.చారి పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ కుమ్మరి సంఘం ఎన్నిక



మండల నూతన కుమ్మరి సంఘం కమిటీ సభ్యులు

ఘట్‌కేసర్‌టౌన్: ఘట్‌కేసర్ పట్టణంలోని కుమ్మరి సంఘం భవనంలో ఆ సంఘం మండల కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడిగా రాధారం శ్రీశైలం, గౌరవ అధ్యక్షుడిగా మడిపడిగె నర్సింహ, ప్రధాన కార్యదర్శిగా నాంపల్లి సంతోష్, ఉపాధ్యక్షులుగా రాజశేఖర్, రాములు, సత్యనారాయణ, ముఖ్య సలహాదారులుగా సదానంద్, హరిశంకర్, నర్సింగ్‌రావ్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కొటమర్తి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులుగా ముత్యం, నర్సింహ, రాజ్‌కుమార్, ప్రచార కార్యదర్శులుగా సాయికిరణ్, రాజేశ్, చైతన్యకుమార్, కోశాధికారిగా వీరేశం, సలహాదారులుగా భిక్షపతి, సురేశ్, ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులుగా కృష్ణ, యాదగిరి, రాజు, నరహరిని ఎన్నుకున్నారు.

సన్మానం

కీసర: జిల్లా ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికై నందుకు నాగారం గ్రామ సర్పంచ్ కౌకుట్ల చంద్రారెడ్డి, గ్రామకార్యదర్శి వెంకట్‌రెడ్డి, బిల్‌కలెక్టర్ భిక్షపతిని ఆదివారం గ్రామంలోని రాజ్‌సుక్‌నగర్ కాలనీ అసోషియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... అందరి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రం యాదవ్, సంజీవ, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌చారి, నాయక్ తదితరులు పాల్గొన్నారు.



సర్పంచ్ చంద్రారెడ్డిని సన్మానిస్తున్న రాజ్‌సుక్‌నగర్ కాలనీవాసులు

పండగను శాంతియుతంగా జరుపుకోవాలి

శామీర్‌పేట్: గణేశ్ నవరాత్రులను శాంతియుతంగా నిర్వహించేలా యూత్ సభ్యులు సహాయ సహకారాలు అందించాలని శామీర్‌పేట్ సీఐ భాస్కర్‌రెడ్డి అన్నారు. శామీర్‌పేట్ మండలం అలియాబాద్‌లోని వినాయక మండపాల నిర్వాహకులతో ఆదివారం గ్రామ పంచాయతీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీజే, బ్యాండు మేళాలు, అల్లర్లు చేయకుండా ఉత్సవాలను పూర్తి అయ్యే వరకు శాంతియుతంగా నిర్వహించాలన్నారు. నిమజ్జనం వరకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాదెగౌరికుమారి, ఎస్సై గజేంద్ర పాల్గొన్నారు.


రాంపల్లి గ్రామంలో...


నాగారం గ్రామంలో పూజలు చేస్తున్న సర్పంచ్ చంద్రారెడ్డి


రాంపల్లి గ్రామంలో అన్నదాన కార్యక్రమం

జై జై గణేశా

మేడ్చల్ జోన్ పరిధిలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ప్రజలు భక్తి శ్రద్ధలతో ప్రజలు గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గల్లీ గల్లీలో ఏర్పాటు చేసిన వినాయకులను చూసేందుకు వచ్చే ప్రజలతో సందడిగా మారాయి. విద్యుత్ దీపకాంతులతో మండప పరిసరాలు కళకళలాడుతున్నాయి. – మేడ్చల్ జోన్ బృందం


శామీర్‌పేట్ మండలంలో


అక్బర్జాపేట్‌లో గణపతి హోమం చేస్తున్న సర్పంచ్


ఘట్‌కేసర్‌లో జరిగిన అన్నదానంలో టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు


ఇస్మాయిల్‌ఖాన్‌గూడలో జరిగిన అన్నదానంలో మాజీ వైఎస్ఎంపీపీ అచ్చినినర్సింహ


గుండ్లపోచంపల్లిలో.. పూజలో ఎంపీ మల్లారెడ్డి


మాణిక్యనగర్‌లో పూజల్లో పాల్గొన్న భక్తులు


మల్లారెడ్డినగర్‌లో పూజల్లో పాల్గొన్న విదేశీయులు






ఘట్‌కేసర్‌టౌన్‌లో...


కొంపల్లిలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్, ఎంపీపీ కవిత


అలరించిన చిన్నారుల ప్రదర్శనలు


మార్కండేయనగర్‌లో పూజల్లో పాల్గొన్న అనిల్


మాజీ ఎమ్మెల్సీ జ్ఞానేశ్వర్‌ను సన్మానిస్తున్న స్థానికులు


నిజాంపేటలో నిర్వహించిన పూజలో కె. శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ | సోమవారం | ఆగస్టు | 28 | 2017 సాక్షి

నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన జేసీ



రాంపల్లి పాత చెరువు వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న జేసీ ధర్మారెడ్డి

కీసర: గణేశ్ ఉత్సవాల సందర్భంగా జిల్లా పరిధిలోని వివిధ చెరువుల వద్ద వినాయక విగ్రహాల నిమజ్జనానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేశామని జిల్లా జాయింట్ కలెక్టర్ ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రాంపల్లి పాతచెరువును తహసీల్దార్ వెంకట ఉపేందర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులతో కలిసి సందర్శించారు. ఈసీఐఎల్, చర్లపల్లి, నాచారం, కుషాయిగూడా, కీసర పలు ప్రాంతాల విగ్రహాలను ఇక్కడే నిమజ్జనం చేస్తారని వారు తెలిపారు. చెరువు వద్ద 10 రోజుల వరకు పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు. సోమవారం నుంచి చెరువు వద్ద క్రేన్‌ను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. జేసీ వెంట సీఐ సురేందర్‌గౌడ్, ఎస్సైలు రాములు, రవీందర్, సర్పంచ్ మునిగంటి జ్యోతిసురేశ్, ఉపసర్పంచ్ మహిపాల్‌రెడ్డి తదితరలు పాల్గొన్నారు.

హరితహారంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి



దమ్మాయిగూడా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ అనురాధ

కీసర: పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన హరితహారంలో భాగంగా మొక్కలను నాటేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని దమ్మాయిగూడా గ్రామ సర్పంచ్ పాండాల అనురాధగౌడ్ అన్నారు. ఆదివారం గ్రామంలో క్రాంతికిన్ స్కూల్, ఎల్‌ఎన్‌ఆర్ కాలనీ అసోషియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో క్రాంతి సంస్థ అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి, ప్రిన్సిపల్ కళ్యాణి, డైరెక్టర్స్ పీఎస్‌రెడ్డి, లావణ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలి

టీఆర్‌ఎస్ జవహర్‌నగర్ అధ్యక్షుడు రెడ్డిశెట్టి శ్రీనివాస్



పూజలో పాల్గొన్న ఉపసర్పంచ్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, వెంకటేశ్‌గౌడ్

జవహర్‌నగర్: మోహన్‌రావు కాలనీలోని వినాయక మండపంలో ఆదివారం టీఆర్‌ఎస్ జవహర్‌నగర్ అధ్యక్షుడు ఉప సర్పంచ్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని ప్రార్థినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కారింగుల వెంకటేశ్‌గౌడ్, మోహన్‌రావు, కాలనీవాసులు వెంకటేశ్, పరశురామలు, బాబు, శ్రీనివాస్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ సంతకాల సేకరణ



ఎల్లంపేట్‌లో సంతకాలు సేకరిస్తున్న మహిళా కాంగ్రెస్ నాయకులు

మేడ్చల్‌రూరల్: చట్ట సభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ అమలు అయ్యేలా ఉభయ సభల్లో బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని ఎల్లంపేట్ గ్రామంలో మహిళా కాంగ్రెస్ నేతలు సంతకాల సేకరణ చేపట్టారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామంలో పర్యటించి మహిళల నుంచి సంతకాల సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కోటి సంతకాల సేకరణ పూర్తి చేసి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించి మహిళా బిల్లు అమలుపై ప్రభుత్వంపై ఒత్తిడి పెంచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నాగరాజుగౌడ్, నాయకులు బాలేశ్, శ్రీనివాస్‌గౌడ్, లత, పద్మ, అనిత, రోజారాణి, నాగలక్ష్మి, దీపిక, రజిత, కళావతి, తదితరులు పాల్గొన్నారు.

మండపాల సెట్టింగ్స్ అదుర్స్

వినాయక చవితి సందర్భంగా ఘట్‌కేసర్ పట్టణంలో పలు యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాలు ఆకుట్టుకుంటున్నాయి. రంగుల రంగుల విద్యుత్ దీపకాంతులతో వీధులన్నీ కళకళలాడుతున్నాయి. ఈ భారీ సెట్టింగ్‌లను చూసేందుకు పరిసర ప్రాంతాల ప్రజలు వస్తున్నారు.

–ఘట్‌కేసర్ టౌన్



ఆర్‌కే యూత్ వినాయక మండపం



స్వామి వివేకానంద యువజన సంఘం మండపం



ఘట్‌కేసర్‌టౌన్‌లో శివాస్ హాస్టల్ గణేశ్ మండపం

రాజకీయం వ్యాపారంగా తయారైంది



కరపత్రంతో ఏబీపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వేముల కృష్ణ, తదితరులు

ఘట్‌కేసర్: అంబేద్కర్ ఆశయ సాధనకు తమ పార్టీ అవిర్భావించిందని అభివృద్ధి భారత్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వేముల కృష్ణ అన్నారు. మండలంలోని ఏదులాబాద్‌లో ఆదివారం గన్నుమల్లు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రాజ్యాంగ మౌళిక సూత్రాలైన స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావం అనే నియమాలు దేశంలో ఇప్పటి వరకు అణగారిన వర్గాలకు అందడం లేదన్నారు. దేశ జనాభాలో అత్యధికులైన బీసీ, ఎంబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు అభివృద్ధి అందని ద్రాక్షగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలు వ్యాపార మార్గాలుగా మారాయన్నారు. అంబేద్కర్ కలలను అడ్డుకుంటున్న వారిని వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. సమావేశంలో ప్రధానకార్యదర్శి నర్సింగ్‌రావు మాట్లాడుతూ.. దళితులు ఐక్యమైతే అధికారం దగ్గరవుతుందన్నారు. ఈ సందర్భంగా పార్టీ కర పత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ ఒగ్గు నరసింగ్‌రావు, మహిళ అధ్యక్షురాలు గీత, ఉప్పల్ ప్రధాన కార్యదర్శి మల్లీశ్వర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గన్నుమల్లు శ్రీనివాస్, సామాలేటి సంతోష్, ఎడ్ల వెంకట్ పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనయే ధ్యేయం



శంకుస్థాపనలు చేస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే వివేకానంద్, ఎంపీపీ కవిత

దుండిగల్: గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడమే తమ ధ్యేయమని ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. ఆదివారం బౌరంపేట గ్రామంలో రూ. 40 లక్షలతో వైకుంఠ ధామం, డంపింగ్ యార్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సర్పంచ్ కొమ్ము మంగమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. జెడ్పీహెచ్‌ఎస్‌లో మానవ సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరంలో వీరు పాల్గొన్నారు. అదే విధంగా హరితహారం కార్యక్రమం నిర్వహించారు. డబుల్ బెడ్ రూం పనులను పరిశీలించారు. భూ నిర్వాసితులతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ సన్న కవిత, ఎంపీడీవో అరుణ, బౌరంపేట శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు. అదే విధంగా ఎమ్మెల్యే వివేకానంద్ కుత్బుల్లాపూర్ డివిజన్ గణేశ్‌నగర్ అమ్మ భగవాన్ ఆలయం వద్ద వర్షం దాటికి కూలిన గోడను పరిశీలించారు. డీసీ సుధాం శ్, ఈఈ రాజ్‌కుమార్, మాజీ కార్పొ రేటర్ గౌరీష్ తదితరులు ఉన్నారు.

నిమజ్జనోత్సవం

శామీర్‌పేట్: మండలం తూంకుంట గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన గణనాథుడిని ఆదివారం పెద్ద చెరువులో నిమజ్జన చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎద్దునాగేశ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. అనంతరం శామీర్‌పేట్ పెద్ద చెరువులో నిమజ్జనంచేశారు.

నూతన కమిటీ ఏర్పాటు

శామీర్‌పేట్: శామీర్‌పేట్ మండల కేంద్రం గీత పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షుడుగా సత్యనారాయణ, ఉపాధ్యక్షుడులు కృష్ణా, గణేశ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీరాములు, సహాయకార్యదర్శి పవన్, కోశాధికారి వెంకటేశ్, కార్యవర్గ సభ్యులు అనిల్, నరేంద్ర, శ్రీకాంత్, బాలకృష్ణ, నాగారాజులను ఎన్నుకున్నామని గీత సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిలు తెలిపారు.

కల్వర్టుకు మరమ్మతులు



ఘట్‌కేసర్ టౌన్: పట్టణంలోని మాధవరెడ్డి రైల్వే వంతెన సమీపంలోని కల్వర్టుకు మరమ్మతులు చేశారు. ఈడబ్ల్యూఏఎస్ కాలనీ, బాలాజీనగర్, గాంధీనగర్ తదితర కాలనీల వచ్చే మురుగు, వర్షంనీరు ఈ కల్వర్టు గుండానే వెళ్తాయి. కల్వర్టు పైపులు చిన్నవి కావడంతో తరచూ నీరు సాఫీగా వెళ్లడంలేదు. దీంతో ఆదివారం జేసీబీ సహాయంతో పెద్ద పైపులు వేసి కల్వర్టుకు మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ అబ్దసాని యాదగిరి, ఎంపీటీసీ బేతాల నర్సింగ్‌రావ్, పంచాయతీ సభ్యుడు దేవేందర్ ముదిరాజ్, సురేశ్, శ్రీనివాస్ పనులను పర్యవేక్షించారు.

వ్యవసాయాధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

ఘట్‌కేసర్: మండలంలోని రైతు సంఘాల ఏర్పాటు విషయంపై ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వ్యవసాయాధికారులతో ఆదివారం సమీక్ష నిర్వహించారు. మండలంలోని ప్రతాప్‌సింగారంలోని ఎమ్మెల్యే నివాసంలో నిర్వహించిన ఈ సమావేశంలో అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ప్రతి 15 మందికి రైతు సంఘాలను ఏర్పాటు చేయాలన్నారు. అందులో ఒకరు సంఘం సమన్వయకర్తగా ఉంటారన్నారు. వారంతా కలిసి మండల కమిటీని ఎన్నుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండారి శ్రీనివాస్, జడ్పీటీసీ మంద సంజీరెడ్డి, మేడ్చల్ ఏడీఓ శోభరాణి, మండల వ్యవసాయాధికారి శ్రీవాణి, శైలజ, కవిత, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కొండల్‌రెడ్డి, బొక్క ప్రభాకర్‌రెడ్డి, రవికాంత్, విష్ణు, భాస్కర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి కుత్బుల్లాపూర్

హైదరాబాద్

సోమవారం | ఆగస్టు | 28 | 2017



న్యూస్ బాక్స్

నేడు 'డయల్ యువర్ ఆర్టీసీ డీఎం'

జీడిమెట్ల: జీడిమెట్ల ఆర్టీసీ డిపోలో సోమవారం సాయంత్రం డయల్ యువర్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ మాధవి ఓ ప్రకటనలో తెలిపారు. జీడిమెట్ల బస్ డిపో పరిధిలోని ఆర్టీసీ సర్వీసుల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నా నేరుగా ఫోన్ చేసి సమస్యలు తెలుపవచ్చన్నారు. డిపో పరిధిలో బస్సులు వేళకు రాకపోయినా, బస్సులను స్టాపుల్లో ఆపకపోయినా, సిబ్బంది దురుసుగా ప్రవర్తించినా తెలుపవచ్చన్నారు. నేటి సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు సెల్: 9959226150కు ఫోన్ చేసి నేరుగా మాట్లాడవచ్చునని డీఎం తెలిపారు.

టీచర్స్ డే వేడుకలకు ఎంపీ, ఎమ్మెల్యేలకు ఆహ్వానం

కుత్బుల్లాపూర్: సెప్టెంబర్ 5వ తేదీన టీచర్స్ డే ను పురస్కరించుకుని ప్రైవేట్ స్కూళ్ల అసోసియేషన్ ప్రతినిధులు ఆదివారం ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే వివేకానంద్‌లను కలిసి వేడుకలకు ఆహ్వానించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో సుమారు 145 ప్రైవేట్ స్కూళ్లకు సంబంధించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొంటారని ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శివరాత్రి యాదగిరి, శివయ్యలు తెలిపారు.

ట్రస్మా ఉపాధ్యక్షుడిగా మల్లేశం యాదవ్



చింతల మల్లేశంకు నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

కుత్బుల్లాపూర్: తెలంగాణ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా కుత్బుల్లాపూర్ ప్రాంతానికి చెందిన చింతల మల్లేశం యాదవ్‌ను నియమిస్తు ట్రస్మా అధ్యక్షుడు కందాల బాపిరెడ్డి ఉత్తర్వులు జారీ చేసి ఆదివారం నియామక పత్రం అందజేశారు. మల్లాపూర్ విజ్ఞాన భారతి హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎన్.రెడ్డి, అధికార ప్రతినిధి రాంచందర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సత్యారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామేశ్వర్‌రెడ్డి, కోశాధికారి స్వామిదాస్ తదితరులతో పాటు 31 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 13,14వ పేజీలో

అధ్వానంగా రోడ్లు

- అవస్థలు పడుతున్న ప్రజలు
- భారీ వర్షాలకు వణుకుతున్న జనం



జీడిమెట్ల పారిశ్రామికవాడలో ఓ కంపెనీలో చేరిన వరద నీరు



చింతల్ ప్రధాన రహదారి దుస్థితి



సుభాష్‌నగర్‌లో గుంతలమయంగా మారిన రోడ్డు

కుత్బుల్లాపూర్: రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్లన్నీ అధ్వాన స్థితికి చేరుకున్నాయి.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రోడ్లు ఎందుకూ పనికి రాకుండా పోయాయి. అడుగు తీసి అడుగు వేస్తే ఏ గుంతలో పడతామోనన్న భయంతో ప్రజల్లో నెలకొంది. వాహనదారులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. జంట సర్కిళ్ల పరిధిలో ఏ రోడ్డు చూసినా రాళ్లు, రప్పలతో పాటు వర్షపు నీటితో నిండి ఉన్నాయి. చింతల్ ప్రధాన రోడ్డు పూర్తిగా దెబ్బతింది. అధికారులు మరమ్మతులు నిర్వహిస్తున్నా ఎడతెరిపి లేకుండా వర్షం పడుతుండడంతో ప్రజల ఇబ్బందులు యథాతథంగా కొనసాగుతున్నాయి.



అయోధ్యనగర్‌లో శిథిలమైన రహదారి



మహదేవపురం, ఎల్లమ్మబండ రోడ్డులో ఇసుక దిబ్బలు



రంగ థియేటర్ రోడ్డులో నిలిచిన వర్షపు నీరు



వినాయకనగర్‌లో వరద నీటిని మోటార్‌తో బయటకు తోడుతున్న దృశ్యం

డాక్టర్ హుస్సేన్‌కు థెరిస్సా అవార్డు



దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న డాక్టర్ హుస్సేన్

సుభాష్‌నగర్: సుభాష్‌నగర్ డివిజన్ సాయిబాబానగర్‌లోని పీపుల్స్ హాస్పటల్ నిర్వాహకుడు డాక్టర్ హుస్సేన్‌కు మదర్ థెరిస్సా నేషనల్ అవార్డు దక్కింది. థెరిస్సా జయంతిని పురస్కరించుకుని నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు వర్శిటీలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో మాజీ గవర్నర్ రోశయ్య, దైవజ్ఞ శర్మల చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ 18 సం.లుగా వైద్య వృత్తిలో ఉంటూ ఇప్పటికి 575 ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించానని, గతంలో ఇందిర ప్రియదర్శిని జాతీయ పురస్కారం అందుకున్నానని తెలిపారు. జనవరి 26న తెలంగాణ ప్రభుత్వం ఉత్తమ సోషల్ అవార్డు అందజేసిందని అన్నారు. తాజాగా ఈ అవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి



మొక్కలు నాటుతున్న సర్పంచ్‌లు చింతల లక్ష్మి, జెమ్మి నాగమణి తదితరులు

సుభాష్‌నగర్: ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని దూలపల్లి సర్పంచ్ చింతల లక్ష్మి అన్నారు. ఆదివారం దూలపల్లిలోని కృష్ణానగర్ కాలనీలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమానికి సర్పంచ్ లక్ష్మి, కొంపల్లి సర్పంచ్ నాగమణిలు ముఖ్య అతిథులుగా హాజరై మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాయిరామ్, సన్న రవి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బోరు పనులు ప్రారంభం

జగద్గిరిగుట్ట: జగద్గిరిగుట్ట డివిజన్ సంజయ్‌పురి కాలనీలో ఆదివారం కార్పొరేటర్ జగన్ బోరు పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే నిధులతో బోరును వేస్తున్నారు. స్థానిక ప్రజల నీటి అవసరాలు తీర్చేందుకే బోరు వేస్తున్నట్లు జగన్ తెలిపారు. కార్యక్రమంలో మల్లేశ్‌గౌడ్, ప్రవీణ్‌గుప్త, అరుణ్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, నర్సింహులుగౌడ్, దామోదర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



బోరు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ జగన్


ఎన్టీఆర్ నగర్‌లో పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్


మట్టితో చేసిన గణనాథుడు ,హెచ్ఏఎల్ వెస్ట్ కాలనీలో బొజ్జ గణపయ్య


మాణిక్యనగర్‌లో పూజల్లో పాల్గొన్న భక్తులు

లంబోదరునికి ప్రత్యేక పూజలు

నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండపాల్లో కొలువుతీరిన ఏకదంతుడు ప్రత్యేక పూజలు అందుకుంటున్నాడు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు గణేశ్ మండపాల వద్ద ప్రత్యేక పూజలు, అన్నదానాలునిర్వహించారు. ప్రజాప్రతినిధులు, సంక్షేమ సంఘాలు, యువజన సంఘాల ప్రతినిధులు పూజల్లో పాల్గొన్నారు. కొన్నిచోట్ల వినాయకులను డప్పు చప్పుళ్ల మధ్య చెరువుల్లో నిమజ్జనం చేశారు. – కుత్బుల్లాపూర్


నిజాంపేటలో పూజల్లో పాల్గొన్న టీఆర్ఎస్ నాయకుడు కొలన్ శ్రీనివాసరెడ్డి తదితరులు


నిమజ్జనానికి విగ్రహాన్ని తరలిస్తున్న యువకులు


అలరించిన చిన్నారుల ప్రదర్శనలు


సుభాష్‌నగర్ యూత్ ఆధ్వర్యంలో ఏకదంతుడు


పూజల్లో పాల్గొన్న కల్పన బాపిరాజు దంపతులు


మార్కండేయనగర్‌లో పూజల్లో పాల్గొన్న అనిల్



మాజీ ఎమ్మెల్సీ జ్ఞానేశ్వర్‌ను సన్మానిస్తున్న స్థానికులు


బౌరంపేటలో గణనాథుడి వద్ద పూజలు


జీడిమెట్ల మీనాక్షి ఎస్టేట్‌లో గణపతి హోమం


మల్లారెడ్డినగర్‌లో పూజల్లో పాల్గొన్న విదేశీయులు


కొంపల్లిలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్, ఎంపీపీ కవిత






కె.శ్రీచిత్ర, ఆర్‌సీపురం



అలంకృత, భవానీనగర్



బి.వెంకటగిరి, ఐడీఏ జీడిమెట్ల



చంద్రశేఖర్‌రెడ్డి, జీడిమెట్ల విలేజ్



కె.వంశిక, ఆర్సీపురం



భవిత, గౌతంనగర్



వర్షిత - జగద్గిరిగుట్ట

వాన నీటి కష్టాలు



దత్తాత్రేయనగర్‌లో పలు గల్లీలను ముంచెత్తిన వరద



దత్తాత్రేయనగర్‌లో ఇళ్లలోకి చేరిన వరదనీరు



వరద నీటి వల్ల ఆగిపోయిన వాహనాలు



వెంకటేశ్వరనగర్ హెచ్‌పీ గోదాము వద్ద వరద నీటిని పంపేందుకు స్థానికుల ప్రయత్నాలు

క్రీడలకు ప్రభుత్వ ప్రాధాన్యం



విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న శాప్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీ మల్లారెడ్డి తదితరులు

దుండిగల్: తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం కేసీఆర్ దృఢనిశ్చయంతో ఉన్నారని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఎ.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. దుండిగల్‌లోని మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో ఏర్పాటు చేసిన సైక్లింగ్ గ్రూపును ఆదివారం మల్కాజ్‌గిరి ఎంపీ మల్లారెడ్డితో కలిసి ప్రారంభించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులను ప్రత్యేకంగా ఈ సందర్భంగా సత్కరించారు. వెటరన్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తమ కళాశాలలో ప్రత్యేకంగా స్పోర్ట్స్ అకాడమీని స్థాపించామని, ఒలంపిక్స్‌లో పతకాలు సాధించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, కళాశాల సెక్రటరీ మర్రి రాజశేఖర్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ కార్యదర్శి భగవాన్, ప్రిన్సిపాల్ పి.భాస్కరెడ్డి లు ఉన్నారు.

మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

– ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు



అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే వివేకానంద్, ఎంపీపీ కవిత

దుండిగల్: గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడమే తమ ధ్యేయమని ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. ఆదివారం బౌరంపేట గ్రామంలో రూ. 40 లక్షలతో వైకుంఠ ధామం, డంపింగ్ యార్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సర్పంచ్ కొమ్ము మంగమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. జెడ్పీహెచ్‌ఎస్‌లో మానవ సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరంలో వీరు పాల్గొన్నారు. అదే విధంగా హరితహారం కార్యక్రమం నిర్వహించారు. డబుల్ బెడ్ రూం పనులను పరిశీలించారు. భూ నిర్వాసితులతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ సన్న కవిత, ఎంపీడీవో అరుణ, బౌరంపేట శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు. అదే విధంగా ఎమ్మెల్యే వివేకానంద్ కుత్బుల్లాపూర్ డివిజన్ గణేశ్‌నగర్ అమ్మ భగవాన్ ఆలయం వద్ద వర్షం దాటికి కూలిన గోడను పరిశీలించారు. డీసీ సుధాంశ్, ఈఈ రాజ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ గౌరీష్ తదితరులు ఉన్నారు.

ప్రశాంత వాతావరణంలో శోభాయాత్ర ముగించాలి

పేట్ బషీరాబాద్ ఏసీపీ శ్రీనివాస్‌రావు



కుత్బుల్లాపూర్: గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పేట్ బషీరాబాద్ ఏసీపీ అందె శ్రీనివాస్‌రావు తెలిపారు. దుండిగల్, మేడ్చల్, శామీర్‌పేట, పేట్‌బషీరాబాద్, అల్వాల్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో 1,345 మండపాలను ఏర్పాటు చేశారని, అంతే కాకుండా పలు అపార్టుమెంట్లు, బస్తీల్లో అనుమతి లేకుండా కూడా మండపాలను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. నిమజ్జన సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా శోభాయాత్రను ముగించుకునే దిశగా సిబ్బందిని అప్రమత్తం చేశామని ఆదివారం 'సాక్షి' తో అన్నారు. ఐదు పీఎస్‌ల పరిధిలో ఎనిమిది సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించామని, అక్కడ గట్టి నిఘా ఏర్పాటు చేసి పరిస్థితిని సమీక్షిస్తామన్నారు. అస్మత్ నగర్, హమీద్‌బస్తీ, ఎంఎన్‌రెడ్డినగర్, సూరారం కాలనీ, సాయిబాబానగర్, మేడ్చల్ టౌన్ ప్రాంతాలతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. మొదటి మూడు రోజుల్లో 270 విగ్రహాలు నిమజ్జనం జరుపుకున్నాయని, మిగిలిన 1,200 విగ్రహాలను ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం పూర్తి చేసే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. డీజెలకు అనుమతి లేదన్నారు. అన్ని చెరువుల వద్ద గజ ఈతగాళ్లు ఉన్నారని తెలిపారు. ఊరేగింపు తరువాత నిమజ్జనానికి నిర్వాహకుల్లో ఒకరు, ఇద్దరు మాత్రమే వినాయకుడితో రావాలని అన్నారు. దుండిగల్ 424, మేడ్చల్‌లో అత్యల్పంగా 108 మండపాలకు అనుమతులు ఇచ్చామన్నారు.అదే విధంగా పేట్‌బషీరాబాద్‌లో 268, శామీర్‌పేట్‌లో 141, అల్వాల్‌లో 404 అనుమతులు ఇచ్చామన్నారు.

కుత్బుల్లాపూర్‌లో జోరువాన



చింతల్ షాథియేటర్ ముందు వరద నీరు



చింతల్‌లో కుంగిన రోడ్డు

కుత్బుల్లాపూర్:కుత్బుల్లాపూర్‌లో ఆదివారం సాయంత్రం కురిసిన భారీ వర్షంతో జనం ఉక్కిరిబిక్కిరయ్యారు. ఉదయం నుంచి అడపాదడపా చినుకులు పడి సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు గంట వ్యవధిలో కురిసిన వర్షానికి కాలనీలు జలమయమయ్యాయి. ముఖ్యంగా దత్తాత్రేయనగర్, వెంకటేశ్వర నగర్, పేట్‌బషీరాబాద్, శ్రీనివాస్‌నగర్, వాణినగర్, ఇంద్రసింగ్‌నగర్, మాణిక్యనగర్, గణేశ్‌నగర్‌లు జలమయం అయ్యాయి. పలు ఇళ్లల్లోకి వరద నీరు వచ్చి చేరింది. షాథియేటర్ సమీపంలో ప్రధాన రోడ్డు చెరువును తలపించింది. ఇటీవల గోదావరి పైపులైన్‌లు వేసేందుకు రోడ్లు తవ్వగా రోడ్డు కుంగిపోయింది.



మాణిక్యనగర్ ప్రధాన రహదారిలో వరద నీటిలో ఆటోలు




కుత్బుల్లాపూర్ పరిధి సాయినగర్‌లో వరద నీటిలో చిన్నారి

ఓపెన్ స్కూళ్లలో ప్రవేశానికి 4వ తేదీ ఆఖరు

సూరారం: తెలంగాణ ఓపెన్ స్కూల్‌లో 10వ తరగతి, ఇంటర్‌లలో ప్రవేశానికి సెప్టెంబరు 4వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని షాపూర్‌నగర్ ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం బాలబుచ్చమ్మ ఓ ప్రకటనలో తెలిపారు. 14 సంవత్సరాలు నిండిన వారు 10వ తరగతిలో ప్రవేశానికి ఆధార్, గతంలో చదివిన టీసీ, ఇంటర్‌లో ప్రవేశానికి 10వ తరగతి మెమో, టీసీలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు సెల్: 9059363573 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

వీరాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి



టి.మల్లేశ్ అధ్యక్షుడు

చింతల్: రంగారెడ్డినగర్ డివిజన్ గిరినగర్‌లోని వీరాంజనేయ స్వామి దేవస్థానం ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఆలయ అధ్యక్షుడిగా టి.మల్లేశ్ ప్యానల్ 35 ఓట్లు మెజార్టీతో విజయం సాధించింది. మొత్తం 230 ఓట్లు ఉండగా 175 పోలయ్యాయి. 110 ఓట్లు మల్లేశ్ ప్యానల్‌కు రాగా, 65 ఓట్లు అమరేంద్రచారి ప్యానల్‌కు వచ్చాయి. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన టి.మల్లేశ్ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కమిటీ సభ్యులుగా ఎస్.మల్లేశం, బి.యాదగిరి, జి.కృష్ణ, టి.వెంకటేశ్వర్లు, ఆర్.గోవర్ధన్, దయానంద్, మనోహర్, కేశన్నలు ఎన్నికయ్యారు.

మహిళ అదృశ్యం



మార్త (ఫైల్)

జగద్గిరిగుట్ట: మానసిక స్థితి సరిగ్గా లేని ఓ మహిళ అదృశ్యమైన సంఘటన జగద్గిరిగుట్ట పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. గుబురుగుట్ట నివాసి భాస్కర్ భార్య మార్త (35) కొంత కాలంగా మానసిక వ్యాధితో బాధపడుతోంది. చికిత్స కూడా పొందుతోంది. ఈ నెల 24న ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఎంత వెతికినా ఫలితం లేకపోవడంతో ఆదివారం భర్త జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కరుణ ఫ్యాన్సీ స్టోర్ ప్రారంభం

జగద్గిరిగుట్ట: స్వయం ఉపాధి ద్వారా పలువురికి ఉపాధి కల్పించడం అభినందనీయమని బాచుపల్లి ఉప సర్పంచ్ సలీం అన్నారు. బాచుపల్లిలోని సాయినగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కరుణ ఫ్యాన్సీ స్టోర్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు చిట్ల దివాకర్, పాస్టర్ ప్రభుదాస్, చర్చి అధ్యక్షుడు నర్సింహ, నిర్వాహకురాలు కరుణలు ఉన్నారు.

సాక్షి ఉప్పల్
హైదరాబాద్
సోమవారం | ఆగస్టు | 28 | 2017



సాక్షి మీ సేవలో...

మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.

sakshireader1@gmail.com

ఉప్పల్: 97053 48172, ఏఎస్‌రావునగర్: 99511 36595
కాప్రా: 97053 47198, బోడుప్పల్: 97053 47203
రామంతాపూర్: 90102 00203, నాచారం: 97054 44097
కుషాయిగూడ: 98482 67088, మల్లాపూర్: 90100 15503
హబ్సిగూడ: 9849460939, మేడిపల్లి: 90100 15963

న్యూస్ బాక్స్

సన్మానం



రాహుల్‌ను సన్మానిస్తున్న బండారి లక్ష్మారెడ్డి

నాచారం: అంతర్జాతీయ కరాటేలో ప్రతిభ కనబరచి 3వ స్థానంలో నిలిచి బ్రౌంజ్ మెడల్ సాధించిన రాహుల్‌ను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండారి లక్ష్మారెడ్డి ఆదివారం శాలువాతో ఘనంగా సన్మానించారు. నాచారానికి చెందిన వెంకటేష్ కుమారుడు రాహుల్ ఆగస్టు 10 నుంచి 12 వరకు ఇండోనేషియాలో జరిగిన అంతర్జాతీయ కరాటే చాంపియన్ షిప్‌లో పోటీ చేశారు. కరాటేలో ప్రతిభ కనబరచి 3వ స్థానంలో నిలిచి మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి రాహుల్ ను, కరాటే కోచ్ శ్రీరాంను శాలువాతో ఘనంగా సన్మానించారు. గ్రేటర్ ప్రధాన కార్యదర్శి సాయిజెన్ శేఖర్, బుచ్చిగౌడ్, రామరాజు, రాజుగౌడ్ పాల్గొన్నారు.

టీ మాస్ సదస్సును విజయవంతం చేయాలి



నాచారం: సెప్టెంబర్ 10న మేడ్చల్‌లో జరగనున్న సామాజిక సంఘాల సదస్సు(టీ మాస్)ను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం ప్రతినిధి నెర్దం భాస్కర్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఉప్పల్ నియోజకవర్గం సామాజిక సంఘాల (టీ మాస్ ఫోరం) సమావేశం ఆదివారం నాచారం చౌరస్తాలో జరిగింది. ముఖ్య అతిథిగా భాస్కర్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో కానీ, రాష్ట్రంలో కానీ ఉన్న జనాభాలో 93 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఉన్నారని కానీ 7 శాతం ఉన్న అగ్రవర్ణాల వారు రాజ్యాధికారాన్ని ఏలుతున్నారని తెలిపారు. రవి, వెంకన్న, గణేష్, సతీష్, శ్రీనివాస్, సఫియా పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

బోడుప్పల్: గుర్తు తెలియని ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన ఆదివారం మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బోడుప్పల్ వీరారెడ్డి చౌరస్తా వద్ద శనివారం రాత్రి ఓ గుర్తు తెలియని వ్యక్తి (48) అపస్మారక స్థితిలో ఉన్నాడు. ఇది గమనించిన స్థానికులు మేడిపల్లి పోలీసులకు సమాచారం అందించారు. ఆ వ్యక్తిని 108లో గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మరిన్ని జోన్ వార్తలు13, 14,18వ పేజీలో

మురుగు నీటిలో ఇందిరానగర్ కాలనీ



ప్రమాదకరంగా మారిన షిల్ట్ చాంబర్



నాచారం ఇందిరానగర్‌లో.. చెరువులను తలపించేలా చేరిన మురుగు నీరు

- సహాయక చర్యలు చేయడంలో జీహెచ్ఎంసీ విఫలం
- జీహెచ్ఎంసీ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఈ దుస్థితి

నాచారం: శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కాప్రా సర్కిల్ నాచారం డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ కాలనీలో ఉన్న షిల్ట్ చాంబర్ మ్యాన్‌హోల్ కూలి పోవడంతో మూడు రోజులుగా ప్రధాన భూగర్భ డ్రైనేజీ పైపులలోకి మట్టి పోయి కూరుకుపోయింది. దీంతో నాచారం ఇందిరానగర్ కాలనీ, రాఘవేంద్రనగర్ కాలనీలకు చెందిన ప్రధాన డ్రైనేజీలు మూసుకుపోయి ఇళ్లలోని డ్రైనేజీ నీరు పోకుండా తిరిగి ఇళ్లలోకి వస్తున్నాయి. ఇంత జరుగుతున్నా జీహెచ్ఎంసీ అధికారులు ఎలాంటి సహాయక చర్యలు తీసుకోవడం లేదని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

షిల్ట్ చాంబర్ సమస్యను పట్టించుకోవడం లేదు



ఇందిరానగర్ కాలనీ షిల్ట్ చాంబర్ పైపులు చిన్నవిగా ఉన్నాయని దీంతో తరచు డ్రైనేజీ సమస్యలు వస్తున్నాయని దానికి పెద్ద పైపులతో మరమ్మతులు చేపట్టాలని సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, జీహెచ్ఎంసీ కమిషనర్, మేయర్, కాప్రా సర్కిల్ అధికారులకు పలు మార్లు వినతి పత్రాలు అందజేశా. కేసీఆర్ నాచారం వచ్చినప్పుడు 13 కోట్లతో ఇందిరానగర్ షిల్ట్ చాంబర్ మరమ్మతులు చేయాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. అయినప్పటికీ జీహెచ్ఎంసీ అధికారులు నిధులు లేవని షిల్ట్ చాంబర్ సమస్యను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు.

–కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్

ఇటాచ్‌తో షిల్ట్ చాంబర్‌కు మరమ్మతులు



రెండు రోజుల క్రితం కురిసిన భారి వర్షానికి నాచారం ఇందిరానగర్ కాలనీలోని షిల్ట్ చాంబర్ మ్యాన్‌హోల్ కూలి భూగర్భ డ్రైనేజీ బ్లాక్ అయ్యింది. దీంతో ఇందిరనగర్ కాలనీ వాసుల డ్రైనేజీలు మూసుకు పోయాయి. రోడ్లలో మొత్తం మురుగు చేరింది. విద్యుత్ మోటర్ పెట్టి మురుగు నీటిని తోడుతున్నాం. ఇటాచ్ సహాయంతో షిల్ట్ చాంబర్‌కు మరమ్మతులు చేస్తాం.

–డీఈ మాత్రు నాయక్

ప్రజా ఉద్యమాల అణచివేత తగదు



పాటలు పాడుతున్న కళాకారులు

ఏఎస్‌రావునగర్: ప్రజా ఉద్యమాలపై అణచివేతలకు నిరసనగా కామ్రేడ్ కనకాచారి స్ఫూర్తితో దోపిడి, పీడన అణచివేతలు లేని నిజమైన స్వాతంత్రం కోసం మరో స్వతంత్ర పోరాటాన్ని కొనసాగించాలని దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం (పీడీఎం) పిలుపు నిచ్చింది. ఆదివారం టీఎస్ఐఐసీ కాలనీలోని లయన్స్ భవన్‌లో పీడీఎం రాష్ట్ర నాయకులు కామ్రేడ్ కనరాచారీ 12వ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర సదస్సు జరిగింది. సదస్సులో టీపీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి 'భారతదేశంపై జీఎస్‌టీ ప్రభావం' అనే అంశంపై ప్రసంగించారు. ఈ సదస్సులో సీఎంసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి జ్యోతి, పీడీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, నాయకులు చంద్రమౌళి, రాజు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

మల్లాపూర్: మల్లాపూర్ సూర్యానగర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. దాదాపు 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి మందులను పంపిణీ చేశారు. డాక్టర్లు వెంకటేష్, విశాలి, లయన్స్ క్లబ్ సభ్యులు రమేష్ పాల్గొన్నారు.

మద్యం విధానాన్ని రద్దు చేయాలి



నిరసన తెలుపుతున్న మహిళా సంఘాల ప్రతినిధులు

ఉప్పల్: కుటుంబాలను విధ్వంసం చేస్తున్న మద్యం విధానాన్ని నిరసిస్తూ మద్యం వ్యతిరేక ఐక్య పోరాట వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఉప్పల్‌లోని పలు వైన్స్ షాపుల ముందు మహిళా సంఘాల నాయకురాల్లు ప్లకార్డులు ప్రదర్శిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రతి వైన్ షాప్ ముందర జెండాలు ప్రదర్శిస్తూ తమ నిరసనను తెలిపారు. ఉప్పల్ రింగురోడ్డు నుండి బస్టాప్ వరకు అక్కడి నుంచి తిరిగి రింగురోడ్డు వరకు వచ్చిన మహిళలు అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందచేసి తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా పీవోడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు వి.సంధ్య, సీఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఈ.జయ, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.సృజన, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.వినోదలు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం నమ్మించి బంగారు తెలంగాణ తెస్తామని వీరుల త్యాగాలతో గద్దెనెక్కిన సీఎం కేసీఆర్ మద్యాన్ని మార్కెట్‌లో ఏరులై పారిస్తున్నాడని విమర్శించారు. ప్రభుత్వం సంపూర్ణ మద్య నిషేధ అమలుకు పూనుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అనసూయ, లక్ష్మీబాయి, స్వప్న, సరళ, జయలక్ష్మి, మస్తాన్‌బీ, వీణ పాల్గొన్నారు.



గుంతలమయం...



బోడుప్పల్: చెంగిచర్ల ప్రధాన రహదారి గుంతలమయంగా తయారైంది. రాత్రి పూట ఈ మార్గంలో రాకపోకలు సాగించాలంటే వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. మరమ్మతులు పూర్తి చేయాలి.



– కె. శేఖర్‌గుప్తా, బృందావన్ కాలనీ అధ్యక్షుడు

(బోడుప్పల్ మున్సిపాలిటీ వాట్సప్ గ్రూప్‌లో పోస్ట్ చేశారు)

పబ్లిక్ డిమాండ్

పందులు బాబోయ్..!



బోడుప్పల్: బోడుప్పల్ అశోక్‌నగర్ కాలనీ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో స్థానికులు చెత్తా చెదారాన్ని వేస్తున్నారు. ఆ ప్రాంతంలో కుక్కలు, పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. ఈ మార్గంలో నడవాలంటే స్థానికులు భయపడుతున్నారు. అధికారులు స్పందించాలి. చర్యలు తీసుకోవాలి.



– కె.మహేష్‌చారి, అశోక్‌నగర్

(బోడుప్పల్ మున్సిపాలిటీ వాట్సప్ గ్రూప్‌లో పోస్ట్ చేశారు)

విఘ్నరాజా నమోస్తుతే..!



పార్వతీ తనయుడి సేవలో నగరవాసులు తరిస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించి భక్తిభావంతో గడుపుతున్నారు. ఎటు చూసినా ఆధ్యాత్మిక వాతావరణమే.. ఏ గల్లీలో వెతికినా ఆనంద సందోహమే..! ఆ చిత్రాల్నే పలువురు సాక్షి డివిజన్ వాట్సప్ గ్రూప్‌లలో పోస్ట్ చేశారు.



బోడుప్పల్ ఎన్ఐఎన్ కాలనీలో.. (బోడుప్పల్ వాట్సప్ గ్రూప్)



హెచ్‌సీఎల్‌నగర్‌లో గౌరీ పూజ చేస్తున్న మహిళలు.. (మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)



బోడుప్పల్ ఇందిరానగర్‌లో సిద్ధి వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



నెహ్రూనగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో.. (దీపక్, రామంతాపూర్ వాట్సప్ గ్రూప్)



బోడుప్పల్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో... (బోడుప్పల్ వాట్సప్ గ్రూప్)



గాంధీనగర్ గణేశుడి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో.. (గంగాధర్, రామంతాపూర్ వాట్సప్ గ్రూప్)



కేఎల్‌రెడ్డి నగర్‌లో.. (మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)



వెంకటరమణ కాలనీలో గణేశుడికి పూజలు..



ప్రగతినగర్‌లో వినాయక విగ్రహం వద్ద సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న సీఐ నర్సింగ్‌రావు (వెంకట్‌రెడ్డి, రామంతాపూర్ వాట్సప్ గ్రూప్)



అశోక్‌నగర్‌లో అన్నదానం.. (మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)

వాడవాడలా వినాయక ఉత్సవాలు

వాడవాడలా వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గతంలో కన్నా భిన్నంగా మండపాల వద్ద భజన కార్యక్రమాలు, భక్తి గీతాలతో మండపాలు ఆకట్టుకుంటున్నాయి.

–ఉప్పల్ జోన్ బృందం



ఉప్పల్‌లో వినాయకునికి పూజలు..



శాలివాహన యూత్ వినాయక మండపం వద్ద..గోపు సరస్వతి



నవ చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



నాచారం రాఘవేంద్ర నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఫేస్ 3 ఆధ్వర్యంలో..



నాచారం న్యూ రాఘవేంద్రనగర్ కాలనీలో గణేష్ ఉత్సవాల్లో..



హబ్సిగూడ శ్రీవినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



ప్రగతినగర్‌లో..భేతి సుభాష్‌రెడ్డి తదితరులు



హబ్సిగూడ వీధి నెంబర్-6లో కల్లూరి సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ..



భారీ గణనాథునితో యువసేన యూత్ సభ్యులు

జేవీవీ సేవలు అభినందనీయం

కుషాయిగూడ: పేదలకు ఉచితంగా వైద్యసేవలు అందిస్తున్న జేవీవీ సేవలు అభినందనీయమని గ్రేటర్ మేయర్ బొంతు రామ్మోహన్ అన్నారు. ఆదివారం చక్రిపురంలోని చక్రివిద్యానికేతన్‌లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆహార అలవాట్ల కారణంగానే వ్యాధుల బారిన పడుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో జనవిజ్ఞాన వేదిక ప్రజలకు అవగాహన కల్పిస్తు వైద్య శిబిరాల ఏర్పాటు చేస్తు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం సంతోషకరమన్నారు. భవిష్యత్‌లో జనవిజ్ఞాణవేదిక ఆధ్వర్యంలో నిర్వహించే వైద్య శిబిరాలకు జీహెచ్ఓఎంసీ పూర్తి సహకారం అందజేస్తుదంన్నారు. కార్పొరేటర్లు గొల్లూరి అంజయ్య, పావనీరెడ్డి, జీవీవీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొ. ఆదినారాయణ పాల్గొన్నారు.

వేర్వేరు సంఘటనలో ముగ్గురి అదృశ్యం

ఉప్పల్: తల్లి కూతుళ్లు అదృశ్యమైన సంఘటన ఆదివారం ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్ సాయి అపార్టుమెంట్‌లో నివసించే బొమ్మాలి సింహాచలం భార్య రాజమ్మ (31), కూతురు చాందిని (13) ఇద్దరు కలిసి 25న ఉదయం 8 గంటలకు ఇంట్లో నుంచి బయటకు వెళ్లింది. ఇప్పటివరకు తిరిగిరాకపోవడంతో భర్త సింహాచలం ఉప్పల్ పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



రాజమ్మ, చాందిని (ఫైల్)



ప్రణయ (ఫైల్)

యువతి అదృశ్యం

యువతి అదృశ్యమైన సంఘటన ఆదివారం ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రామంతాపూర్ చర్చి కాలనీలో నివసించే జోసెఫ్ కుతూరు ప్రణయ (19) డిగ్రీ మూడో సంవత్సరం చదువుతుంది. 26న ఇంట్లో నుంచి కళాశాలకు వెళ్తున్నానని చెప్పి వెళ్లి తిరిగిరాలేదు. ఈ మేరకు తాతయ్య బాలయ్య ఉప్పల్ పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ముహూర్తం ముంచుకొస్తున్నా.. కొలను జాడెక్కడ.?

ఉప్పల్: జీహెచ్ఎంసీ అధికారులు కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించనున్న నీటి కొలను సకాలంలో అందించకపోతే నిర్మించి కూడా ఫలితం ఉండదని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ నియోజకవర్గ కన్వీనర్ రేవెల్లి రాజు ఆవేదన వ్యక్తం చేశారు. పండగకు ముందే కొలను పూర్తి చేస్తామని మాట ఇచ్చిన అధికారులు చేతులెత్తేయడం సరికాదన్నారు. పనులను సకాలంలో పూర్తి చేయించాల్సిన అధికారులు గుత్తెదారులకు వత్తాసు పలకడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఆదివారం గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ సభ్యులచే నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. హాజ్ యాత్రకు సబ్సిడీలు ఇచ్చిన ప్రభుత్వం వినాయక మండపాలకు మాత్రం కరెంట్ బిల్లులను ముక్కు పిండి వసూలు చేయడం సబబు కాదన్నారు. వీటి తోడు విద్యుత్ అధికారులు మండప నిర్వాహకులను ఎక్కడికక్కడ వేదింపులకు గురిచేయడంపై ఆయన మండిపడ్డారు. వేధింపులు ఆపకపోతే గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సమతి సభ్యులు ధర్మారెడ్డి, ఈగ శ్రీనివాస్, గాదే శ్రీకాంత్, విఠల్ రావు, రామకృష్ణ, గోరిగే నాగేష్, శ్రావణ్, వెంకటేష్ పాల్గొన్నారు.



అసంపూర్తిగా ఉన్న నిమజ్జన కొలనును పరిశీలిస్తున్న భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు

2కే రన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజాసింగ్

రామంతాపూర్: రామంతాపూర్ ప్రధాన రహదారిలో శివాజీ చౌక్ నుంచి వినాయక చవితిని పురస్కరించుకొని హిందూవాహిని ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాజాసింగ్‌లోథా ఆదివారం 2కే రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందువులు అంతా ఐక్యంగా ఉండి హిందూ ధర్మాన్ని, సాంప్రదాయాలను కాపాడాలన్నారు. కార్యక్రమంలో హిందువాహిని నేతలు హరీష్, దత్తు బాలురే పాల్గొన్నారు.



పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



బోడుప్పల్: పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం..ఉప్పల్ భరత్ నగర్‌కు చెందిన అన్నపురెడ్డి సంజీవ్‌రెడ్డి (46)స్వర్ణముఖి అలియాస్ పద్మ భార్య భర్తలు. వీరికి ముగ్గురు పిల్లలున్నారు. శనివారం మధ్యాహ్నం నుంచి సంజీవ్‌రెడ్డి కనిపించకుండా పోయాడు. దీంతో వారి కుటుంబ సభ్యులు శనివారం రాత్రి ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆదివారం ఉదయం సంజీవ్‌రెడ్డి కుటుంబ సభ్యులు ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లగా, మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని చెంగిచర్ల చెరువులో ఓ గుర్తు తెలియని మృత దేహం ఉందని గుర్తించారు. వారికి చెప్పగా వారు సంఘటన స్థలానికి రాగా చనిపోయిన వ్యక్తి సంజీవ్ రెడ్డి అని వారి కుటుంబ సభ్యులు గుర్తించారు. సంఘటన స్థలంలో సంజీవ్‌రెడ్డి కూల్ డ్రింక్‌లో పురుగుల మందు కలుపుకుని తాగి పోయాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబ సమస్యలతో ఆత్మహత్య చేసుకుని ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



కుషాయిగూడ: హెచ్‌బీకాలనీ తిరుమలనగర్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి ఎమ్మెల్సీ రామ్‌చందర్‌రావు హాజరై ప్రారంభించారు. ఈ శిబిరంలో దంత పరీక్షలు, నేత్ర పరీక్షలు నిర్వహించి అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇనారెడ్డి, శ్రీనివాస్‌రావు, కృష్ణ రెడ్డి, మల్లేష్‌గౌడ్, ఎండీ.రహీమ్, సురేష్, మోహన్ పాల్గొన్నారు.

పేరెంట్స్ నూతన కమిటీ ఎన్నిక

బోడుప్పల్: చెంగిచర్ల ఆర్టీసీ కాలనీలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్ పేరెంట్స్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుమార్‌స్వామి, ప్రధాన కార్యదర్శిగా విశాలాక్షి, ఉపాధ్యక్షుడిగా వెంకన్న, రాజేందర్, కోశాధికారిగా సుధాకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నర్సింగ్‌రావు, జాయింట్ కార్యదర్శిగా మల్లేష్, అనురాధ, సాంస్కృతిక కార్యదర్శిగా యాకయ్య, సభ్యులుగా ప్రమీల, మంజుల, శ్రీనివాస్, రాంచందర్, అశోక్, భాగ్యలక్ష్మి, ఉపేందర్ ఎన్నికయ్యారు.

ఇంగ్లిష్

ద డార్క్ టవర్:
సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.20; ప్రసాద్స్ లార్జ్‌స్క్రీన్ మ.2.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) మ.2.30, రా.8.10; పి.వి.ఆర్. సెంట్రల్ మ.2.35;

ఆనబెల్:
బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) సా.5.30, రా.8.20; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.11.00, మ.2.15, రా.8.30; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) సా.4.15; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.20, మ.3.40, రా.11.00; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.15, సా.5.25, రా.10.20; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.11.30, రా.10.45; ప్రసాద్స్ లార్జ్‌స్క్రీన్ మ.12.30, సా.5.15, రా.11.00; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.11.30, సా.4.55, రా.8.20; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.15, మ.1.45, సా.5.05, రా.10.40; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) సా.4.55;

హిందీ

ఏ జెంటిల్‌మ్యాన్:
ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) మ.1.50, రా.7.40; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.10.30, రా.7.45; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) సా.4.30; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.2.00, రా.7.30, 10.20; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) మ.1.40, రా.10.30; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.10.40, మ.1.35, రా.7.15, 10.10; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.25, సా.4.25, రా.11.05; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.00, మ.12.50, రా.7.35, 10.35; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.00, మ.3.20, రా.7.45, 10.30; లక్ష్మీకళ సినీప్రైడ్ (మూసాపేట్) సా.5.45; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) సా.4.55, రా.7.45, 10.15; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.10.10, మ.1.05, రా.7.25, 10.50; రామకృష్ణ (అబిడ్స్) సా.6.00, రా.9.15; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) ఉ.10.00, మ.3.15, సా.5.45, రా.11.00; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.45, మ.12.50, సా.5.00, రా.7.55, 10.50; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) రా.10.45; సెన్సేషన్ ఇన్‌సోమ్నియా (ఖైరతాబాద్) మ.12.00, రా.7.00, 10.00; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) ఉ.11.15, రా.9.30; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) ఉ.11.00, రా.7.40, 10.30; వెంకటరమణ మెగాప్లెక్స్ (కాచిగూడ) 11.30, 2.30, 6.00, 9.15;

ఖైదీ బ్యాండ్:
బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) సా.5.00; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) మ.1.55, రా.10.55; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) మ.1.45; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.1.30; ముక్తా ఎ2 రామకృష్ణ (అబిడ్స్) ఉ.11.30, మ.2.30; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.2.05; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) సా.5.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) రా.8.15; పి.వి.ఆర్. సెంట్రల్ సా.5.05; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.11.40, రా.8.00; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) మ.12.50, రా.7.30;

బరేలీ కీ బర్ఫీ:
సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.30; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.11.10; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.12.20; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) సా.5.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.5.30; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) రా.10.00;

బాబు మొషాయ్ బందూక్ బాజ్:
ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) సా.4.40;బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.1.40; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.30; ఐనాక్స్ (బంజారాహిల్స్) సా.4.35; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) రా.7.35; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.2.00; పద్మావతి సినీప్లెక్స్ (కాచిగూడ) 11.30, 2.30, 6.00, 9.15; పి.వి.ఆర్. సెంట్రల్ మ.2.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) రా.10.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.5.15; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) సా.5.00;

టాయ్‌లెట్–ఏక్ ప్రేమ్ కథ:
ఐనాక్స్ (బంజారాహిల్స్) రా.10.20; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) రా.10.10; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) మ.1.40;

స్నిఫ్:
ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) సా.4.55; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.12.00; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.35; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.1.55; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.3.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) మ.3.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) రా.8.15; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) మ.3.00;

భక్తి ప్రపత్తులతో నవరాత్రులు

ఏఎస్‌రావునగర్: భవానీనగర్ కాలనీలో అత్యంత భక్తి ప్రపత్తులతో నవరాత్రి ఉత్సవాలను జరుపుతున్నారు. కాలనీ కమ్యూనిటీ హాల్‌లో నెలకొలిప్న గణనాథుని మండపం వద్ద ప్రతి రోజు ప్రత్యేక పూజలతో పాటు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భవానీనగర్ కాలనీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు కొత్త అంజిరెడ్డి, ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటరాజు, సంయుక్త కార్యదర్శులు సదాలక్ష్మి, భుజంగంరెడ్డి, ప్రచార కార్యదర్శి ఈవీ. రమణ, కోశాధికారి రామకోటేశ్వర్‌రావు పాల్గొన్నారు.



భవానీనగర్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

29 నుంచి బాస్కెట్‌బాల్ టోర్నీ

సాక్షి, హైదరాబాద్: ఫ్రాన్సిస్ దేవసియా స్మారక ఇంటర్ స్కూల్ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్ ఈ నెల 29 నుంచి జరగనుంది. సికింద్రా బాద్‌లోని సెయింట్ ప్యాట్రిక్స్ హైస్కూల్ వేదికగా సెప్టెంబర్ 4 వరకు ఈ టోర్నీని నిర్వహిస్తారు. లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో జరిగే ఈ టోర్నమెంట్‌లో 12 బాలుర, 12 బాలికల జట్లు పాల్గొననున్నాయి. మంగళవారం జరిగే టోర్నీ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వ ఓఎస్డీ దేశపతి శ్రీనివాస్ ప్రారంభిస్తారు.

అభిలాష్‌కు స్వర్ణం

రైఫిల్ షూటింగ్ చాంపియన్‌షిప్

చౌటుప్పల్: సౌత్‌జోన్ రైఫిల్ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో యాదాద్రి జిల్లాకు చెందిన షూటర్ అభిలాష్ రెడ్డి సత్తా చాటాడు. జాతీయ రైఫిల్ సంఘం ఆధ్వర్యంలో చెన్నైలో ఈనెల 21 నుంచి 26 వరకు జరిగిన ఈ చాంపియన్ షిప్‌లో విజేతగా నిలిచాడు. 50 మీటర్ల రైఫిల్ షూటింగ్ విభాగంలో అతను స్వర్ణ పతకాన్ని సాధించాడు. విజేతగా నిలిచిన అభిలాష్ రెడ్డిని తమిళనాడు ముఖ్యమంత్రి పళనిస్వామి, జాతీయ రైఫిల్ సంఘం అధ్యక్షుడు సీతారామారావు అభినందించి స్వర్ణ పతకాన్ని బహూకరించారు.



నిర్వాహకులతో అభిలాష్ రెడ్డి

కమ్యూనిటీ హాల్ నిర్మించాలని వినతి



మల్లాపూర్: డివిజన్ పరిధిలోని దుర్గానగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ భవనాన్ని నిర్మించాలని కోరుతూ స్థానిక కాలనీవాసులు నగర మేయర్ బొంతు రామ్మోహన్‌కు, కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సామాజికవేత్త పొన్నాల రాజు, విజయ్‌భాస్కర్, యాకస్వామి, మహేందర్, సిద్ధేశ్వర్‌రావు పాల్గొన్నారు.

నీటి ఉధృతికి తెగిన రోడ్డు

ఏఎస్‌రావునగర్: సాకేత్–దమ్మాయిగూడ మధ్యలో రోడ్డు కింద ఉన్న బ్రిడ్జి నుంచి పారుతున్న నీటి ఉధృతికి రోడ్డు చివరి కొద్ది భాగం తెగి ప్రమాద కరంగా మారింది. ఆదివారం సాయంత్రం కురిసిన వర్షానికి నీరు ఉధృతంగా ప్రవహించింది. దీంతో ఇటీవల నిర్మించిన బ్రిడ్జి కింద మట్టి కొట్టుకు పోవటంతో పాటు రోడ్డు కోన తెగి పోయింది. కాప్రా వార్డు కమిటీ మచ్చ శ్రీకాంత్‌గౌడ్ విషయాన్ని అధికారుల దృష్టి తీసుకువెళ్లారు. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



శివకుమార్, ఉప్పల్



మల్లి బాబు, ఎఎస్‌రావునగర్, ఉప్పల్





భాను వివేక్, ఉప్పల్




మధు, రాంరెడ్డినగర్, ఉప్పల్



దేవిశ్రీ, హారిక, ఉప్పల్



సిద్ధార్థ శ్రీనివాస్, ఉప్పల్



జశ్వంత్‌రెడ్డి, బోడుప్పల్



రాజు, నాచారం



హరిత, కుషాయిగూడ



వి.డీ శ్రీనివాస్, ఉప్పల్